# వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 26, జూలై 2024 16 పేజీలు


## జిల్లాలో ఆయిల్‌ఫామ్ పంటసాగు లక్ష్యాలను చేరుకోవాలి



జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా

16 పేజీలో

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జిల్లాలో ఆయిల్‌ఫామ్ పంటలను ప్రోత్సహించడంతోపాటు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా



- సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ అధికారుల దాడి
- రూ.80వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ సబ్ రిజిస్ట్రార్, రైటర్

## పరకాలలో అవినీతి.. అనకొండ

*పరకాల- ప్రభాతవార్త:* పరకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై గురువారం ఏసీబీ అధికారులు దాడులు చేశారు. ఓ డాక్కు మెంట్ రైటర్ ద్వారా రూ.80వేలు తీసుకుంటుండగా సబ్‌రిజిస్ట్రార్ సునితను ఏసీబీ అధికారులు పట్టు కున్నారు. ఏసీబీ డీస్పి సాంబయ్య తెలిపిన వివరాలు



16 పేజీలో

## ఏజెన్సీలో హై.. అలర్ట్

వివరాలు 2లో..



- బూటకపు ఎన్కౌంటర్ అంటూ మావోయిస్టుల పత్రికా ప్రకటన
- ఏజెన్సీలో అనువణువు జల్లెడ పడుతున్న పోలీస్ బలగాలు

ములుగు జిల్లా క్రైమ్, ప్రభాతవార్త : భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) భద్రాద్రి కొత్తగూడెం - అల్లూరి సీతారామరాజు డివిజన్ కార్యదర్శి ఆజాద్ పేరిట తేది : 25.07.2024 పత్రిక

## శాంతి భద్రత పరిరక్షణలో ఆలసత్వానికి అవకాశం ఇవ్వొద్దు

జయశంకర్ భూపాలపల్లి జల్లా ఎస్పీ కిరణ్ ఖరే



16 పేజీలో

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి* శాంతి భద్రతల పరిరక్షణలో అలసత్వానికి అవకాశం ఇవ్వకుండా ప్రజలకు మెరుగైన సేవలు




























# ఏజెన్సీలో హై అలర్ట్

మొదటి పేజీ తరువాయి

ఆజాద్ పేరిట తేది : 25.07.2024 పత్రిక ప్రకటన లేఖ విడుదల చేశారు. దామరతోగు ఎన్కౌంటర్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎమ్.ఎల్.ఏలు పూర్తి బాధ్యత వహించాలని ఈ లేఖలో పేర్కొన్నారు. ఎన్కౌంటర్లన్నీ ప్రభుత్వ హత్యలే పోరాటాల ద్వారా సాధించుకున్న తెలంగాణలో ఎన్కౌంటర్లను వెంటనే ఆపివేయాలని అన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తానని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో కుమ్మక్కై మావోయిస్టు పార్టీ నిర్మూలనకై కగార్ దాడిని తీవ్రతరం చేస్తూ నిరంతరం పోలీసులతో అడవులను జల్లెడ పడుతున్నాడని ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 8 నెలల కాలంలో బూటకపు ఎన్కౌంటర్లు, ఎన్కౌంటర్లు చేస్తూ ప్రజల కోసం పనిచేస్తున్న విప్లవకారులను హత్యలు చేస్తున్నదని అన్నారు. తెలంగాణలోని గుండాల మండలం, దామరతోగు అటవీ ప్రాంతంలో గురువారం ఉదయం 6 గంటలకు జరిగిన ఎన్కౌంటర్‌లో ములుగు జిల్లా బుద్దారం గ్రామ కామ్రేడ్ నల్లమూరి అశోక్ అలియాస్ విజేందర్ (34) అమరు దయ్యాడు. ఈ ఎన్కౌంటర్‌ను ఖండిస్తున్నాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకుంటుంది. విద్యార్థులు, మేధావులు, ప్రజా స్వామిక వాదులు, కవులు, కళాకారులు ఈ ఎన్కౌంటర్‌ను నిర సించండి అని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) భద్రాద్రి కొత్తగూడెం

**- అల్లూరి సీతారామరాజు డివిజన్ కార్యదర్శి ఆజాద్ పేరిట తేది. 25.07.2024 పత్రిక ప్రకటనగా విడుదల చేశారు.**

మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తం :

మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో పోలీసులు ఏజెన్సీని



జల్లెడ పడుతున్నారు. మావోయిస్టుల పేరిట వెలువడిన ఈ లెటర్ ఒక్కసారిగా కలకలం సృష్టించింది. ఏజెన్సీలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) భద్రాద్రి కొత్తగూడెం – అల్లూరి సీతారామరాజు డివిజన్ కార్యదర్శి ఆజాద్ పేరుతో లేఖ బయటికి రావడంతో దీనిపై పోలీసులు ఆరా తీస్తున్నట్లు తెలుస్తుంది. మావోయిస్టులు వారోత్సవాలకు పిలుపునివ్వడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు ఏజెన్సీ ప్రాంతంలో చోటు చేసుకుంటాయో అని హై టెన్షన్ వాతావరణం నెలకొంది. ఈ కోణంలో ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని విజయపురి కాలనీ గ్రామ సమీపంలో కొత్తపల్లి క్రాస్ రోడ్ వద్ద వాజేడు మండలం, చెరుకూరు గ్రామం వద్ద నూగురు వెంకటాపురం సిఐ బండారి కుమార్ ఆధ్వర్యంలో గురువారం విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. రహదారిపై వచ్చే వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనుమానిత వ్యక్తులను ప్రశ్నించారు. గ్రామాల్లో అనుమానితులకదలికలపై ఆరా తీస్తున్నారు. ఈ తనిఖీల్లో వెంకటాపురం ఎస్.ఐ. కొప్పుల తిరుపతిరావు, వాజేడు ఎస్సై గుర్రం కృష్ణ ప్రసాద్, సివిల్ అలుబాక సిఆర్పిఎఫ్ సిబ్బంది, తదితరులు వాహనాలు తనిఖీల కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కబ్జాదారులకు నోటీసులు జారీ చేసిన ఎమ్మార్వో

**హర్షం వ్యక్తం చేసిన ప్రజా సంఘాలు**

**ప్రభుత్వ భూములు ఏమాయే వార్త కథనానికి స్పందన**

**వివరణ ఇచ్చిన ఎమ్మార్వో ఇక్బాల్**

*పోచమ్మ మైదాన్/ కార్పొరేషన్, జులై 25, (ప్రభాతవార్త*

ప్రభుత్వ భూముల కబ్జాదారులకు నోటీసులు జారీ చేసినట్టు ఎమ్మార్వో ఇక్బాల్ ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం వార్త జాతీయ పత్రికలో "కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములు ఏమాయే" అనే శీర్షికన కథనం ప్రచురితం అయింది. దీనిలో సీలింగ్ భూములు అన్యా క్రాంతం అని, వెయ్యి గజాల సీలింగ్ భూమిని డా.రమణ కుమార్ ఆక్రమించుకున్నారని, ఫిర్యా దులు అందినా వారిపై చర్యలు తీసుకోవడం లేదని వారి ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని కథనం ప్రచురితం అయింది. ఈ కథనంపై స్పంది ంచిన ఎమ్మార్వో కబ్జాదారులకు నోటీసులు జారీ చేయడం జరిగింది. దీనిపై ప్రజా సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఎమ్మార్వో జారీ చేసిన నోటీసు ప్రకారం.. దేశాయిపేట గ్రామంలో సర్వే నెంబర్ : 306లో డా.రమణ కుమార్ ప్రభుత్వ సీలింగ్ భూమిని ఆక్రమించుకుని కబ్జా చేస్తున్నారని అనేక ఫిర్యాదులు రావడంతో మండల సర్వేయర్‌తో పాటు గిర్దావర్‌ని నివేదిక కోరామని, గిర్దావర్ అనారోగ్య కారణాల వల్ల దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారని, ఆ నివేదిక ఆధారంగానే ఎమ్మార్వో నోటీసులు జారీ చేయాల్సి ఉంటుందని, ఆయన లేనందు వల్ల మరో గిర్దావర్‌ను నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించామని తెలిపారు. ఆ నివేదిక ఆధారంగా ఈనెల 24న కబ్జా చేసిన వ్యక్తికి ల్యాండ్ ఎంక్రోచ్‌మెంట్ యాక్టు 1905 ప్రకారం నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. సదరు డాక్టర్‌కు పలుమార్లు ఫోను చేసినప్పటికీ స్పందించ లేదని గురువారం అతనికి నోటీసు ఇచ్చి రిసీవ్‌ను కూడా తీసుకున్నట్టు పేర్కొన్నారు. అంతేకాక ఈ కార్యాలయం నుంచి ప్రభుత్వ భూముల ఆక్రమించిన వారిపై కూడా క్రిమినల్ చర్యకు సిఫారసు చేయడం జరిగిందని ఎమ్మార్వో పేర్కొన్నారు.





**ఎమ్మార్వో, ఆర్ఐ మధ్య విభేదాలకు వివరణ**

కలెక్టర్ ఆదేశాల మేరకు 306 సర్వే నెంబర్‌లో సీలింగ్ భూమిలో ఆక్రమణలపై సర్వేనివేదికను త్వరితగతిన అందించాలని ఆర్ఐని కోరడం జరిగిందని అంతేకాక అతని అనారోగ్య పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని సెలవులు తీసుకునే ముందే నివేదిక సమర్పించాలని ఆదేశించామే తప్ప తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని, నివేదిక ఆలస్యం కావడం, ఆర్ఐ సెలవులో వెళ్లడంతో కావాలనే బయటి వారు పుకార్లు పుట్టించారని ఇలాంటివి నమ్మొద్దని ప్రజలకు నిజాయితీగా సేవలు అందిస్తూ విధులు నిర్వహించడమే లక్ష్యమని ఎమ్మార్వో ఇక్బాల్ స్పష్టం చేశారు.

# ముదిరాజ్ యువత అభ్యున్నతికి కృషిచేయాలి

*గార్ల, జులై25 (ప్రభాతవార్త):*

విద్యా, ఉద్యోగ అవకాశాలు లేక ఎంతో మంది ఆటోడ్రైవర్లుగా, తాపీమేస్త్రీలుగా మారి జీవనం కొనసాగిస్తున్నారని, ఉద్యోగ, ఆర్థికంగా అన్నిరంగాల్లో ముదిరాజ్ యువత అభ్యున్నతికి కృషి చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ముదిరాజ్ కులస్తులకు ఇచ్చిన మేనిఫెస్టో హామీలను అమలు చేయాలని కోరుతు సంఘం ఆధ్వర్యంలో గురువారం ర్యాలీగా ప్రధాన వీధుల గుండా నిర్వహించి తహశీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ముదిరాజ్‌లు బిసి డిలో ఉంటు రిజర్వేషన్ల సౌకర్యాలు అందక అన్నిరంగాల్లో ఆర్థికంగా వెనకబాటు గురిఅవుతు వస్తున్నారని, డి నుండి ఏకి మర్చాలని, రాష్ట్రంలో జనాభాలో ఎక్కువ భాగం ఉన్న ముదిరాజ్‌లు ప్రభుత్వ ఆధరణకు నోచుకోవడం లేదని దీంతో జీవనం సాగించుటకు వృత్తిరిత్యా, మత్స్య కారులుగా, తోటల పెంపకదార్లుగా చాలీచాలనీ డబ్బులతో పెదరికంలో మ్రగ్గుతు దుర్భరమైన జీవితాలను అనుభవిస్తు కాలంవెల్లదీస్తు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అన్నిరంగాల్లో వెనకబడి ఉన్నారని ఆవేధర వ్యక్తం చేశారు. సంఘానికి ప్రభుత్వం ద్వారా అందాల్సిన పథకాలను అందించి విద్యా, ఉద్యోగ అవకాశాలు కల్పించి ఆఇర్థంగా ఎదుగుదలకు ప్రోత్సహించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మారబోయిన రాంభద్రం ముదిరాజ్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఛీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు పందుల నారాయణ, ఎద్దులక్ష్మయ్య ముదిరాజ్, చెన్నబోయిన అంజనేయులు ముదిరాజ్, సాదురాములు ముదిరాజ్, పందులరాకేష్ ముదిరాజ్, గుండ్లపల్లి సంతోష్ ముదిరాజ్, అయితబోయిన ఉపేందర్ ముదిరాజ్, నాయిని భిక్ష మయ్య ముదిరాజ్, సమవర్తి చంద్ర శేఖర్ ముదిరాజ్, ఎద్దురాము ముదిరాజ్, అలువాల సంపత్ ముదిరాజ్, తదితరులున్నారు.



## మల,మూత్రాలతో నిండిపోయిన బల్దియా మరుగుదొడ్డి

**నెలలు గడిచినా మరమ్మతులకు నోచుకోని మూత్రశాల**

**విజిటర్లు జారిపడినా పట్టించుకోని అధికారులు**

*పోచమ్మ మైదాన్/ కార్పొరేషన్, జులై 25, (ప్రభాతవార్త*



ఎన్నో అవార్డులు, రివార్డులు గెలుచుకున్న గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థను ఎంతోమంది పాలకులు, ప్రతినిధులు, పరాయి దేశం వారు, పక్క రాష్ట్రాల వారు మన నగరానికి వచ్చి బల్దియా చేపడుతున్న, చేపట్టిన పథకాలు అనేక అంశాలతో పాటు అనేక సందేహాలు నివృత్తి చేసుకుని మేయర్, కమిషనర్‌తో సమావేశాల్లో పాల్గొని వారిని కొనియాడారు. కాని నగరం ఏమో కాని బల్దియా ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిర అనుకుని ఉన్న మరుగుదొడ్డి గత కొన్ని నెలలుగా బేషన్ విరిగిపోయి మల, మూత్రాలతో నిండిపోయి భయంకరమైన దుర్వాసన వస్తోంది. సోమవారం బల్దియాలో నిర్వహించే ప్రజావాణికి వచ్చేవారు అలాగే రోజు అనేక పనులపై విజిటర్లు కూడా వస్తుంటారు. ఈ క్రమంలోనే ఎవరైనా మూత్రశాలకు వెళ్ళ వారు ముక్కులు మూసు కుంటు న్నారు. ఇంత గొప్ప గండిచామని చెప్పుకునే వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కేవలం ఓ మరుగుదొడ్డిలో ఇంత దుస్థితిలో ఉండి విజిటర్లు జారి పడిన ఘటనలు ఉన్నాయి. కళ్లముందు ఇంత జరుగుతున్నా పట్టించుకోని సంబంధిత అధికారులను తారీఫ్ చేయాల్సిందే. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని సిబ్బందితో పాటు విజిటర్లు కోరుకుంటున్నారు.

**బిజెవైఎం ఆధ్వర్యంలో**

## కార్గిల్ విజయ్ దివస్

**అమర దీపంలో కార్యకర్తలు, ప్రజలు భాగస్వామ్యం**

**కాగడ ర్యాలీలో బిజెపి నాయకులు, జవాన్లు**

*పోచమ్మ మైదాన్/ కార్పొరేషన్, జులై 25, (ప్రభాతవార్త*

1999లో మన భారత దేశ భూభాగంలో అక్రమ చొరబాట్లు చేయడానికి పాకిస్తాన్ ఆర్మీతో పాటు ఉగ్రవాదులను కూడా ఉసిగొల్పిన ఘటన మన అందరికీ తెలిసిందే. ఆ ఘటనలో భారత సైనికులు వీరోచితంగా పోరాడి గెలుపొందారు. ఈ ఘటన జరిగి ఈ నాటికి 25 సంవత్సరాలు గడిచిన సందర్భంగా బిజెవైఎం వరంగల్ అధ్యక్షుడు ఎర్రగొల్ల భరత్ వీర్ ఆధ్వర్యంలో విజయ కార్గిల్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వరంగల్ చౌరస్తా నుంచి పోచమ్మ మైదాన్ వరకు కాగాడాలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అమరవీరులను స్మరించుకుంటూ ప్రజలతో పాటు ప్రతి ఒక్క కార్యకర్త తమ ఇంటినుంచి తీసుకొచ్చిన నూనెతో అమరదీపం వెలిగించారు. ఈ దీపం 25 గంటల పేపు వెలుగుతూ ఉంటుందని ఇందుకు సహకరించి అమరులకు శాంతి చేకూర్చి అమరదీపం వెలిగించడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి భరత్ వీర్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అమర జవాన్ మడిశెట్టి సతీష్ తల్లి వీరమాత సుజాతను మాజీ సైనికులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్గిల్ జవాన్లు, బిజెపి రాష్ట్ర నేతలు, బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, జిల్లా సీనియర్ నాయకులు కుసుమ సతీష్, కార్పొరేటర్ గందె కల్పన నవీన్, ఎరుకల రఘునాథ రెడ్డి, కుచన క్రాంతి, నగవెల్లి సునీల్, అనిల్, శ్యామ్, యువ మోర్చా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలపై టియుడబ్ల్యుజే రాజీలేని పోరాటం

## మానుకోట జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్

*గూడూరు, జూలై 25, ప్రభాతవార్త*

రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమం కోసం, సమస్యల పరిష్కారం కోసం టియుడబ్ల్యుజె(ఐజెయు) రాజీలేని పోరాటం చేస్తున్నదని, ఎన్నో సదుపాయాల కొరకు పాలక పక్షాలను నిలదీసి పనులు చేంయించిన ఘనత ఈ సంఘానికే దక్కిందని టియుడబ్ల్యుజె మహబూబాబాద్ జిల్లాశాఖ అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ అన్నారు. గూడూరు మండల కేంద్రంలో గురువారం జరిగిన ఐజెయు మండల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.



ఐజెయు నాయకుడు శ్రీనివాస్‌రెడ్డే రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ఉన్నందున రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలన్నింటి మంచి పరిష్కారం లభిస్తుందన్న ఆశాభావం అందరిలో ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని నింపడంలో జర్నలిస్టులు కీలకపాత్ర పోషించారని, అయితే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత జర్నలిస్టులకు నిరాశే మిగిలిందన్నారు. అయితే టియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షుడు విరహత్‌అలీ నేతృత్వంలో జర్నలిస్టుల ప్రధాన డిమాండ్లుగా ఉన్న ఇళ్ల స్థలాల కేటాయింపు, కార్పోరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అంశాలపై దృష్టి సారించడం జరిగిందని, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి చొరవతో త్వరలో ఈ అంశాలపై తీపి కబురు వినబోతున్నామని శ్రీనివాస్ అన్నారు. జిల్లాలో టియుడబ్ల్యుజె బలంగా ఉందని, జిల్లా వ్యాప్తంగా 500 సభ్యత్వాలు కలిగిన సంఘంగా నిలిచిందన్నారు. జిల్లాలోని ఏజెన్సీ మండలాల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు విషయంలో త్వరలో ఒక కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని, ఏజెన్సీ మం డలాల జర్నలిస్టులతో ఒక ప్రతినిధి బృందం ఏర్పాటు చేసి జిల్లా మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్లను కలిసి ఇళ్లస్థలాల కేటాయింపుకు సత్వర చర్యలకై రిప్రజెంటేషన్ ఇచ్చే దిశగా ఆలోచించడం జరుగుతున్నదన్నారు. ఇక జిల్లాలోని ప్రైవేటు విద్యా సంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో రాయితీ గురించి ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేసే విధంగా త్వరలో జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారితో సమావేశమై ఆ దిశగా ఉత్తర్వులు వెలువరించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. వివిధ మీడియా సంస్థల్లో పని చేస్తున్న జర్నలిస్టుల ఉపాధి కొరకు బ్యాంకుల ద్వారా వ్యక్తిగత రుణసహాయం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక జర్నలిస్టు మిత్రులు కోరిన అంశాన్ని రాష్ట్రశాఖ దృష్టికి తీసుకువెళ్లి ఆ దిశగా ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు కోరతామన్నారు. టియుడబ్ల్యుజె బ్యానర్ కింద పని చేస్తున్న కమిటీలన్నీ జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా వ్యవహరించాలని, పెత్తనం చేసే వారుగా కాకుండా సేవకులుగా పని చేయాలని సూచించారు. సమావేశ ప్రారంభా నికి ముందు రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించారు. ఇటీవల వివిధ కారణాల నేపథ్యంలో మృతి చెందిన జర్నలిస్టుల ఆత్మశాంతి కొరకు సమావేశంలో నిమిషంపాటు మౌనం పాటించారు. సమావేశ నిర్వహణ అనంతరం టియుడబ్ల్యుజె మండలశాఖ నూతన కమిటీ ఎన్నిక ప్రక్రియ నిర్వహించారు. ఆ తర్వాత ర్యాలీగా వెళ్లి సంఘ ప్రతినిధులు మహాత్మాగాంధీ విగ్రహానికి, బస్టాండ్ సెంటర్‌లోని కొమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి నినదించారు. బస్టాండ్ సెంటర్‌లో బాణాసంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు. సీనియర్ జర్నలిస్టు ముక్తవరం సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గంధసిరి రవి, దాడుల నియంత్రణ కమిటీ కోకన్వీనర్ బేతమల్ల సహదేవ్, కురవి, కొత్తగూడ మండలశాఖల అధ్యక్షులు గుంటి సురేష్, సల్మాన్, గిరిజన జర్నలిస్టుల సంఘం జిల్లా కార్యదర్శి బానోతు లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు. మండల కమిటీ కార్యవర్గం ఆధ్వర్యంలో జిల్లా ప్రతినిధులను, సీనియర్ జర్నలిస్టులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# టియుడబ్ల్యుజె(ఐజెయు) నూతన కార్యవర్గ ఎన్నిక

*గూడూరు, జూలై 25, ప్రభాతవార్త*

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ (టియుడబ్ల్యు-ఐజెయు) గూడూరు మండలశాఖ నూనత కార్యవర్గ ఎన్నికలను గురువారం నిర్వహించారు. జిల్లా సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రక్రియలో మండలశాఖ అధ్యక్షుడుగా గుర్రపు యాకాంబ్రం, ప్రధాన కార్యదర్శిగా భూక్య మంగీలాల్, ఉపాధ్యక్షులుగా కన్న వెంకటేశ్వర్లు, బీరెల్లి శ్రీధర్, బోడ రాజు, సహాయ కార్యదర్శులుగా ఈసం సురేష్, దేసు నరేష్, ఎస్‌కె యాకుబలీ, కోషాధికారిగా కుందూరు కరుణాకర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఎల్లెంకి వెంకటేష్, భీమగాని యాదగిరి, భూక్య నర్సింహ, గంధసిరి రవీందర్, పానుగంటి అజయ్‌కుమార్, బూర్గు నవనీత్‌కుమార్, సదువాల వీరస్వామి,



పొన్నం రాకేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ ప్రకటించారు. అదేవిధంగా జిల్లా ఉపాధ్యక్షుడిగా కోరె పాపయ్యను నియమించినట్లు తెలిపారు. మరో ముగ్గురు సీనియర్ జర్నలిస్టులకు జిల్లా, రాష్ట్ర కార్యవర్గాల్లో స్థానం కల్పిస్తామని తెలిపారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చెయ్యి

## -ప్రజల ఆశలకు అడియాశలు చేసిన బిజెపి
## -తెలంగాణపై మోడీ సర్కార్ చిన్నచూపు
## -మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి

*పరకాల, జూలై 25, ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మొండి చెయ్యి చూపించిందని బడ్జెట్‌తో కొంతైనా మేలు చేకూరుతుందని ఎంతో ఆశగా ఎదురు చూసిన ప్రజలకు బిజెపి సర్కార్ నిరాశే మిగిల్చిందని పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల ప్రజలకు ఒరిగిందేమి లేదని, దీనిపై సర్వత్రా అసంతృప్తి వ్యక్తమవుతోందన్నారు. గత సంవత్సరం బడ్జెట్ వల్ల ఆదాయ పన్ను చెల్లింపులో సామాన్య, మధ్య తరగతి ప్రజలకు ఎటువంటి ప్రయోజనం చేకూరలేదని, తిరిగి ఈ సంవత్సరం కూడా అదే పరిస్థితి నెలకొందన్నారు. బిఆర్ఎస్ పార్టీని గెలిపించకపోవడం వల్ల తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం వాటిల్లిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, అభివృద్ధి పనులకు కాంగ్రెస్ పార్టీ శాపంగా మారిందన్నారు. కేంద్రం బడ్జెట్‌లో మాత్రం మెట్రో ఊసేత్తలేదన్నారు. రాష్ట్రంలో రీజినల్ రింగ్ ఏర్పాటు కోసం నిధులు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని అయినప్పటికి ఈ విషయంపై కేంద్ర బడ్జెట్‌లో ఎటువంటి ప్రకటనలు చేయలేదన్నారు. బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ అబ్యర్థలను ఉన్నప్పటికి కేంద్రం తెలంగాణలో రాష్ట్రానికి సంబంధించి ఏ ఒక్కదానిపైనా అబ్యర్థులను ఇప్పటికి కేంద్రం తెలంగాణలో రాష్ట్రానికి సంబంధించి ఏ ఒక్క దారిపైన బడ్జెట్‌లో ప్రస్థావన తీసుకురాలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది పార్లమెంట్ సభ్యులు ఉన్నప్పటికి బిజెపి ప్రభుత్వం తెలంగాణకి మొండి చేయి చూపిందని అన్నారు సన్న చిన్నకారు రైతాంగానికి ఎరువులు సబ్సిడీలు ఎత్తేసారని, రైతే దేశానికి వెన్నుముక అని చెప్పే పాలకులు ఆ రైతునే మర్చిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు న్యాయంగా రావాల్సిన వాటా రావడం లేదని పేర్కొన్నారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీలు కూడా అమలుకు నోచుకోవడం లేదని తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశాల్లో బిఆర్ఎస్ ప్రాతినిధ్యం లేనిలోటు స్పష్టంగా కనిపించిందన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్‌లకు ప్రజల నుంచి గుణపాఠం తప్పదన్నారు.






# చంద్రశేఖర్ సంతాపసభకు తరలివెళ్లాలి

*కేసముద్రం, జూలై 25, ప్రభాతవార్త*



ఇటీవల రైలు ప్రమాదంలో మృతి చెందిన సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా కేంద్రనాయకులు రాయల చంద్రశేఖర్ సంతాప సభను ఈ నెల 28న ఖమ్మంలో నిర్వహించడం జరుగుతుందని, ఆ సంతాపసభకు జిల్లా నుండి పెద్దెత్తున తరలివెళ్లాలని ఆ పార్టీ కేసముద్రం మండల కార్యదర్శి కె భాస్కర్‌రెడ్డి కోరారు. కేసముద్రంలోని అంబేడ్కర్ సెంటర్‌లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రశేఖర్ చిత్రపటం వద్ద జోహార్లు అర్పించి సంతాపసభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ 50 సంవత్సరాల పాటు విప్లవోద్యమంలో పని చేసిన చంద్రశేఖర్ అకాల మరణం భారత విప్లవోద్యమానికి తీరని లోటన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకుజరుగుతున్న వర్గ పోరాటాలలో అఖిల భారతస్థాయి నాయకుడిగా ఎదిగిన చంద్రశేఖర్ అనేకమంది విప్లవకారులకు స్పూర్తిదాయకంగా నిలిచారన్నారు. కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ పాలకులు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై చంద్రశేఖర్ పోరాట స్పూర్తితో మనమంతా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కందాలరంగయ్యతో పాటు భూక్య భిక్షం, సుధాకర్, లక్ష్మి, వెంకటమ్మ, పద్మ పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

*గంగారం, జూలై 25, ప్రభాతవార్త*

పొదుపు సంఘాల మహిళల కొరకు వారి ముందుకు తీసుకువస్తున్న స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఆస్పిరేషనల్



బ్లాక్‌ఫెల్లో శ్రీనాథ్ కోరారు. నీతి అయోగ్‌లో మహిళలకు అవగాహన కలిగించేందుకు గంగారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి గ్రామాల్లో ఇప్పపువ్వులడ్డుల తయారీ, తేనె సేకరణ, పుట్టగొడుగుల పెంపకం, డైరీఫామ్స్ నిర్వహణ, వర్మీకొంపోస్టు తయారీ, టెలరింగ్, రైతు ఉత్పత్తిదారుల సంఘాల నిర్వహణలతో పాటు సేంద్రీయ వ్యవసాయం చేసే దిశగా కూడా అవకాశమిచ్చి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఈ ఉపాధి మార్గాలను ఎంచుకునేందుకు మహిళలందరూ ముందుకు రావాలని, తద్వారా మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం శ్రీనివాస్, సిసిలు విజయ, శ్రీరాములు, వివోఎలు శ్రీను, సతీష్, డిఆర్‌డిఎ అధికారి గణేష్ పాల్గొన్నారు

# గంగారంలో వాహనాల తనిఖీ

*గంగారం, జూలై 25, ప్రభాతవార్త*

ఏజెన్సీ లోని గంగారం ప్రాంతంలో ప్రధాన రహదారులపై గూడూరు సిఐ బాబురావు ఆధ్వర్యంలో గురువారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఆయా మార్గాలో వెళ్లే వాహనాలన్నింటినీ సోదా చేసి పలు సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

-మల్లారం స్పెషల్ ఆఫీసర్ అత్తే సుధాకర్

మల్హర్‌రావు, జూలై 25, (ప్రభాతవార్త)

మండలంలోని మల్లారం గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం స్పెషల్ ఆఫీసర్ అత్త సుధాకర్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణ, అన్ని ప్రభుత్వ సంస్థల సానిటేషన్, డ్రైనేజీల పూడికతీత, దోమల మందు స్ప్రే చేయించడం, బ్లీచింగ్ పౌడర్ వేదజల్లించడం, నూతన విద్యుత్ బల్బుల ఫిట్టింగ్ లాంటి పనులను త్వరితగతన పూర్తి చేయాలని తద్వార ప్రజలకు సీజనల్ వ్యాధులు మరియు విష జ్వరాలు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా గ్రామస్తులు




పశువులను రోడ్డమీద కట్టేయవద్దని సూచించడం జరిగింది. ప్రభుత్వ సంస్థలైన స్కూల్లో మరియు అంగన్వాడి ఆవరణలో రాత్రి సమయాల్లో మద్యం సేవించడం అక్కడ ఉన్న ఫర్నిచర్‌ను ధ్వంసం చేయడం చట్టరీత్యా నేరం అని ప్రభుత్వ ఆస్తులను కాపాడుకునే బాధ్యత గ్రామస్తులపైన ఉంది కావున రాత్రి సమయంలో ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించవలసిందిగా కోరారు. అదేవిధంగా ఇంటి పన్ను మరియు లైసెన్స్ ఫీజు సకాలంలో కట్టిణ గ్రామపంచాయతీకి అభివృద్ధికి దోహదపడగలరని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రైమరీ స్కూల్లో ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి టీచర్స్, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, కారోబార్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో కాలిన గృహోపకరణాలు...!

-ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుల వినతి...

మల్హర్‌రావు, జూలై 25, (ప్రభాతవార్త)





మండలంలోని రుద్రారం గ్రామంలో హనుమాన్ టెంపుల్ మెయిన్ రోడ్‌లో బుధవారం రాత్రి ఒక్కసారిగా హైవోల్టేజ్ విద్యుత్ ఇళ్లలోకి సరఫరా కావడంతో సుమారు 15 ఇండ్లలోని విద్యుత్ మీటర్లు, లైట్లు, కూలర్లు, టీవీలువ ఫ్యాన్లు ఇతర గృహపకరణాలు కాలిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. హనుమాన్ టెంపుల్ సమీపంలోని విద్యుత్ స్తంభానికి త్రీఫేస్ లైన్ మరియు ఎల్‌టి లైన్ ఉండడంతో ఎల్‌టిలైన్ లూజుగా ఉంది సరిచేయండి అని ఎన్నిసార్లు చెప్పినా లైన్‌మెన్ మరియు ఇతర విద్యుత్ సిబ్బంది పట్టించుకోలేదని దాంతో గాలిలో కూడిన వర్షానికి ఎల్‌టిలైన్ త్రీఫేస్ లైన్‌కు తగలడంతో హైవోల్టేజ్ విద్యుత్ సరఫరా జరిగిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా బుధవారం రాత్రి స్తంభానికి ఉన్న విద్యుత్ తీగ తెగడంతో అనుభవం లేని ప్రైవేట్ వ్యక్తిని స్తంభానికి ఉన్న విద్యుత్ తీగ తెగడంతో అనుభవం లేని ప్రైవేట్ వ్యక్తిని స్తంభం ఎక్కించి సరిచేశారని సదరు వ్యక్తి రాంగ్ కనేక్షన్ ఇవ్వడంతోనే ఇలా జరిగిందని మరికొందరు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా జరిగిన నష్టాన్ని అధికారులు పర్యవేక్షించి తమకు నష్టపరిహారం వచ్చే విధంగా చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## శక్తి డైరీ ఉత్పత్తులను ప్రారంభించిన సొసైటీ చైర్మన్

గణపురం, జూలై 25, (ప్రభాతవార్త)



మండలంలో శక్తి డైరీ పాల ఉత్పత్తుల చెల్పూర్ పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ గండ్ర సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. గురువారం చెల్పూర్ ప్రధాన చౌరస్తాలో ఏర్పాటుచేసిన శక్తి మిల్క్ పార్లల్‌ను సొసైటీ వైస్ చైర్మన్ కవాటి రవీందర్, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శక్తి మిల్క్ పార్లర్ అందరికి అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేశారని ప్రజలు, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. శక్తి డైరీ అన్ని రకాల పాలు, పెరుగు, నెయ్యి, పన్నీరు, దూద్ పేడ, లస్సి బట్టర్ మిల్క్, బాదం మిల్క్, కోవా ఉత్పత్తులు స్వచ్ఛమైన నాణ్యత ప్రమాణాలతో తయారు చేయబడి వినియోగదారులకు అందించడం జరుగుతుందని మార్కెటింగ్ మేనేజర్ రమేష్ రెడ్డి, ఎస్ఎం సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ పిన్నింటి మాధవరావు, మాజీ ఎంపీటీసి దాసరి రవీందర్, పోనగంటి మలహర్ రావు, బాల్గురి బాపురావు, గోల్డ్ షాప్ రాజు, పాల డైరీ ఎగ్జిక్యూటీ, నేరేళ్ల చిన్ని తదితరులు పాల్గొన్నారు.

## తరగతి గదుల్లో విద్యార్థుల భవితవ్యం రూపుదిద్దుకుంటుంది

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలి

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

రేగొండ, జూలై 25, (ప్రభాతవార్త)



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గురువారం రేగొండ మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్. ఎస్ పాఠశాల, కస్తూరిబా గాంధీ విద్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. తరగతి గదుల్లో విద్యార్థుల భవితవ్యం రూపుదిద్దుకుంటుందని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం రేగొండ మండలంలో పర్యటించిన కలెక్టర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాలలో 11 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన కిచెన్ షెడ్ నిర్మాణం, బాలికల మరుగుదొడ్లు నిర్మాణ పనులను పరిశీలించి త్వరిత గతిన పూర్తిచేయాలని ఆదేశించారు. 6వ తరగతి విద్యార్థులతో మాట్లాడి పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. వంట గదిని పరిశీలించి వెళ్లి మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు.అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానిన పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న జూనియర్ కళాశాల భవన నిర్మాణం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వంట గదిని పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తెలిపారు. విద్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, దోమలు, ఈగలు వ్యాప్తి జరుగకుండా తీసుకోవాలని అన్నారు. విద్యార్థులు సీజనల్ వ్యాధుల భారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఉపాధ్యాయులను ఆదేశించారు. వ్యాధులు ప్రబలితే తక్షణమే వైద్యాధికారుల దృష్టికి తేవాలని, విద్యార్థులకు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఫార్మసీ, ల్యాబ్, లేబర్ రూమ్, క్యాజువలిటిని పరిశీలించి ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఇటింటి జ్వర సర్వే నిర్వహించాలని జ్వరాలు ఎక్కువగా ఉన్న గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించి వ్యాధుల నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు గురించి పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో రాజేందర్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ వెంకటేశ్వర రావు, డాక్టర్ హిమబిందు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## సారధి కళాకారుల కళా ప్రదర్శన

కాటారం, జూలై 25, (ప్రభాతవార్త)



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని గ్రామాలలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కలెక్టర్ మరియు డిపిఆర్ఓ ఆదేశాలతో గ్రామాల్లో పర్యటిస్తూ కళ ప్రదర్శనలు ఇస్తున్నారు. ఎడతెరిపిలేని వర్షాలకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, మరుగుదొడ్డి వాడకం, పరిసరాల పరిశుభ్రత, దోమల వల్ల కలిగే జబ్బులపై అవగాహన, మత్తు పానీయాలు గంజాయి ఇతర మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దంటూ, మొక్కలు పెంచాలంటూ వారి కళారూపాలతో ప్రదర్శనలు ఇస్తున్నారు. అయితే గత మూడు నెలలుగా జీతాలు రావడంలేదని ఇల్లు గడవడం కష్టంగా ఉందని ప్రయాణ ఖర్చులకు అప్పులు చేయవలిసి వస్తుందని ప్రభుత్వం వెంటనే స్పందించి కళాకారుల జీతాలు వెంటనే వేయాలని వారు తమ గోడును వెల్లబుచ్చారు. ఈ కార్యక్రమంలో ఒనపాకల కుమార్ వారి బృందం పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో బీసీలకు అన్యాయం

మొగుళ్లపల్లి, జూలై 25, (ప్రభాతవార్త)

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలోని యావత్ బీసీలకు మరోసారి అన్యాయం జరిగిందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ఆరోపించారు. రూ. 48 లక్షల కోట్ల బడ్జెట్‌లో 85 కోట్ల జనాభా కలిగిన బీసీలకు కేవలం రూ. 3,300 కోట్లు కేటాయించడం దుర్మార్గమన్నారు. నైతిక బాధ్యత వహిస్తూ...కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తక్షణమే తన మంత్రి పదవికి, పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రిన్సిపాల్ రాజు దేవుడే సేవలు అభినందనీయం

-గేజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు శామ్యూల్

ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి

వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజు దేవుడే సేవలు అభినందనీయమని జిల్లా గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు శామ్యూల్ తెలిపారు. భూపాలపల్లి జిల్లా వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న రాజు దేవుడేను ఇటీవల ప్రభుత్వం ములుగు జిల్లాకు బదిలీ చేసిన సందర్భంగా గురువారం మెడికల్ కళాశాలలో గెజిటెడ్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుడు ప్రాణం పోస్తే వైద్యుడు జీవం పోస్తాడని, విద్యార్థులకు విద్యతో పాటు అధ్యాపకులు జీవితాన్ని బోధిస్తారని ఆయన పేర్కొన్నారు. వైద్య విద్యార్థులు మంచిగా చదువుకొని ప్రజలకు మెరుగైన నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అన్నారు. వైద్యవృత్తి చాలా పవిత్రమైందని అటువంటి విద్యనభ్యసిస్తున్న మీరందరూ ఎంతో అదృష్టవంతులని ఆయన తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన వైద్య కళాశాలకు 3.5.2023న ప్రథమ వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా బాధ్యత చేపట్టిన రాజు దేవుడే సమర్థవంతంగా విధులు నిర్వహించారని అన్నారు. అనంతరం శాలువా పుష్ప గుచ్చంతో ప్రిన్సిపాల్‌ను సన్మానించారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సంజీవరావు, వైస్ ప్రెసిడెంట్ అవినాష్, ప్రచార కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఆసుపత్రి సేవలపై వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షా

హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త: హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య గురువారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి కొరకు తీసుకోవాలసిన చర్యలపై ఆసుపత్రుల సూపరిండెంట్లతో జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ వారం రోజుల్లో ప్రభుత్వ ఆసుపత్రులలో వార్డులకు బెడ్లకు నెంబర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రులలో ఉన్న పేషెంట్ పేరు ఏ వార్డులో ఉన్నది, బెడ్ నెంబర్ ఆసుపత్రి ముందు బోర్డులపై ప్రదర్శించాలని దీని వలన పేషంట్ సహాయకులకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ప్రతికప్పుడు పేషంట్ల వివరాలు బోర్డులపై నమోదు చేస్తుండాలని సూచించారు. ముఖ్యంగా ఆసుపత్రులలో



త్రాగునీరు, శానిటేషన్, కరెంటు, ఆసుపత్రులలోని ఇతర అవసరాలకు ఉపయోగించు నీరు, జనరేటర్ల పని విధానం నమోదు చేయుటకు రిజిస్టర్లను ఏర్పాటు చేయాలని, రిజిస్టర్లలో టెక్నీషియన్ల వీటి యొక్క రిపేర్లు, ఇతర విషయాలను నమోదు చేయాలని ఈ రిజిస్టర్లను వారంలో రెండు సార్లు తనిఖీ చేయవలసిందిగా అధికారులను కోరారు. కలెక్టర్ల సమావేశంలో ఆసుపత్రుల అభివృద్ధి, నిర్వహణ కొరకు ప్రజలకు చేరువగా తీసుకు వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ పరిధిలో ఏ జబ్బులు ఉన్నాయి. వాటి ఖర్చు వివరాలను తెలుపుతూ బుక్ లెట్స్ తయారు చేయాలనీ వాటిని గ్రామపంచాయతీ ఆఫీసులలో, మున్సిపల్ వార్డులలో అందరికీ అందుబాటులో ఉండేట్లు చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, వరకాల ఆర్డీవో నారాయణ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి సాంబశివరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వరంగల్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**



హన్మకొండజిల్లా బ్యూరో-ప్రభాతవార్త: వరంగల్ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ అసెంబ్లీలో ప్రవేశపెట్టడంపై ఆయన స్పందిస్తూ గత ప్రభుత్వం వరంగల్‌కు నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అయినా వరంగల్ నగరాభివృద్ధికి, విలీన గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం పదివేల కోట్లను కేటాయించినట్లే తెలంగాణకు రెండవ రాజధానిగా ఉన్న గ్రేటర్ వరంగల్‌కు కుడా కేటాయించాలన్నారు. అలాగే ఉమ్మడి జిల్లాలోని ములుగు, భూపాలపల్లి లాంటి వెనుకబడిన జిల్లాలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన నిధులు కేటాయించాలన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పది లక్షల ఎకరాలకు సాగునీరు అందించే కంతనపల్లి ప్రాజెక్టును గత ప్రభుత్వం మూలన పడేసిందని నిర్వీర్యం చేసిందని అన్నారు. ఈ ప్రభుత్వం అయినా ఉమ్మడి వరంగల్ జిల్లా రైతాంగం కోసం కంతనపల్లిని చేపట్టి పూర్తి చేయాలని కోరారు. తెలంగాణలో ఉస్మానియా యూనివర్సిటీకి రూ.100 కోట్లను కేటాయించారని, కాకతీయ యూనివర్సిటీకి అదే స్థాయిలో నిధులు కేటాయించాలని కోరారు.

## సంక్షేమ బడ్జెట్..



ఎడ్యుకేషన్ కేయూ, జూలై 25 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రం 2024-25ఆర్థికసంవత్సరానికి గురువారం అసెంబ్లీలో మల్లు భట్టి విక్రమార్క రెండులక్షల 91వేల 159కోట్లతో సంక్షేమ బడ్జెట్ ప్రవేశపెట్టారని కేయూ అర్థశాస్త్ర విభాగాధిపతి యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ పాలకమండలి సభ్యులు ఆచార్య సురేష్‌లాల్ తెలిపారు. ఈ బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి పెద్దపీట వేశారు. ఇందిర మహిళా శక్తి క్యాంటీన్లను మహాలక్ష్మీనమ ద్వారా గ్రామీణ ప్రాంతాలలో కూడా మహిళలకు అత్యధిక ఆర్థికసాయం అందేవిధంగా ఈ బడ్జెట్‌లో రూపకల్పన చేశారని తద్వారా మహిళా సాధికారత సాధించడానికి వీలు కలుగుతుందన్నారు. విద్యారంగానికి రూ.21వేల కోట్లు నిధులు కేటాయించడం వల్ల నాణ్యమైన విద్యను అందించడానికి దోహదపడుతుందని, విశ్వవిద్యాలయ అభివృద్ధికి 500కోట్లు కేటాయించడం వల్ల విశ్వవిద్యాలయాలలో మౌలిక సదుపాయాలతోపాటు పరిశోధనలకు పెద్దపీట వేశారని తెలిపారు.

## సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

ప్రభాతవార్త- సుబేదారి: రాష్ట్ర బడ్జెట్లో హనుమకొండ జిల్లాకి నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ రోజు హనుమకొండ అదాలత్ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను బిజెపి హనుమకొండ జిల్లా నాయకులు దగ్ధం చేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ గురుమూర్తి, శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్‌రెడ్డి, ఆర్‌పి.జయంత్‌లాల్, జిల్లా నాయకులు వలబోజు శ్రీనివాస్, గై సారంగపాణి, రవీందర్‌రెడ్డి, అరణ్యరెడ్డి, శ్రీనివాస్, గంధసిరి శ్రీకాంత్, కల్లూరి కళ్యాణ రేణుకుంట్ల కళ్యాణ్ శ్రీదేవి పాల్గొన్నారు.

## రైతు సంక్షేమ బడ్జెట్



ఎడ్యుకేషన్ కేయూ, జూలై 25 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2.91లక్షలకోట్ల రూపాయలతో మొదటిసారి ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి, సంక్షేమ రంగానికి పెద్దపీట వేశారని ఆర్థికరంగ నిపుణులు డాక్టర్ తిరునాహరి శేషు అన్నారు. ఈ రెండురంగాలకు దరిదాపు 112లక్షల కోట్లరూపాయలను కేటాయించారు. ఎస్సీ,ఎస్టీ బీసీ, మైనార్టీల అభివృద్ధికోసం దరిదాపు 62,383కోట్ల రూపాయలను బడ్జెట్‌లో కేటాయించడాన్ని ఆహ్వానిస్తున్నాం అన్నారు. ఇప్పటివరకు దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా వ్యవసాయ రంగంపై 72వేల కోట్ల రూపాయల బడ్జెట్‌లో కేటాయించలేదనే విషయాన్ని గమనించాలని, ఈ బడ్జెట్‌లో కీలకరంగాలైన నీటిపారుదలకు గ్రామీణ అభివృద్ధికి, విద్యారంగాలకు కూడా సముచిత ప్రాధాన్యం దక్కిందన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి పదివేల కోట్లరూపాయలు కేటాయించినట్లుగానే వరంగల్ నగర అభివృద్ధికి కూడా బడ్జెట్‌లో నిధులు కేటాయించి ఉంటే బాగుండదన్నారు.

## వరంగల్ మహానగరానికి గాడిద గుడ్డును ఇచ్చిన రేవంత్‌రెడ్డి బడ్జెట్

**-బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మరెడ్డి**

ప్రభాతవార్త- సుబేదారి: తెలంగాణ రాష్ట్ర శాసనసభలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావుపద్మరెడ్డి స్పందిస్తూ రేవంత్‌రెడ్డి సర్కార్ వరంగల్ మహానగరానికి గాడిద గుడ్డును ఇచ్చి, హనుమకొండ అభివృద్ధిని ప్రశ్నార్థకం చేసి తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. రాష్ట్ర రెండో రాజధానిగా చెప్పే వరంగల్ మహానగరానికి కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చెయ్యినిచ్చిందని హైదరాబాద్ మహానగరానికి రూ.10వేల కోట్ల రూపాయలను కేటాయించి వరంగల్ మహానగరానికి మొండిచేయి చూపించడం వరంగల్ నగర అభివృద్ధి పట్ల కాంగ్రెస్ పాలకుల చిత్తశుద్ధి కనపడుతుందని అన్నారు. మూసి ఫ్రంట్‌కి 1500 కోట్లను కేటాయించారు. హనుమకొండ భద్రకాళి బండ్ గురుంచి మాటే లేదు. హైదరాబాద్ ఆర్‌ఆర్‌ఆర్‌కి 1550 కోట్ల రూపాయలు కేటాయించి వరంగల్ రింగ్ రోడ్‌కు కనీసం 15 పైసలు కూడా ఇవ్వలేదన్నారు. నిరుద్యోగ యువతను నట్టేట ముంచుతూ ఉపాధి అవకాశాలను విస్మరిస్తూ వరంగల్ టెక్స్టైల్ పార్కుని అభివృద్ధి చేస్తామని చెప్పి నేతన్నాలను నెత్తిన టోపీ పెట్టారని అదేవిధంగా హనుమకొండ-హైదరాబాద్ ఇండస్ట్రియల్ కారిడార్ మాటేలేదు, విద్యారంగానికి మొండిచేయి చూపిస్తూ అరకొర నిధులను కేటాయించి అభివృద్ధికి ఆమడ దూరంలో కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధి గురించి మరిచారన్నారు. ఐసీయులో ఉన్న వైద్యారంగానికి కనీసం ఆక్సిజన్ కూడా ఇవ్వలేని పరిస్థితి కల్పిస్తూ ఉత్తర తెలంగాణకు పెద్దతిక్కైన ఓరుగల్లు నగరంకి హెల్త్‌హబ్‌గా చేస్తామని చెప్పి కనీసం 7 రూపాయలు కూడా కేటాయించలేదని ధ్వజమెత్తారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అని చెప్పి హనుమకొండను అంగట్లో నిలబెట్టిన ఘనత మీది కాదా అని డిల్లీ బడ్జెట్ గురించి విశ్లేషించే నాయిని రాజేందర్‌రెడ్డి ఓరుగల్లు నగరానికి కనీసం ఒక్క రూపాయి కూడా తీసుకురాలేకపోవడం మీ చేతగానితనానికి ఇదే నిదర్శనం అమలుకానీ హామీలు ఇచ్చి, అబద్దాలతో అధికారంలో కొచ్చిన మీరు అదిష్టానం వద్ద నుంచి కనీసం గాడిద గుడ్డును కూడా తీసుకురాలేకపోయారని ఆరోపించారు. ఇకనైనా గుడ్డమీద ఈకలను పీకడం మానేసి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకపోతే కేసిఆర్‌కి పట్టిన గతే మీకు పడుతుందని హెచ్చరించారు.




## విద్యపై ఆశల వ్యక్తీకరణ లేని రాష్ట్ర బడ్జెట్

**టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కడారి భోగేశ్వర్**

హనుమకొండ ఎడ్యుకేషన్, జులై 25, ప్రభాతవార్త :



మాటలేతప్ప చేతలు లేవన్నట్లుగా విద్యారంగం పట్ల రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులు గత ప్రభుత్వ విధానాన్నే కొనసాగించింది. 2,91,159 కోట్లలో 7.31 శాతం నిధులు దక్కాయి. గత సంవత్సరం 6.56 శాతం కేటాయిస్తే, ఇప్పుడు 21,292 కోట్లు కేటాయించడం, విశ్వ విద్యాలయాలకు గత ప్రభుత్వం ఇచ్చిన విధంగానే 500 కోట్లు కేటాయించడం చూస్తే విద్య పట్ల ఈ ప్రభుత్వం కూడా గ ప్రభుత్వ విధానాన్నే కొనసాగించనున్నదని తేటతెల్లమైంది. విద్యారంగంలో వినూత్న మార్పులు చేస్తామని ఇంటర్నేషనల్ స్కూల్స్ ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అన్నారు. కాని అందుకు తగిన విధంగా బడ్జెట్ కేటాయింపులు చేయలేక గత ప్రభుత్వ బాటలోనే ప్రస్తుత ప్రభుత్వం కొనసాగుతుంది. నిధుల కేటాయింపు పెంచకపోవడంతో విద్యను ప్రవేటు రంగానికి వదిలివేసే కుట్రగా భావించాల్సి వస్తోంది. కాగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో విద్యకు 15 శాతం నిధులు అన్నారు అందులో సగం కూడా కేటాయించలేదు. ఈ అరకొర నిధులతో అందరికీ ప్రమాణాలతో కూడిన అందని ద్రాక్ష కానున్నదని భోగేశ్వర్ అన్నారు.

## నాయిని విశాల్‌రెడ్డి జయంతి సందర్భంగా నాయిని అభిమాన సేవా సమితి ఆధ్వర్యంలో పండ్ల పంపిణి

ప్రభాతవార్త- సుబేదారి:



గురువారం సాయంత్రం హనుమకొండ సర్క్యిల్ గెస్ట్ హౌస్ రోడ్డులోని స్పందన దివ్యాంగుల కేంద్రంలో నాయిని అభిమాన సేవా సమితి ఆధ్వర్యంలో నాయిని రాజేందర్‌రెడ్డి ఎమ్మెల్యే కుమారుడు నాయిని విశాల్‌రెడ్డి జయంతి సందర్భంగా పండ్ల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పెరుమళ్ల రామకృష్ణ మాట్లాడుతూ విశాల్‌రెడ్డి ఆత్మకు శాంతి చేయూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు బొనగాని యాదగిరిగౌడ్, జగన్, మహేందర్‌రెడ్డి, బంక సంపత్‌కుమార్, కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఇనుగాలను కలిసిన నాయకులు

హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త: కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్‌రెడ్డిని కుడా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా పలువురు నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇనుగాలను కలిసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ మాజీ ఆగ్రో చైర్మన్ లింగంపల్లి కిషన్‌రావు, 59వ డివిజన్ కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్‌రెడ్డి, సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సమితి సభ్యులు కొట్టెపాక రవి పాల్గొన్నారు.



# శక్తి వనరులను దుర్వినియోగం చేయకూడదు






**తక్కువ విద్యుత్‌ను వినియోగించాలి**
**పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత**
**జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్**

**ములుగు, జూలై 25, ప్రభాతవార్త :** తక్కువ విద్యుత్ శక్తితో ఎక్కువ వెలుతురును ఇచ్చే ఎల్ఈడీ ట్యూబ్‌లైట్ల వాడకం వల్ల విద్యుత్ శక్తి వినియోగం తగ్గించి విద్యుత్ శక్తిని పొదుపు చేయవచ్చునని ములుగు జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ అన్నారు. జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ అధ్యక్షతన, తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ ములుగు జిల్లా ఇంచార్జీ ప్రాజెక్టు అధికారి విద్యాసాగర్ ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్, ఫారెస్టు మరియు క్లైమేట్ చేంజ్, భారత ప్రభుత్వం వారు మరియు సేవ్ ఫౌండేషన్ వారు సంయుక్తంగా ఎల్ఈడి ట్యూబ్ లైట్ల తయారీ వర్క్ షాప్ గురువారం రోజున గోవిందరావుపేట మండలం లోని చల్వాయి ఆదర్శ పాఠశాలలో వర్క్ షాపు నిర్వహించారు. ఇందులో జిల్లాలోని 50 నేషనల్ గ్రీన్ కార్ప్స్ పాఠశాలలు జిల్లాలోని అన్ని మండలాల నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయదేవ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా అధిక విద్యుత్ వాడకాన్ని తగ్గించడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. ఈ వర్క్ షాపులో హాజరైన దాదాపు 150 మంది విద్యార్థులకు ఎన్‌జిసి వారు ఎల్ఈడి ట్యూబ్‌లైట్లను ఎలా తయారు చేయాలో చూపించారు. అలాగే వర్మీ కంపోస్టు యొక్క ప్రాధాన్యత గురించి కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గోవిందరావుపేట మండల నోడల్ అధికారి కుందూరు సోమారెడ్డి, ములుగు జిల్లా భౌతిక శాస్త్ర ఫోరం అధ్యక్షులు శిరుప సతీష్ కుమార్, గణిత శాస్త్ర ఫోరం అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్, జీవశాస్త్ర ఫోరం సభ్యులు షేక్ దేహముద్, ఇంచార్జీ ప్రిన్సిపాల్ పద్మ వివిధ పాఠశాలల నుంచి విచ్చేసిన గైడ్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ పేరుతో అంకెల గారడీ

**బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం**

***ములుగు, జూలై 25, ప్రభాతవార్త :***

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీ మాత్రమేనని బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అన్నారు. జిల్లా పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు గాదం కుమార్ అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు 6 గ్యారంటీల అమలుకు బడ్జెట్ కేటాయించ లేదని, అంగడికి పోయి గొంగడి తెచ్చినట్లు ప్రగతి తెచ్చే బడ్జెట్ ప్రకటిస్తామని అసెంబ్లీలో తెలంగాణ ప్రజలపై మరో గాడిద గుడ్డు మోపిండ్రని విమర్శించారు. రాష్ట్ర ఆదాయానికి కేటాయింపులకు పొంతన లేదని, బడ్జెట్ పేరుతో చేస్తున్న అంకెల గారడీని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన తెలిపారు. భట్టి విక్రమార్కవి శుష్క వాగ్దా నాలని, 33 రకాల వరి పంటల్లో దొడ్డు వడ్లు ఎందుకు లేవని, ఆత్మస్తుతి, పరనింద అన్నట్లుగా గాంధీ కుటుంబాన్ని పొగుడుకుంటూ కేంద్రాన్ని నిందిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పేద, మధ్య తరగతి కుటుంబం తమ సంపాదనలో విద్యా, వైద్య రంగానికి 50 శాతం ఖర్చు చేస్తున్నారని, ఈ రెండింటికి మీరు కేటాయించింది ఎంతని ఆయన ప్రశ్నించారు. 18 ఏళ్లు నిండిన అమ్మాయిలకు ఉచిత స్కూటీలు, రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డులు, ప్రతి మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్స్ అంటిరి ఇవన్ని ఏమైనాయని బలరాం విమర్శించారు. మహిళలకు ప్రతి నెల రూ. 2500 లు ఇస్తామని చెప్పి బడ్జెట్‌లో ఎందుకు కేటాయించలేదని, ఉమ్మడి వరంగల్ జిల్లా లో 10 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు మంత్రులు ఉన్నప్పటికీ వరంగల్, ములుగు జిల్లాలకు నిధులు ఎందుకు కేటాయించ లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, జిల్లా కార్యదర్శి శ్రీలమంతుల రవీంద్రాచారి, జినుకల కృష్ణాకర్ రావు, రాయంచు నాగరాజు, బిజేవైఎం అధ్యక్షుడు, రవి రెడ్డి, ప్రశాంత్, సిద్దూ, మహేష్, ఫణీందర్ తదితరులు పాల్గొన్నారు.




# బడ్జెట్‌లో విద్యా రంగానికి అరకొర నిధులు

**పేదలకు విద్యను దూరం చేసే కుట్ర**
**బడ్జెట్‌ను సవరించి 20 శాతం ఇవ్వాలి**
**డి.ఎస్.ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్**
**డి,ఎస్.ఏ ములుగు జిల్లా కన్వీనర్ శరత్**

***ములుగు, జూలై 25, ప్రభాతవార్త :***

రాష్ట్ర విద్యారంగానికి బడ్జెట్‌లో తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తు ములుగు జిల్లా కేంద్రంలో బడ్జెట్ పత్రాలను డెమాక్రటిక్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం దహనం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం కూడా విద్యారంగానికి అరకొర నిధులు చేతులు దులుపుకుందని తెలిపారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం కూడా విద్యారంగానికి కేవలం 7 శాతం నిధులు కేటాయించి విద్యారంగాన్ని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బడ్జెట్‌ను సవరించి విద్యారంగానికి నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. డిఎస్ఏ జిల్లా కన్వీనర్ శరత్ మాట్లాడుతూ గత పదేళ్ల కేసిఆర్ పాలనలో పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు నిర్లక్ష్యంకు గురైనాయని, ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు విద్యా వ్యవస్థకు తగిన ప్రాధాన్యత ఇస్తామని చెప్పి దాటవేసిందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి బడ్జెట్‌లో మార్పులు చేసి కనీసం 20 శాతం నిధులు కేటాయించక పోతే డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థులతో అసెంబ్లీ ముట్టడిస్తామని కామగోని శ్రవణ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఏ జిల్లా నాయకులు సుచేందర్, బాను, జయంత్ తదితరులు పాల్గొన్నారు.







# నిరుపేద చిరు వ్యాపారి గుండెపోటుతో మృతి

**గ్రామస్థులు, బంధువులతో పాటు నల్లగుంట**
**స్వీట్ ఫ్రెండ్స్ అసోసియేన్ సభ్యుల నివాళులు**



**వెంకటాపూర్, జూలై 25, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామానికి చెందిన నిరుపేద చిరు వ్యాపారి కొమురవెల్లి భాస్కర్ రెండు రోజులుగా ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం తెల్లవారు జామున మృతి చెందారు. మృతుడిని తన స్వగ్రామం నల్లగుంటకు తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. బంధువులతో పాటు నల్లగుంట, లక్ష్మీదేవిపేట, ఎల్లా రెడ్డి పల్లె, గుర్రంపేట, అడవిరంగాపూర్ గ్రామాల నుండి పలువురు వచ్చి నివాళులర్పించి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే మృతుడు భాస్కర్ స్నేహితులు కలాం పౌండేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల సలేంద్రం, తండ రమేష్, ఎమ్డీ. సర్వర్ సాదిక్, హేమ లత, రమాదేవి, బొల్లం రవీందర్‌లు వచ్చి మృత దేహానికి నివాళులర్పించి మృతుడి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద చిరు వ్యాపారైన భాస్కర్‌కు ఎలాంటి చిక్కులు రావని, వ్యాపారంలో సైతం ఎవరిని మోసం చేయకుండా తనకు పొట్టకూటికి వెళితే చాలనే మనస్తత్వమని అన్నారు. ఎంతో కష్టపడి తన కుమారుడిని, కుమార్తెను ఉన్నత చదువులు చదివించి వారిని ప్రయోజకులు చేశారని తెలిపారు. అలాగే తన సోదరులు కొమురవెల్లి కోటి, వేణు తదితర సోదరులు, బంధువులతో, గ్రామస్థులతో ఎంతో కలివిడిగా ఉండే వాడని వారు పేర్కొన్నారు. ఇన్ని రోజులు నల్లగుంట స్వీట్ ఫ్రెండ్స్ లో ఆక్టివ్ రోల్ పోషించి తమలో ఒకడిగా, కలివిడిగా ఉన్న భాస్కర్ అకాల మరణం తమను బాధిస్తుందని వారు ఆవేదన చెందారు. మృతి చెందిన భాస్కర్ ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ప్రసాదించాలని వారు ఆ భగవంతుడిని ప్రార్థించారు.

# రహీం పాషా, సతీష్ సేవలు మరువలేనివి

**ములుగు సబ్ రిజిస్ట్రార్ సుజన్ కుమార్**

ములుగు, జూలై 25, ప్రభాతవార్త : జూనియర్ అసిస్టెంట్ రహీం పాషా, సిస్టం ఆపరేటర్ సతీష్ గౌడ్‌ల సేవలు మరువలేనివని ములుగు సబ్ రిజిస్ట్రార్ సుజన్ కుమార్ అన్నారు. గత కొన్నేళ్లుగా ములుగు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విధులు నిర్వర్తించి ఇటీవల బదిలీపై వెళ్లగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వారికి డాక్యుమెంట్ రైటర్స్ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సబ్ రిజిస్ట్రార్ సుజన్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగమన్నాక బదిలీలు సహజమని అన్నారు. ములుగు కార్యాలయంలో ఎంతో నిబద్ధతతో పనిచేశారని, అందరితో కలివిడిగా ఉంటూ సేవలందించారని ఆయన కొనియాడారు. డాక్యుమెంటర్ రైటర్ ములుగు జిల్లా నాయకులు ముంజాల బిక్షపతి గౌడ్, శనిగరపు నరేష్ హాజరై మాట్లా డుతూ సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో పనిచేసిన వారు ఎక్కడ పనిచేసిన ప్రజలకు సేవలందించి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని సూచించారు. రహీం పాషా, సతీష్ గౌడ్‌లు ఇద్దరు కూడా కార్యాలయంలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా ఎంతో క్రమశిక్షణతో పనిచేశారని తెలిపారు. ఈ కార్య క్రమంలో డాక్యుమెంటర్‌రైటర్స్ సుజాత, సుమలత, పాల్గొన్నారు.



# రోడ్లు ఇలా....నడిచేదెలా ..?





**కుండపోత వర్షాలకు రోడ్లవెంట వరద ప్రవాహం**
**గుంతలు పడిన రోడ్లతో ప్రజల అవస్థలు**
**ప్రజా సమస్యలను పరిట్టించుకోని అధికారులు**
**నరకాన్ని తలపిస్తున్న పల్లె రోడ్ల వైనం**
**ప్రజలు నడిచే రోడ్లను వదిలి గల్లీ రోడ్ల నిర్మాణం**

**మేడారం, జూలై 25, ప్రభాతవార్త:** మారుమూల గ్రామాల్లో రోడ్లపై గుంతలు పడి అధ్వాన్నంగా మారాయి. రోడ్లు ఈ వి ధంగా ఉంటే ప్రజలు నడిచేదెలా అని ప్రశ్నిస్తున్నారు. మండల పరిధిలోని గ్రామాల్లో రోడ్లపై గుంతలు పడి వర్షపునీరు నిలిచి చిన్న చిన్న వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు సైతం గడిచిన వారం రోజులుగా కుండపోత వర్షాలకు నీరంతా రోడ్ల పై నిలిచింది. రోడ్ల వెంబడి వరదనీరు ప్రవహిస్తోంతి. గుంతలు పడిన రోడ్లతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇదిలా ఉండగా, ప్రజా మమస్యలను మాత్రం పట్టించుకునే అధికారులు కరువయ్యారు. పట్టణాలకే పరిమితమై మండల కేంద్రాలకు ఇలా వచ్చి అలా వెళ్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు కూడా పట్టించుక్కు దాఖలాల్లేవు. ఎవరూ పట్టించుకోకపోవడంతో నరకం కనిపిస్తుందని అంటున్నారు. పల్లె రోడ్లు దీనంగా మారడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రజలు నడిచే రోడ్లను వదిలి గల్లీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నారు. ఏ గ్రామాల్లోనైనా పశువులు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, చిన్న చిన్న ప్రైవేటు వాహనాలు వెళ్లేటువంటి ప్రధాన రోడ్లకు మరమ్మతులు చేపట్టడం లేదు. గల్లీ రోడ్లను మాత్రం తమ స్వలాభాల కోసం చేపడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా మండల అభివృద్ధి అధికారులు సంబంధితశాఖ అధికారులు దృష్టి పెట్టి రోడ్లపై పడిన గుంతలను పూడ్చి వేయాలని కోరుతున్నారు. పాఠశాల విద్యార్థులు నడిచే విధంగా రోడ్లను బాగు చేయాలని కోరుతున్నారు.

# తిమ్మంపేటలో వైద్య శిబిరం

**రాపిడ్ ఫీవర్ టెస్టులు**
**సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి**
**జ్వరం వస్తే వెంటనే వైద్యశాలకు రావాలి.**
**మంగపేట పీహెచ్‌సీ వైద్యురాలు వైశాలి**

*మంగపేట జూలై25, ప్రభాతవార్త*



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా వర్షాకాలంలో తగు జాగ్రత్తలు పాటించాలని లేకుండా వ్యాధుల బారిన పడాల్సి వస్తుందని మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి వైశాలి పేర్కొన్నారు.మంగపేట మండలంలోని తిమ్మంపేటలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు.జ్వరంతో బాదపడుతున్న వారికి మలేరియా, రాపిడ్ ఫీవర్ టెస్టులు నిర్వహించారు. ఈవైద్య పరీక్షల్లో అందరికీ నెగెటీవ్ టెస్టులు వచ్చినట్లు వైద్యురాలు తెలిపారు. వర్షాకాలంలో వ్యాధుల ఉధృతి ఎక్కువగా ఉంటుందని దీనిపై ప్రత్యేక శ్రద్ద వహించాలని పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత ముఖ్యమన్నారు. నిత్యం త్రాగునీరు కుంటలు, చెలమల్లో నుండి తీసుకు రావద్దని శుభ్రత కలిగిన నీటిని కాచి చల్లార్చి త్రాగాలన్నారు. అదే విధంగా తినే ఆహారం ఎప్పటి కప్పుడు వేడిగా తినాలని నిల్వ వంటలను తినవద్దని ఆమె సూచించారు. దోమల నివారణ ముఖ్యమని దోమతెరలు వాడాలని సూచించారు. ఏదైనా ఆరోగ్యం బాగోలేకుంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే అందుబాటులో ఉన్న వైద్యశాలకు వెళ్ళాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ప్రసన్న, హెల్త్ అసిస్టెంట్ రవితేజ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# జయముఖి అధ్యాపకునికి బెస్ట్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ అవార్డు



**చెన్నారావుపేట,జులై 25, ప్రభాతవార్త** ముగ్ధుంపురంలోని స్థానిక జయముఖి అటానమస్ ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ శ్రీరామ్ బెస్ట్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ అ ఎ ా ం ్ ు అందుకున్నారు. హైదరాబాద్‌లో వివిధ కళాశాల ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్లు హెచ్ఆర్‌తో సమావేశం జరిగిందని కళాశాల యాజమాన్యం తెలిపింది. గ్రామీణ ప్రాంతంలో వివిధ విభాగాల విద్యార్థులు అత్యధికంగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఇందుకు గాను కళాశాల అధ్యాపకుడికి ఇలాంటి అరుదైన అవకాశం వచ్చిందన్నారు. ఈ అవార్డు రావడం ఎంతో గర్వకారణం అని సంతోషం వ్యక్తం చేస్తూ రానున్న రోజుల్లో కళాశాల రాష్ట్రస్థాయిలో అన్ని రంగాల్లో ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంటున్నారు. అవార్డు అందుకున్న అధ్యాపకుడికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రతి ఒక్కరూ ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకొని ప్లేస్‌మెంట్ పొంది తల్లిదండ్రుల కళలను నిజం చేసి ప్లేస్‌మెంట్ ఆఫీసర్ చెప్పిన సూచనలు అమలు చేసుకుంటూ ఉద్యోగ అవకాశం సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం శంకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి. జానకి, వైస్ ప్రిన్సిపాల్ డా. పి. శ్రీనివాస రావు, అకాడమిక్ డీన్ డాక్టర్. ఎం.డి. హమీద్ పాషా, వివిధ విభాగాల అధిపతులు ఉన్నారు.

# రమేష్ కుటుంబానికి దాతల సహకారం

*చెన్నారావుపేట, జులై 25, ప్రభాతవార్త*



చెన్నారావుపేట గ్రామంలో మృతుడు ఎడ్ల రమేష్ కుటుంబానికి పలువురు దాతలు ఆర్థిక సహకారం అందించారు. గ్రామానికి చెందిన రమేష్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా ఎంతోమంది గ్రామస్తులు అతనితోపాటు పరిచయం ఉన్న వారంతా రమేష్ మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ అయ్యో పాపం అంటూ కుటుంబానికి సానుభూతి తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రమేష్ కుటుంబానికి అండగా నిలవాలంటూ వాట్సప్ గ్రూప్ ద్వారా సమాచారం ఇవ్వడంతో ఎంతోమంది స్పందించి ముందుకు వచ్చారు. వారంతా ఇచ్చిన ఆర్థిక సహాయం రూ. 66,500లు కావడంతో ఇట్టి సాయాన్ని రమేష్ కుటుంబానికి గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల డైరెక్టర్ మాచర్ల ఎల్లగౌడ్, ఎడ్ల మల్లయ్య, ఎడ్ల కుమార్, భూక్య శ్రీనివాస్, నాంపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

# గురుకుల బిల్డింగ్ మంజూరు చేయాలి


**ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాకేశ్**




**ములుగు, జూలై 25, ప్రభాతవార్త :** సోషల్ వెల్ఫేర్ చదువుకుంటున్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సర్వే చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు సాదు రాకేష్ మాట్లాడుతూ ములుగు జిల్లా మల్లంపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాల అద్దె భవనం ఉడడం వలన పేద మధ్య తరగతి విద్యార్థులకు సరైన వసతులు లేక పిల్లలను పాఠశాల భవనం వర్షం వచ్చినప్పుడు విద్యార్థుల మీదనే పడుతూ విద్యార్థులకు జ్వరాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. అదే విధంగా భవనంలో పూర్తిస్తాయిలో ఫ్యాన్లు బాత్రూంలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఫారెస్టు లోకి వెళ్తున్నారని ఏ సమయంలో ఎటువంటి ప్రమాదం జరుగుతుందో నని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సొంత బిల్డింగ్ మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని ఎడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు లక్ష్మణ్, సోడి అశోక్, రంజిత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, జులై 25, ప్రభాతవార్త



మండలంలోని పాతముగ్ధుంపురం గ్రామానికి చెందిన తీగారపు చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా అతని కుమారుడు సాంబయ్య పదవ తరగతి స్నేహితులు 30500 ఆర్థిక సహాయం గురువారం అందించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఈగ సత్యనారాయణ, రామగోని శ్యాంప్రసాద్, కోల విజయ్‌కుమార్, అడుప రమేష్, గొడిశాల సురేందర్, పెద్దమ్మల కట్టస్వామి, పెద్ది సతీష్, హరీష్, చిగురు అనిల్, పబ్బతి విజేందర్, సంకటి చంద్రమౌళి, బండి వెంకటేశ్వర్లు, అంద్ర నవీన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# నిండుకుండలా ఆకేరువాగు చెక్‌డ్యాం



**చిన్నగూడురు,జూలై 25, ప్రభాతవార్త** ఇటీవల ఎగువన కురుస్తున్న వర్షాలకు ఆకేరువాగు వస్తున్న వరుద ప్రభావంతో మండల కేంద్రంలోని ఆకేరువాగుపై నిర్మించిన చెక్‌డ్యాం నిండుకుండలా మారింది. చెక్‌డ్యాం నిండటంతో డ్యాం పైనుండి ఇప్పుడిప్పుడే జాలువారుతుంది. దీనితో రైతులు సాగుకు సంసిద్దులౌతున్నారు.

# ప్రాణాంతకం కోనో కార్పస్

**-మానవుడి పాలిట శాపం**

**-డివైడర్ మధ్య కోనో కార్పస్**

**-అనేక వ్యాధులకు ఇది నెలవు**

**-హెచ్చరిస్తున్న వైద్య నిపుణులు**

పరకాల-(ప్రభాతవార్త):

కోనో కార్పస్ మొక్కలు...అందంగా కనిపిస్తాయనుకున్నారు.కంటికి ఇంపుగా ఉంటా యను కున్నారు.విదేశాలలో వీటిని చూసి మనసు పారేసుకున్నారు.చక్కగా దిగుమతి చేసుకుని ఊరూరా నాటించారు.ఇవి ఎదుగుతున్న క్రమంలో అసలు నిజం తెలిసింది.ఆ అందం వెనుక విషం దాగుందని,మనిషి మనుగడకు అది ప్రాణాంతకం అని.ఈ చెట్టు మీద కనీసం పక్షి కూడా వాలదని,అనేక వ్యాధులకు అది కారకం అవుతుందని,నిపుణులు కూడా హెచ్చరించారు.అప్పటికే ఈ మొక్క ఊరూరా విస్తరించింది. కానీ, తొలగించే కార్యక్రమం మాత్రం ఎక్కడా సజావుగా సాగడం లేదు. తొందరపడకపోతే ప్రమాదమే!! శంఖు రూపంలో పెరుగుతుంది కాబట్టి దీనికి కోనో కార్పస్ అని పేరు వచ్చింది.కోనో కార్పస్ అనే ఈ మొక్క పేరు వినేటే పర్యావరణ ప్రేమికులు, ప్రజలు హడలిపోతున్నారు.పరకాల డివిజన్లోని పలు గ్రామాలలో పచ్చదనం సందరీకరణ కోసం ఈ మొక్కలను విరివిగా పెంచుతున్నారు.ఈ మొక్క వల్ల పర్యావరణానికి పలు విధాలుగా విఘాతం కలుగుతుందని,ఎవరి నోట విన్న నలుగురు కలిసి మాట్లాడుకున్న ఇదే చర్చ కొనసాగుతుంది.ముఖ్యంగా గ్రామాల్లో నివాస గృహాలకు అతి దగ్గరలో ఉండలం వలన శ్వాసకోశ సమస్యలు తలెత్తుతున్నాయని,ప్రజలకు లక్షల్లో నష్టం కలుగచేస్తుందని అంటున్నారు.ప్రస్తుతం దాదాపు గ్రామాల్లో రోడ్ల ఇరువైపులా సుందరీకరణ కోసం మొక్కలు పెంచుతున్నారు.నిటారుగా వేపుగా పెరిగి నిత్యం పచ్చదనంతో కలకలాడే ఏ మొక్క తన దుష్ప్రభాలతో ఇప్పుడు ప్రజల్లో ఎవరి నోట విన్న ఈ మొక్కలను చూస్తానే దగ్గరికి వెళ్లాలంటేనే ఆ ప్రాంతంలో ఉండాలన్న ప్రజలు, ముఖ్యంగా యువత గ్రామాల్లో ఆందోళనకరంగా వ్యక్తం చేస్తూ మాట్లాడుకుంటున్నారు. డివిజన్ పరిధిలోని గ్రామాలలో హరిత హారంలో భాగంగా కొన్ని ఎండ్ల కింద నాటిన కొనో కార్పస్ చెట్లను పూర్తిగా తొలగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ మొక్కలు ఎక్కడెక్కడ ఉన్నాయో అధికారులు పూర్తి స్థాయిలో పర్యవేక్షించి మానవునికి, పక్షులకి ఎలాంటి ఉపయోగం లేని ఈ చెట్లను గుర్తించి తొలగించాలని, వాటి స్థానంలో పూల చెట్లు, నీడనిచ్చే చెట్లు ప్రజలకు భూసౌకర్యంగా ఉండేలా మొక్కలు పెంచాలని గ్రామ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# సుప్రీంకోర్టు ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు**



ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

భారత సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులను సామరస్య పరిష్కారానికై మరియు సత్వర న్యాయం అందించుటకు 29, జులై 2024 నుండి 3 ఆగస్టు 2024 వరకు ప్రత్యేక లోక్ అదాలత్‌ను నిర్వహించాలని సుప్రీం కోర్టు నిర్ణయించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణబాబు తెలిపారు. జిల్లా వాస్త వ్యులు ఎవరైనా సుప్రీం కోర్టులో కేసులు ఎదుర్కొంటున్నట్లయితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టు ప్రాంగణంలోని జిల్లా న్యాయసేవా ధికార సంస్థ కార్యదర్శిని గాని, తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి, హైదరాబాద్ వారిని సంప్రదించాలని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి తెలిపారు. సుప్రీం కోర్టులో కేసులు ఎదుర్కుంటున్న కక్షిదారులు మరిన్ని వివరాల కోసం 040-23446723 మరియు 08713-221418 నెంబ ర్‌లలో సంప్రదించాలని జడ్జి సూచించారు.

# భద్రాది, ములుగు సరిహద్దులో జిల్లాలో ఎన్‌కౌంటర్

**-మావోయిస్టు అశోక్ అలియాస్ విజేందర్ మృతి**

**-డీసీఎం డ్రైవర్‌గా పనిచేసిన అనంతరం మావోయిస్టులో చేరిన అశోక్**

**-బుద్దారం గ్రామంలో విషాదం...**

గణపురం, జూలై 25, ప్రభాతవార్త





భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లా సరిహద్దులోని గుండాల మండలం దామరతోగు అడవుల్లో గురు వారం ఉదయం పోలీసులకు మావోయిస్టులు ఎదురెదురు కాల్పులు జరిగాయి. స్పెషల్ పార్టీ పోలీసులకు నక్సలైట్లకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని బుద్ధారం గ్రామానికి చెందిన నల్లమారి అశోక్ అలియాస్ విజేందర్ మృతి చెందాడు. బుద్ధారం గ్రామానికి చెందిన నల్లమారి వీరస్వామి-రాజమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కూతురు కాగా రెండవ కుమారుడు అశోక్ స్థానికంగా 7వ తరగతి చదువుకున్నాడు. మొదట డీసీఎం వ్యాన్ డ్రైవర్‌గా పనిచేసి అశోక్ కొంతకాలం తర్వాత జనశక్తి పార్టీలో సానుభూతి పరుడిగా పనిచేసిన 2017 సంవత్సరంలో మావోయిస్టు పార్టీలోకి చేరి అజ్ఞాతంలోకి వెళ్లాడు. అశోక్‌కు ఇద్దరితో వివాహాలు కాగా ప్రస్తుతం వారు విడిపోయి వేరే ఉంటున్నారు. కాగా అశోక్ తండ్రి సంవత్సరీకం రోజునే మావోయిస్టు నేతగా ఎదిగిన అశోక్ మృతి చెందడంతో బుద్దారం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# నేరస్థులు తప్పు చేయాలంటే భయపడాలి

**-ఈ ఆరు నెలల్లో 146కన్విక్షన్ రావడం అభినందనీయం**

**-నేరస్థులకు శిక్షపడడంలో కోర్టుడ్యూటీ పోలీస్ పాత్రం కీలకం**

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

మహబూబాబాద్,జూలై25,ప్రభాతవార్త




కోర్టులో చార్జ్‌షీట్ వేసిన ప్రతి కేసులో నిందితులకు శిక్షపడేందుకు కృషిచేయాలని నేరాలకు పాల్పడితే శిక్షపడుతుందనే భయాన్ని నేరస్థులకు కలిగించాలని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ అన్నారు. గురువారం టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నేరాలను నియంత్రించడంతో పాటు నేరస్థులను కట్టడి చేయాలంటే పకడ్బందీ దర్యాప్తు నిర్వహించి సరైనా సాక్ష్యాదారాలను సేకరించి వాటిని కోర్టుకు సమర్పించి నేరస్థులకు శిక్షపడేలా చూడాలన్నారు. నేరానికి పాల్పడిన నేరస్థునికి కనీసం ఆరునెలల నుండి ఒక సంవత్సరంపైన శిక్ష విధించడం ద్వారా నేరస్థులు నేరాలు చేయాలంటే భయపడుతారన్నారు. అందుకు కోర్టు డ్యూటీ అధి కారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సాక్షుల వివరాలు నింది తులకు షేర్ చేయకుండా జాగ్రత్తపడాలని ఏదైనా కేసు ట్రయల్స్‌కు వచ్చినప్పుడు సాక్షులకు పార్ట్-2 స్టేట్‌మెంట్ చదివి వినిపించాలని సూచించారు. కేసు నమోదు అయిన మరుసటి రోజే సీజర్ ప్రాపర్టీని కోర్టులో ప్రొడ్యూస్ చేసేటట్లుగా చూసుకోవాలన్నారు. కోర్టు కేసు విచారణలో నింది తులు హాజరైన వివరాలు నమోదు చేయాలని కేసులలో సాక్షులను ప్రవేశ పెట్టేటప్పుడు వారికి పూర్తిగా వివరించాలని ఎప్పటికప్పుడు సిసి నెంబర్లను పొందే టట్లు చూసుకోవాలని, సాక్షులు, ముద్దాయిలు కోర్టుకు హాజరయ్యేలా చూసు కోవాలని కోర్టు డ్యూటి అధికారులకు సూచించారు. కాంటెస్టెడ్ కేసులు ప్రతిదశను ఎప్పటికప్పుడు ఎస్పైలకు, ఇన్‌స్పెక్టర్‌లకు తెలియ జేయాలని, కోర్టుడ్యూటీ అధికారులు, లైసనింగ్ అధికారులు, ఎస్‌హెచ్‌వోలు సమిష్టిగా పనిచేసి శిక్షల శాతాన్ని పెంచే దిశగా కృషిచేయాలని సూచించారు. అలాగే కోర్టుడ్యూటీ అధికారులు బాగా పనిచేస్తే అవార్డులు, రివార్డులు వస్తాయని విధులు సక్రమంగా నిర్వర్తించకపోతే మెమోలు కూడా వస్తాయని ప్రతి ఒక్కరు బాగా పనిచేసి జిల్లాకు మంచిపేరు తీసుకరావాలని సూచి ంచారు. ఈ కార్యక్రమంలో అధనపు ఎస్పి జోగుల చెన్నయ్య, డిఎస్పి తిరుపతిరావు, డిసిఆర్‌బి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, కోర్టులైసనింగ్ అధికారి ఎస్పై పవన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో నామమాత్రంగా పారిశుద్య పనులు

**సీజనల్ వ్యాదులపై చర్యలు కరువు**

**గ్రామాల్లో సర్పంచ్‌లు లేక గాడి తప్పుతున్న పాలన**

నడికూడ,(ప్రభాతవార్త):

గ్రామాల్లో పారిశుద్య పనులు నామమాత్రంగా జరుగుతున్నాయి.గ్రామాల్లో సర్పంచ్‌ల పదవి కాలం ముగిసాక ప్రభుత్వం స్పెషల్ అధికారులను నియమించడం జరిగింది.కాని గ్రామాల్లో స్పెషల్ అధికారుల పాలన గాడి తప్పి గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని పలువురు ఆరోపి స్తున్నారు. గ్రామాల్లో పారిశుద్య నిర్వహణ సరిగా లేదని వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాదులపై గ్రామాల్లో ముందస్తు చర్యలు గ్రామాల్లో కనిపించడం లేదనే విమర్శలు వినపడుతున్నాయి.గ్రామాల్లో పారిశుద్య పనులను పర్య వేక్షించాల్సిన గ్రామాధికారులు పట్టించుకోకపోవడంతో పారిశుద్య కార్మికులు నామమాత్రంగా పనులు చేస్తున్నారని గ్రామాల్లో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల్లో పారిశుద్య నిర్వహణ సరిగా లేకపోతే దోమలు వృద్ది చెంది డెంగ్యూ,మలేరియా వంటి రోగాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్త వర్షానికి తడిసి కంపు కొడుతుందని,గ్రామాల్లో కొన్ని చోట్ల సైడ్ డ్రేనేజీలు లేక నీరు రోడ్డు మీదనే నిలిచి బురదమయ మవుతుందని ఆగ్రహిస్తున్నారు.గ్రామాలలో వాడలలో బ్లీచింగ్, ఫాగింగ్,డ్రేనేజీల్లో ఆయిల్ బాల్స్ వంటి వాటితో దోమలు వృద్ది చెందకుండా అరికట్టవచ్చు.కాని ఇలాంటివి పాటిస్తున్నట్లుగా నడికూడ మండలంలోని గ్రామాల్లో ఎక్కడా కానరావడం లేదు.అంతే కాకుండా ప్రతీ గ్రామంలో ఫాగింగ్ మిషన్ కొనుగోలు చేయడం జరిగింది కాని అవి వాడకంలో లేక మూలనపడ్డాయి. గ్రామాల్లో సీజనల్ వ్యాదులు రాకుండా ఎప్పటికపుడు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశిస్తున్నా గ్రామాల్లో మాత్రం సీజనల్ వ్యాదులపై చర్యలు కనరావడం లేదు.అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో గ్రామాల్లో పాలన గాడి తప్పిందని పలువురు ఆరోపిస్తున్నారు.గ్రామాల్లో పాలకవర్గం ఉంటే పనులు అప్పోసొప్పో చేసి గ్రామంలో పనులు చేసేవారు.బిల్లులు వచ్చిన తర్వాత తీసుకునే వారు.కాని గ్రామపంచాయతీలో నిదులు లేక అధికారులు పనులు చేయలేకపోతున్నారని గ్రామాల అభివృద్దికి ప్రభుత్వం సర్పంచ్‌ల ఎన్నికల నిర్వహిస్తే బాగుంటుందని పలువురు భావిస్తున్నారు.





**గ్రామాభివృద్ది కోసం వెంటనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించాలి - మల్లికార్జున (బిఆర్‌ఎస్,బిసీ సెల్ మండల ప్రధానకార్యదర్శి)**

గ్రామాల్లో స్పెషల్ అధికారుల పాలనలో గ్రామాలు అస్తవ్యస్తంగా మారాయని నడికూడ మండల బీఆర్ఎస్ బీసీ సెల్ మండల ప్రధానకార్యదర్శి మల్లికార్జున ఆరోపించారు.గ్రామాలలో సీజనల్ వ్యాదులపై ఎలాంటి చర్యలు కనపడడం లేదన్నారు.గ్రామాల్లో అనేక సమస్యలు నెలకొని ఉన్నా పట్టించుకునే వారే లేరని గ్రామాల్లో సర్పంచ్‌లు ఉంటే బాద్యతతో పనులు చేసేవారని గ్రామాల అభివృద్ది కోసం వెంటనే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించి గ్రామ పంచా యతీలకు నిదులు సమకూర్చి గ్రామా భివృద్ది తోడ్పడాలని ఆయన ప్రభు త్వాన్ని కోరారు.



# మత్తు పదార్థాల వినియోగంతో భవిష్యత్తు అంధకారమవుతుంది

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

*వరంగల్ క్రైమ్, జూలై 25, (ప్రభాతవార్త) :*

గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించి యువత తమ భవిష్యత్తును అందకారం చేసుకోవద్దని వరంగల్ పోలీస్ కమిషనర్ విద్యార్థులకు సూచించారు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై జనగామ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో జనగామలోని క్రీస్తు జ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్బంగా పోలీస్ కమిషనర్ విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోఎగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో ఉందని. ఈ ప్రమాదంభారీన పడకుండా యువత అప్రమత్తంగా వుండాలని. కేవలం క్షణికానందం కోసం



మత్తు పదార్థాల సేవించడం ద్వారా మీరు అనుకున్న లక్ష్యాలను సాధించడం ఓ కలగానే మిగిలి పోతుందని. కొంత మంది వ్యక్తులు తమ డబ్బు సంపాదన కోసం గంజాయి లాంటి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడి యువతకు అందించడం జరుగుతోందని. ఇలాంటి స్వార్థపరుల చేతుల్లో యవత బలికావద్దని ఎన్నో ఆశలతో మిమ్ముల్ని ఉన్నత చదువులు చదివించి మీ బంగారు భవిష్యత్తుకై ఎదురుచూసే తల్లి దండ్రులకు తమ పిల్లలు మత్తు పదార్థాలకు బానిసలుగా మారడంతో తల్లిదండ్రులు ఎలాంటి వేదనకు గురవైవుతున్నారు. ప్రతి ఒక్కరు మీ తల్లిదండ్రుల గురించి ఒక్కసారి



ఆలోచించండి మత్తు పదార్థాల వినియోగం ద్వారా ఆర్థికంగా నష్టపోవడంతో పాటు, ఎన్నో ఆరోగ్య సమస్యలు చుట్టుముడుతాయని యువత గ్రహించాలని, అలాగే మీ తోటి మిత్రులు గంజాయిని సేవిస్తున్నట్లయితే మత్తుపదార్థాల వినియోగం ద్వారా నష్టాలపై వారి అవగాహన కల్పించాలని ప్రధానంగా గంజాయి లాంటి మత్తు పదార్థాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తోందని ఇందులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి నియంత్రణకై డ్రగ్స్ కంట్రోల్ విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఎక్కడైనా మత్తు పదార్థాలు సేవిస్తున్న రవాణా విక్రయాలు పాల్పడుతున్న వారిపై పట్టుకోవడే ఈ విభాగం ప్రత్యేకతని ఎవరైన మత్తు పదార్థాలు అమ్మిన, సేవించిన 8712584473కు సమాచారం అందించడం ద్వారా వారిపై తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని పెద్దఎత్తున గంజాయి సమాచారం అందించిన వారికి నగదు పురస్కారం కూడా అందజేయబడుతుందని సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రమాణం చేయించడంతోపాటు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన వాల్ పోస్టర్లను పోలీస్ కమిషనర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో వెస్ట్ జోన్ డిసిపి రాజ మహేంద్రనాయక్, జనగామ ఎసిపి పార్థ సారధి, ఘన్‌పూర్ ఏసిపి భీమ్ శర్మ, నార్కోటిక్ విభాగం ఏసిపి సైదులు, క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ రెవరెండ్ విజయపాల్ రెడ్డి, డా॥ సిద్దారెడ్డి, ఇన్స్‌పెక్టర్లు రఘుపతి రెడ్డి, మహేందర్ రెడ్డి సాయిరమణతో పాటు జనగామ డివిజన్ ఎస్.ఐ. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ వ్యతిరేక కేంద్ర బడ్జెట్

### -తెలంగాణపై ఎన్‌డిఏ వివక్షత నశించాలి

### -విసికె ప్రజా సంఘాల నిరసన

*హన్మకొండ జిల్లాబ్యూరో- ప్రభాతవార్త:*

వికసిత్ భారత్‌తో మూడవసారి అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణకు ఒక్క రూపాయి కేటాయించలేదని, తక్షణమే తెలంగాణకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కేంద్రం అంబేద్కర్ సెంటర్‌లో గురువారం నిరసన ధర్నా చేశారు. విసికె వరంగల్ జిల్లా అధ్యక్షుడు కన్నాల రవి అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో విసికె తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలుకల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ఎనిమిది సీట్లు బిజెపికి ఇచ్చారని బిజెపి మాత్రం రిటర్న్ గిఫ్ట్‌గా తెలంగాణకు బడ్జెట్‌లో గుండుసున్నా ఇచ్చిందని విమర్శించారు. ఈ అన్యాయానికి నైతిక బాధ్యత వహిస్తూ తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్‌పై తెలంగాణ అసెంబ్లీలో జరిగిన చర్చకు సమాధానం చెప్పలేక తెలంగాణ అసెంబ్లీ నుండి బిజెపి



ఎమ్మెల్యేల వాకవుట్ చేసి ముఖం చాటేశారని ఆయన విమర్శించారు. దక్షిణాది ఆత్మగౌరవ వేదిక రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేశారని ఆరోపించారు. మోదీ కుర్చీని కాపాడుకోవడానికి బీహారు, ఏపిలకు మాత్రమే నిధులు కేటాయించారని, ఇది దక్షిణాది వ్యతిరేక బడ్జెట్‌లో బీసీలకు జనాభా ప్రకారం నిధులు కేటాయించకుండా బిజెపి బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందని ఆల్‌ఇండియా ఓబీసీ జాక్ ఛైర్మన్ సాయిని నరేందర్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో విసికె రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చ దేవేందర్, విసికె నాయకులు మచ్చ విశ్వతేజ, వినయ్, బీసీ నాయకులు సూరం నిరంజన్, న్యాయవాదులు రంజిత్‌గౌడ్, ఎగ్గడి సుందర్‌రామ్, జెజెస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వప్రాథమిక విద్యానిలయాలుగా అంగన్వాడీలను ఆధునీకరించాలి

### -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

పూర్వప్రాథమిక విద్యానిలయాలుగా అంగన్‌వాడీ కేంద్రాలను ఆధునీకరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేసేందుకు గాను కేంద్రాల్లో మౌళిక వసతుల కల్పనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 695అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఇందులో భాగంగా అన్ని మౌళిక సదుపాయాలు వీటిలో కల్పించాలని పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో వేసే పెయింటింగ్ చిన్నారులకు విద్యాబోధన సులభంగా అర్థం అయ్యేవిధంగా ఉండాలన్నారు. కేంద్రాల గోడలపై పెయింటింగ్ రూపకల్పన వినూత్నంగా ఉండాలని, అందుకు సంబందించిన రూపకల్పన వివరాల నివేదికను సమర్పించాలన్నారు. అలాగే జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద

ఎంపికచేసిన అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యుత్ సరఫరా, లైట్‌లు, ఫ్యాన్లు, ప్రహరీగోడ, తాగునీరు, సంపులు, ట్యాంక్‌లు, మరుగుదొడ్లు, మూత్రశాలలు తదితర సౌకర్యాల పనులను నాణ్యతతో చేపట్టాలని పంచాయతీరాజ్, మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. మౌళిక వసతుల కల్పనకు పూర్తి బడ్జెట్ ప్లాన్ నివేదిను సమర్పించాలన్నారు. సమీక్ష సమావేశంలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్ డీడబ్ల్యుఒ జయంతి, డీఈవో రాము, పీఆర్ ఈఈ శ్రీనివా సరావు, మిషన్‌భగీరథ ఈఈ శ్రీకాంత్, సీడీపీఓలు, ఫ్లోరెన్స్ రమాదేవి పాల్గొన్నారు.



# వరంగల్ వార్త

## నిరాశ కలిగించిన విద్యారంగానికి కేటాయింపులు

### పెండెం రాజు, టిఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి

*హనుమకొండ ఎడ్యుకేషన్, జూలై 25, (ప్రభాతవార్త) :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురువారం శాసనసభలో పూర్తిస్థాయి బడ్జెట్లో విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించడం నిరాశపరిచిందని టిఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పెండెం రాజు అన్నారు. రాష్ట్ర బడ్జెట్లో 2,91,159 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టారని దీనిలో వ్యవసాయ రంగానికి పావు వంతు సుమారు 72,659 కోట్లు కేటా యించడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. విద్యారంగానికి 15% నిధులు కేటాయి స్తామని చెప్పి ప్రభుత్వం మొత్తం బడ్జెట్లో 21,292 కోట్లు కేటా యించడం అన్యాయమని అన్నారు. ఇది మొత్తం బడ్జెట్లో కేవలం 7.3% మాత్రమే. గత పది సంవత్సరాల ప్రభుత్వ పాలనలో విద్యారంగానికి కేవలం నామమాత్రపు కేటాయింపులు చేరశారని గతంలో విమర్శించిన వారే నేడు మళ్లీ బడ్జెట్లో విద్యారంగానికి మొండి చేయి చూపారు. అంగన్వాడీలలో ప్రీ స్కూల్ ప్రవేశపెట్టడం సంతోషించదగిన విషయం అని అన్నారు.

## గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక తీజ్‌పండుగ

*శాయంపేట, జూలై 25, (ప్రభాతవార్త*



గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక తీజ్ పండుగ అని సూర్యనాయక్‌తండా మాజీ సర్పంచ్ భూక్య రమేష్ అన్నారు. లంబాడ కులంలోని అవివాహితులైన యువతులు జరుపుకునే పండుగ అని అన్నారు. ఈ ఉత్సవం గురించి గిరిజన యువతులు తొమ్మిది రోజులు అత్యంత నిష్టగా పూజలు చేస్తుంటారని తీజ్ ఉత్సవాల చివరి రోజున బుట్ట నుంచి మొలకలు వేరుచేసి పురుషుల తలపై పెడతారని వాటిని ఇళ్లకు తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని అనంతరం మొలకలను భజా భజాంత్రీల నడుమ పాటలు పాడుతూ ఊరేగింపుగా తీసుకెళ్లి సమీపంలోని చెరువులలో నిమర్జనం చేస్తామని అన్నారు. తీజ్ ఉత్సవం ముగింపు సందర్భంగా సూర్యనాయక్‌తండాలో పండగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దమనిషి బానోతు మొగిళి, మాజీ ఉపసర్పంచ్ వస్త్రం, అజ్మీర లక్ష్మణ్, మాజీ ఎంపిటిసి రెడ్యానాయక్, గ్రామ అధ్యక్షుడు రవీందర్, మాలోతు రామన్, బాష, లింగునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి కండక్టర్ కుటుంబానికి ఈడిఐఎల్ఎఫ్ చెక్కు అందజేత

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

గత సంవత్సరం వరంగల్ 1డిపోలో కండక్టర్ విధులు నిర్వహించి సర్వీసులో ఉండి బ్రేయిన్ స్ట్రోక్‌తో చనిపోయిన ఆర్టీసి కండక్టర్ పి.సంపత్‌కుమార్ స్టాఫ్ నెంబర్ 310757కి రావలసిన ఎంప్లాయిస్ డెత్ లైఫ్ ఇన్సూరెన్స్ ఫండ్ రూపాయలు 700100 అక్షరాల ఏడు లక్షల ఒకవంద రూపాయల చెక్కును గురువారం మధ్యాహ్నం డిపో మేనేజర్ కార్యాలయంలో డిపో మేనేజర్ వంగాల మోహన్‌రావు, కండక్టర్ సంపత్‌కుమార్ కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సంపత్‌కుమార్ కుటుంబ సభ్యులు డిపో మేనేజర్ వంగల మోహన్‌రావుకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎం ఆఫీస్ సూపరిండెంట్ ఎమ్మెస్‌రెడ్డి, పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తుపదార్థాల ప్రలోభాలకు దూరంగా ఉండాలి

**- తమ భవిష్యత్‌కు పునాది వేసుకోవాలి**

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*





విద్యార్థులు తమ భవిష్యత్‌కు పునాది వేసుకోవాల్సిన సమయంలో ఎటువంటి అసాంఘీక కార్యక్రమాలపట్ల, మత్తుపదార్థాల ప్రలోభాలకు గురికావద్దని వరంగల్ సీపీ అంబర్‌కిషోర్ ఝా సూచించారు. జనగామ జిల్లా యశ్వంతాపూర్‌లోని శ్రీస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో మత్తుపదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సును కళాశాల ఎన్ఎస్ఎస్ బృందం వారు గురువారం జనగామ పోలీసుశాఖ వారి సహకారంతో నిర్వహించారు. ఈకార్యక్రమానికి వరంగల్ సీపీ అంబర్ కిషోర్‌ఝా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు తమ భవిష్యత్‌కు పునాది వేసుకోవాల్సిన సమయంలో ఎటువంటి అసాంఘీక కార్యక్రమాలకు ప్రలోభాలకు గురికాకుండా ఉండాలని సూచించారు. అలాగే తమను తప్పుదారి పట్టించే విషయాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని తెలియచేశారు.

**- విద్యార్థులు తమ భవిష్యత్‌కు మంచిమార్గాలను వేసుకోవాలి..: బి.రాజమహేంద్ర నాయక్ (జనగామ డీసీపీ)**

కార్యక్రమానికి గౌరవ అతిథిగా పాల్గొన్న జనగామ డీసీపీ బి.రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు విషయ పరిజ్ఞానంలో మెలుగుతూ తమ భవిష్యత్‌కు మంచి మార్గాలను వేసుకోవాలన్నారు. అలాగే మత్తుపదార్థాలు ఏవిధంగా విద్యార్థులను ప్రభావితం చేస్తాయో, వాటిద్వారా కలిగే విషపరిణామాలను వివరించారు.

**- దేశభవిష్యత్‌కు విద్యార్థుల చేయూత ప్రధానపాత్ర..: జనగామ ఏసీపీ పార్థసారథి, సైదులు(డీఎస్‌పీ టీఎస్ఎన్ఎబి)**

కార్యక్రమానికి అతిథులుగా హాజరైన జనగామ ఏసీపీ కె.పార్థసారథి, డీఎస్‌పీ(టీఎస్ఎన్ఎబి) నార్కొటిక్ సైదులు సదస్సుకు హాజరై తమ సూచనలను విద్యార్థులకు వివరించారు. కళాశాలలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు చోటివ్వకుండా విద్యార్థులు వ్యవహరించాలని తెలిపారు. అలాగే అనుమానిత పరిస్థితులను గ్రహించి వెంటనే పోలీసుశాఖ వారికి సమాచారాన్ని అందించాలని వారు సూచించారు. దేశభవిష్యత్‌కు విద్యార్థుల చేయూత ప్రధాన పాత్ర వహిస్తుందని వివరించారు.

**- విద్యార్థులు తమపైతాము నిగ్రహశక్తిని కలిగి ఉండాలి..: ఫాదర్ డి.విజయపాల్‌రెడ్డి (కళాశాల డైరెక్టర్)**

కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఫాదర్ డి.విజయపాల్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలోని ప్రతీ విద్యార్థి సరైన మార్గంలో అభివృద్ధి చెందేవిధంగా పరిసరాలను, అటువంటి వాతావరణాన్ని కల్పించామని ఆయన తెలిపారు. విద్యార్థులు తమపై తాము మనః నిగ్రహశకినతని కలిగి ఉండాలని, ఎటువంటి చెడు ప్రలోభాలకు లోబడకూడదని ఆయన తెలిపారు. కార్యక్రమానికి హాజరైన సైకియాట్రిస్ట్ డాక్టర్ గంగం సిద్దారెడ్డి పాల్గొని అనేక మానసిక లోపాలకు కారణం మత్తుపదార్థాలకు బానిసలు కావడమేనని సూచించారు. మత్తు పదార్థాలకు బానిసలు కావడమే నని తెలిపారు. మత్తుపదార్థాల ప్రభావం ఏవిధంగా ఒక మనిషిని వ్యవస్థకు దూరంగా, తాను ఏవిధంగా అగాధాలలో పడవేస్తాయో పార్ట్‌ఫిల్మ్, పీపీటీల ద్వారాఅవగాహన కల్పించారు. మత్తుపదార్థాల నియంత్రణ సదస్సులో పాల్గొన్న ప్రతీ విద్యార్థితో అతిథులు మత్తుపదార్థాలను నియంత్రించే బాటలో సాగుతామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ బృందం అషర్ ఎబినెజర్, స్వప్న, నీలిమ, కెఎంవి.రమణ, కళాశాల పీడీ ఆర్నాల్డ్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 27న బమ్మెరలో న్యాయవిజ్ఞాన సదస్సు

*జనగామ టౌన్, జూలై 25 ప్రభాతవార్త :*



ఈనెల 27న పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామంలో అగ్రి లీగల్ ఎయిడ్‌పై న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ గురువారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈసందర్భంగా ఈనెల 27న ఉదయం 10.30గంటలకు వ్యవసాయానికి సంబంధించిన రైతులకు, ధరణికి సంబంధించిన న్యాయ సలహాలు ఇవ్వడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, ఎన్ఎఎల్ఎస్ఆర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణదేవరావు, వైస్‌ఛాన్సలర్, న్యాయవాదులు పాల్గొంటారని, కార్యక్రమాన్ని పాలకుర్తి, బొమ్మెర ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు.

## పేకాటరాయుళ్లపై ఎస్ఐ సృజన్ ఉక్కుపాదం

*దేవరుప్పుల, జూలై 25 ప్రభాతవార్త :*



పేకాటరాయుళ్లపై స్థానిక ఎస్ఐ సృజన్ కుమార్ ఉక్కుపాదం మోపుతున్నారు. మండలంలో పేకాట ఆడుతున్న వారిపై అలాగే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపట్ల కఠినచర్యలు తప్పవంటూ హెచ్చరిస్తున్నారు. దేవరుప్పుల మండలం చిన్నమడూరు గ్రామ చివరలో పేకాడుతున్న ముగ్గురు వ్యక్తులను ఎస్ఐ సృజన్‌కుమార్ కానిస్టేబుళ్లు యాకూబ్, శ్యామ్‌లతో కలిసి పట్టుకున్నారు. ఈసందర్భంగా వారినుంచి రూ.5750 నగదు, రెండుసెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇకమీదట ఎవరైనా మండలపరిధిలో పేకాట ఆడటంకాని, ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

## కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

*జనగామ టౌన్, జూలై 25 ప్రభాతవార్త :*

జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశానుసారం కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మను జనగామ కాంగ్రెస్‌నాయకులు గురువారం దగ్ధం చేశారు. ఈసందర్భంగా కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ పునర్విభజన చట్టం ప్రస్తావిస్తు ఆంధ్రకు నిధులు కేటాయించి తెలంగాణకు ఏ విషయంలోను నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్ ప్రసంగంలో తెలంగాణ అనే పదాన్ని పలకడానికే కేంద్రం ఇష్టపడటం లేదన్నారు. తెలంగాణపై మోడి కక్షపూర్తి వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ నిరసన వ్యక్తంచేశారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో అన్నిరంగాల అభివృద్ధికోసం పాటుపడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ప్రశంసించాల్సింది పోయి విమర్శించడం సిగ్గుచేటని వారి దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, డా.రాజమౌళి, పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, బాల్‌రెడ్డి, నర్సింహారెడ్డి, రామచంద్రం, బొట్ల నర్సింగరావు, వంగాల మల్లారెడ్డి, జక్కుల వేణుమాధవ్, బడికె కృష్ణస్వామి, దుర్గేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.



# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## హోటళ్లలో అధికారుల తనిఖీలు

**- 26 సిలిండర్లు పట్టివేత**

*జనగామ టౌన్, జూలై 25 ప్రభాతవార్త :*



జనగామ జిల్లాకేంద్రంలోని పలు హోటళ్లలో గృహ అవసరాలకు ఉపయోగించే సిలెండర్లను ఉపయోగిస్తున్నారన్న సమాచారం మేరకు జిల్లా పౌరసరఫరాల అధికారి యం.రోజారాణి ఆధ్వర్యంలో గురువారం హోటళ్లను తనిఖీచేశారు. ఈసందర్భంగా నిర్వహించిన తనిఖీలలో పలు హోటళ్లనుంచి గృహ అవసరాల నిమిత్తం ఉపయోగించే 26సిలెండర్లను పట్టుకొని పట్టణంలోని శ్రీవీరభద్ర గ్యాస్ ఏజెన్సీ వారికి భద్రత నిమిత్తం ఉత్తర్వులు అందేవరకు తరలించినట్లు తెలిపారు. ఈసందర్భంగా డీసీఎస్ఓ రోజారాణి మాట్లాడుతూ గృహ అవసరాలకోసం ఉపయోగించే సిలెండర్లను హోటళ్లు, బిర్యానీహౌజ్, బిర్యానీ పాయింట్లు లాంటి వ్యాపార అవసరాలకు ఉపయోగించరాదని, అలా ఉపయోగించే వారిపై కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు డీటీఇ శ్రీనివాసు, జి.దేవా తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆదుకున్న కోడూరు శివకుమార్‌గౌడ్

*బచ్చన్నపేట, జూలై 25 ప్రభాతవార్త :*



గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరి గురువారం ఇంటికి చేరిన తమ్ములి శ్రీజను కోడూరు శివకుమార్ గౌడ్ పరామర్శించారు. ఈసందర్భంగా వైద్య ఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. అతనితోపాటు వంగపెల్లి అశోక్, చెవుల కుమారస్వామి, చెవుల ప్రశాంత్, బందెల రమేష్,గునిగంటి అశోక్ పాల్గొన్నారు. కాగా, విషయం తెలిసిన వెంటనే ఇంటికి చేరి ఆర్థికసాయం అందించినందుకు గాను శివకుమార్‌గౌడ్‌ను గ్రామస్థులు అభినందించారు.

## దాతల సహకారం వెలకట్టలేనిది

*బచ్చన్నపేట, జూలై 25 ప్రభాతవార్త :*

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు దాతల సహకారం వెలకట్టలేనిదని స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల బచ్చన్నపేట ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి అన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గొట్టె కనకయ్య సహకారంతో విద్యార్థిని విద్యార్థులకు ఉచిత నోట్‌పుస్తకాలు అందచేశారు. ఈసందర్భంగా కనకయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మాత్రమే సమాజంలో అన్నిరంగాల్లో పోటీపడే తత్వం ఎక్కువగా ఉంటుందని, తాను చదువుకున్న పాఠశాలకు మరింత సహకారం చేయడానికి తాను కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామచంద్రం, పృథ్వీరాజ్, నరసింహారెడ్డి, బాలరాజ్, యాదగిరి, లక్ష్మీ, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ పై అవగాహన సదస్సు

నర్సంపేట, జులై 25, ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) నర్సంపేటలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన అధ్యక్షతన కళాశాలలోని వృక్షశాస్త్రం మరియు జంతుశాస్త్రం ఆధ్వర్యంలో ప్రజాపిత బ్రమ్మకుమారి, నర్సంపేట వారు పర్యావరణ పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ మాట్లాడుతూ ప్రకృతి మనకు అందించిన వనరులను సంరక్షించే బాధ్యత మన అందరిపైనా ఉందని తెలిపారు. మానవ మనుగడకు ప్రకృతి అందించిన వివిధ వనరుల ఆదశ్యకత మరియు ప్రాధాన్యత వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మరియు ఐక్యూఏసి సమన్వయకర్త డాక్టర్ ఏ.శ్రీనాథ్ మాట్లాడుతూ జీవవైవిద్యం మరియు వాటి పరిరక్షణ విధానాన్ని విశదపరిచారు. వృక్షశాస్త్ర విభాగధిపతి యం.నరేందర్ వృక్ష సంపద ఆవశ్యకత మరియు వాటి వల్ల మానవాళికు



కలిగే ఉపయోగాలు తెలియజేశారు. జంతుశాస్త్రం విబాగాదిపతి డాక్టర్ జె.లకన్ సింగ్ నేలలో జీవించే వివిధ జీవజాతులు పర్యావరణానికి కల్గించే వివిధ ఉపయోగాలను తెలిపారు. ప్రజాహిత బ్రహ్మకుమారి నర్సంపేట హెడ్ సిస్టర్ స్నేహ కళాశాలలో ఈ కార్యక్రమాన్ని జరుపుకునేందుకు అనుమతి ఇచ్చిన కళాశాల ప్రిన్సిపాల్‌కి ధన్యవాదాలు తెలిపారు మరియు పర్యావరణంలోని వివిధ వనరులను కాపాడుకునే బాధ్యత విద్యార్థులపైన మరియు యువతపైన ఎక్కువగా ఉందని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ప్రకృతి పరిరక్షణ మన బాధ్యత అనే అంశంపైన వ్యాస రచన పోటీ నిర్వహించారు. పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులు జులై 28నాడు నిర్వహించే ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం నాడు బహుమతి ప్రధానం చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి సంస్థ నుండి బి.సదానందం ప్రభాకర్, అరుణ మరియు కళాశాల నుండి యల్.సత్యనారాయణ, డాక్టర్ బి.విష్ణుకుమార్, డాక్టర్ ఐ.శివనాగ శ్రీను, యం.సమ్మయ్య, డాక్టర్ జీ.ప్రసూన, డాక్టర్ టి సుమతి, పి త్యాగయ్య, డాక్టర్ బి.రమేష్, డాక్టర్ వి పూర్ణచందర్, ఆర్ కుమారస్వామి, బి.రమేష్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

చెన్నారావుపేట, జులై 25, ప్రభాతవార్త

పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సరోజ అన్నారు. గురువారం మండలంలోని ఎల్లాయిగూడెం గురిజాల గ్రామంలో వైద్య శిబిరాలు నిర్వహించి అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మందులు పంపిణి చేశారు. జ్వరంతో బాధపడుతున్న వారి నుంచి రక్తనమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా గ్రామాలలో వర్షాలు పడుతున్నందున వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నదని సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్, ఎంఎల్‌హెచ్‌పి సహజ, వైద్య సిబ్బంది శివాజీ, వెంకట్‌రెడ్డి, లింగమూర్తి, కవిత, రాజకుమారి, రజినీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వికాస తరంగిని సెంట్రల్ కమిటీ డ్రాయింగ్ వ్యాసరచన పోటీలు

నర్సంపేట, జులై 25, ప్రభాతవార్త

మదర్స్ ల్యాండ్ హైస్కూల్ విద్యార్థుల పోటీలు నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజకాచార్య త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి వారి ఆదేశాను సారం ఏర్పాటు చేసిన వికాస తరంగిని నర్సంపేట శాఖ ప్రజ్ఞ, సంస్కార విభాగ, పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో తరగతి గదిలో వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఇట్టి కారనక్రమంలో విద్యార్థి విద్యార్థులు 6,7,8,9,10 తరగతుల వారు పోటీల్లో పాల్గొన్నారు. వికాస తరంగిని ప్రజ్ఞ సంస్కార విభాగ్ బాద్యులు మెరుగుజు రేణుక, గొట్టెపర్తి త్రివేని, ఎర్రబోయిన రాజశేఖర్, అధ్యక్షులు శ్రీకృష్ణరావు, రంగనాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేణుక మాట్లాడుతూ వికాస తరంగిని ఆధ్యాత్మిక బావాలు చిన్న నాటి నుండే విద్యార్థి దశలో చదువుతో పాటు భక్తి భావం ఉండే విధంగా ఈ పోటీలు జరుగుతున్నాయని చెప్పారు. త్రివేణి మాట్లాడుతూ ఆన్లైన్ ఆఫ్‌లైన్‌లో జరిగే వ్యాసరచన, డ్రాయింగ్ వేస్తున్న విద్యార్థులను చూసి అభినందించారు. దేశ రక్షణకై సైనిక దళ ఆర్ట్ దృశ్యాలు, భారత మాత, దేశ చిత్రములు, సమరయోధులైన గాంధీ, అంబేద్కర్, భగత్‌సింగ్, సరిహద్దు దలాలు, త్రివర్ణ పతాకము లాంటి వారి ఏతిలో చాలా చక్కగా పెన్సిల్ కలర్స్ నింపుతూ పిల్లలు 6 నుంచి 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చివరగా ఆతిద్య హైస్కూల్ కరస్పాండెంట్ శ్రీపాశికంటి రమేష్ నవిత మాట్లాడుతూ విద్యార్థి దశలోనే దేశంపై ప్రేమ అభిమానం ఇండియన్ అనే అభ్యుదయ భావాలు కలిగే విధంగా వికాస తరంగిని సెంట్రల్ కమిటీ నిర్వహిస్తున్న ఇట్టి వేడుకలు ఉపయుక్తముగా ఉన్నాయని వికాస తరంగిని నిర్వాహకులను అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు శ్రీనివాస్, అజీజ్‌పాషా, బాలుకుమార్, మహేందర్, రూపావతి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణకు బడ్జెట్ కేటాయింపులో తీరని అన్యాయం చేసిన కేంద్రం

-గుంటి వీర ప్రకాష్

నర్సంపేట, జులై 25, ప్రభాతవార్త



పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఎన్డీఏ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గుంటి వీర ప్రకాష్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రం ఊసే లేదు అని అన్నారు. గత తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఎనిమిది లక్షల కోట్ల అప్పుల కుంపటిగా మార్చి అన్ని వ్యవస్థలను రవాణా, రెవెన్యూ, విద్య, వైద్యం నిర్వీర్యం చేసిందని ఆదుకోవలసిన సమయంలో కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపిందని అన్నారు. రాష్ట్రంలో నెలకొల్పవలసిన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం, గిరిజన యూనివర్శిటీ, టెక్స్టైల్ పార్క్, వరంగల్‌లో విమానశ్రయ నిర్మాణం వంటి అంశాల ఊసు ఎత్తకుండా తెలంగాణ ప్రజలను ఎన్డీఏ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు. రాజకీయలకు అతీతంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు కేంద్రంపై ఒత్తిడి చేసి తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించే విధంగా కృషి చేయాలని తెలంగాణ ప్రజల అభివృద్ధి సంక్షేమంమే లక్ష్యంగగా ముందుకు వెళ్లాలని కోరారు. పార్లమెంటు ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీతో రహస్య ఒప్పందం కుదుర్చుకొని బిజెపి ఎంపీల గెలుపుకు కారణమైందని గెలిచిన 8మంది బిజెపి ఎంపీలు తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## అడవిరంగాపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

దుగ్గొండి, జులై 25, ప్రభాతవార్త



మండలంలోని అడవి రంగాపురం గ్రామంలో ఉచత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. డాక్టర్ వనమాల 52మందికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు. ఆరుగురికి రక్తపూత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. మన ఇంట్టి చుట్టు ఉన్న గుంతలలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. వేడి పదార్థాలు తీసుకోవాలన్నారు. మన పరిసరాల్లో పలిగిన పెంకులు టైరు ముక్కలు, కొబ్బరి చిప్పలు, సీసీముక్కలు లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ చాణిక్య, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశా కార్యకర్త భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాలలో సిఇసి స్పాట్ కౌన్సిలింగ్

నర్సంపేట, జులై 25,ప్రభాతవార్త

వరంగల్ రీజియన్‌లోని నర్సంపేటలో సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కలశాశాలలో సిఇసి మొదటి సంవత్సరంలో మిగిలిన సీట్ల భర్తీ కోసం స్పాట్ కౌన్సిలింగ్ ఈనెల 27వ తేదీన మడికొండ బాయ్స్(వర్ధన్నపేట) కళాశాల నందు నిర్వహించబడునని నర్సంపేట సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ కే.వి.చలపతి తెలిపారు. అడ్మిషన్ కోరు వారు మడికొండలో ఉన్న వర్ధన్నపేట కళాశాలలో ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు రిజిస్ట్రేషన్ చేయించుకొనవలిసి ఉంటుందని పేర్కొన్నారు. వారికి మధ్యాహ్నం 2గంటల నుంచి మెరిట్ ఆధారంగా సీట్ల కేటాయింపు జరుగుతుందన్నారు. అడ్మిషన్‌లు పూర్తిగగా మెరిట్ ప్రాతిపదికన, రిజర్వేషన్‌లకు లోబడి జరుపబడునన్నారు. విద్యార్థులు వారి వెంట ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు జిరాక్స్ సెట్స్ తీసుకు రావలసిందిగా కోరారు.

## 8వ వార్డుకు సీసీ రోడ్డు వేయించాలి

నర్సంపేట,జులై 25, ప్రభాతవార్త



నర్సంపేట నియోజకవర్గంలోని నెక్కొండ రోడ్డు గల 8వ వార్డులోని బాలాజీనగర్ ప్రాంత ప్రజలకు గల మట్టిరోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మరియు చుట్టూప్రక్కనున్న పొలాలకు వెళ్లే వీల్స్ ట్రాక్టర్స్ వలన రోడ్డు మొత్తం గుంతలుగా ఏర్పడి బురదతో నడవడానికి కూడా చాలా ఇబ్బంది పడుతున్నారు. బాలాజీనగర్ అనేది పొలాల మధ్యలో ఉండి సరైన రోడ్డు మరియు వీధి లైట్స్ లేకపోవడం వలన ఆ ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందిపడుతున్నారు. కావున 8వ వార్డు కౌన్సిలర్ మరియు మున్సిపల్ చైర్మన్ చొరవ తీసుకొని మా యొక్క కాలనీకి సరైన రోడ్డు, వీధి లైట్స్ మరియు మిషన్ భగిరథ నల్లాలు వేయగలరని ఆ ప్రాంత ప్రజలు చలమల్ల బాబురెడ్డి, అడుప బాలకృష్ణ, కోయ్యడ చంద్రమోహన్, గుర్రం సుగుణ, అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్ తగ్గింపుతో విద్యాభివృద్ధి ఎలా సాధ్యం

నర్సంపేట, జులై 25, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం గత బడ్జెట్ కంటే ఈ బడ్జెట్‌లో విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపులలో తీవ్ర అన్యాయం చేసిందని ఈ బడ్జెట్ కేటాయింపుతో విద్యారంగం ఎలా అభివృద్ధి అవుతుందో ప్రభుత్వం ఎప్పాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్(యూఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర సాయ కార్యద్శి మొగిళిచర్ల సందీప్ ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం మొగిళిచర్ల సందీప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత పాలకులు అవలంభించిన విధంగా అవలంభిస్తుందని మొత్తం బడ్జెట్ విదాయరంగానికి కేవలం 7.3 శాతం నిధులు కేటాయిచండంతో ఏ రకంగా అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రశ్నించారు. కొఠారి కమిషన్ ప్రకారం రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించాలని కమీషన్ చెప్పినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం కేవలం పథకం శాతం కేటాయించి చేతులు దులుపుకోవడం సిగ్గుచేటు అన్నారు. మన ఊరు మనబడి పథకంతో పాఠశాలలకు అభివృద్ధి చేస్తామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం ఈ బడ్జెట్ ఏ విధంగా సరిపోతుందన్నారు. యూనివర్సిటీల అభివృద్ధికి, స్కిల్స్ డెవలప్మెంట్ యూనివర్సిటీ, గురుకులాలు సంక్షేమ హాస్టల్లో పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ సమస్యను ఎలా పరిష్కరిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బడ్జెట్ కేటాయింపు లేకుండా విద్యారంగ అభివృద్ధి అనడం అవివేకమని అన్నారు. గత బడ్జెట్లో 21,389 కోట్లు కేటాయిస్తే ఈ బడ్జెట్లో 21,292 కోట్లు కేటాయించడం సిగ్గుచేటన్నారు.

# ఆదిపత్య ధోరణితో వ్యవహరిస్తున్న సింగరేణి అధికారులు

*భూపాలపల్లి, జూలై25, ప్రభాతవార్త*

ఆదిపత్య ధోరణితో సింగరేణి అధికారులు వ్యవహరిస్తున్నారని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అద్యక్షులు కామెర గట్టయ్య ఆరోపించారు. భూపాలపల్లి పట్టణంలోని బాతాల రాజు భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి 7 మాసాలు గడుస్తున్నా ఇప్పటికి సింగరేణిలో గుర్తింపు పోందిన కార్మిక సంఘాలకు గుర్తింపు పత్రం రాకపోవటంలో అంతరాయం ఏర్పడిందని అన్నారు. ఈ విషయంలో గెలుపొందిన సంఘాలు ఎందుకు ప్రశ్నించటం లేదని అన్నారు. సింగరేణిలో అధికారులు కార్మికులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ ప్రశ్నించే గొంతులను నొక్కివేస్తున్నారని అన్నారు. సమస్యల విషయంలో గని స్థాయి అధికారులకు



చెప్పుకుందామంటే వారు స్పందించటం లేదని, గని స్థాయిలో కార్మికులకు ఏమి చేయటం లేదని, ఏ సమస్య ఉన్నా జీఎం స్థాయిలో మాట్లాడుకోవాలని అంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఇట్టి విషయంలో జీఎం స్థాయి అధికారులకు చెప్పుకునేందుకు వెళితే కార్మికులను గేటు కాడికి కూడా రానివ్వటం లేదని ఆరోపించారు. సింగరేణి సంస్థలో ఒకే కుటుంబం, ఒకే లక్ష్యం, ఒకే గమ్యం అంటూ పెద్ద అక్షరాలతో రాస్తూ కేవలం ఈ స్లోగన్స్ గుర్తింపు, ప్రాతినిద్య సంఘాలకు మాత్రమే వర్తిస్తున్నాయని అన్నారు. కొన్ని సందర్భాల్లో సింగరేణి సీఎండీ సైతం కార్మికుల సమస్యల విషయంలో కార్మిక సంఘాల నాయకులు అభిప్రాయాలను కూడా తీసుకుంటుండగా అలాంటిది జీఎం స్థాయి అధికారులు మాత్రం పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో నాయకులు మిట్టపల్లి కుమారస్వామి, నీరటి రాజన్న, దాసరి జనార్ధన్, కాసర్ల ప్రసాద్‌రెడ్డి, నామాల శ్రీనివాస్, రాళ్లబండి బాబు, లింగన్న, వేరంటి శ్రీధర్, జయశంకర్, మదుకర్, విజయ్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

## బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచెయ్యి చూపిన కేంద్రం

*భూపాలపల్లి, జూలై25, ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రంకు ఎటువంటి కేటాయింపులు జరుపకుండా మొండిచేయి చూపిందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆరోపించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్ సాక్షిగా ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రంకు ఎటువంటి కేటాయింపులు జరపకుండా అన్యాయం చేసిందని విమర్శించారు. పార్లమెంట్‌లో బడ్జెట్ సందర్భంగా కనీసం తెలంగాణ రాష్ట్రం పేరును సైతం ప్రస్తావించలేదని, విభజన చట్టంలోని అంశాలను ప్రస్తావిస్తూ ఆంద్రప్రదేశ్‌కు మాత్రం ప్రాజెక్టు నిర్మాణంకు భారీగా నిధులను కేటాయించి తెలంగాణకు మాత్రం ఎటువంటి నిధులను కేటాయించక పోవటం వివక్ష చూపారని అన్నారు.

## ఉద్యాన పంటల వివరాలు నమోదు చేసుకోవాలి

*భూపాలపల్లి, జూలై25, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన రైతులు ఉద్యాన పంటల వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి డి సంజీవరావు గురువారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు. జిల్లా అంతట సాగైన పంటల వివరాలను సర్వే నెంబర్ వారిగా వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారుల ద్వారా సేకరించటం జరుగుతుందని అన్నారు. గత సంవత్సరం వానాకాలంలో జిల్లాలో 919.14 ఎకరాల్లో పండ్ల తోటలు, 145 ఎకరాల్లో కూరగాయాల సాగు, 550 ఎకరాల్లో ఆగ్రో ఫారెస్ట్ పంటలు, 41 ఎకరాల్లో మల్బరీ, 3 ఎకరాల్లో పూలతోటలు, 24533 ఎకరాల్లో సుగంధ ద్రవ్య పంటలు, 3394 ఎకరాల్లో ఆయిల్‌ఫాం తోటలు మొత్తం 29585.14 ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగులో ఉన్నాయన్నారు. జిల్లాలో ఉద్యాన పంటలు పండించే రైతులు తప్పని సరిగా పంటల వివరాలను నమోదు చేసుకోవాలని, వివిధ పథకాలకు సంబందిత రాయితీలను నిర్ణయించటానికి, అకాల వర్షంతో నష్టం జరిగితే నష్టపరిహారం అంచనా వేసేందుకు వివరాలను అందజేయాలని సంజీవరావు సూచించారు.

## కేటికే 5వ గనిలో మొక్కలు నాటిన అధికారులు

*భూపాలపల్లి, జూలై25, ప్రభాతవార్త*



కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ, డిజిఎంఎస్, భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హాభీభ్‌హుస్సేన్ ఆదేశాల మేరకు గురువారం కేటికే 5వ గని ఆవరణలో గని మేనేజర్ జాకీర్‌హుస్సేన్ ఆద్వర్యంలో మొక్కలను నాటం జరిగింది. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సింగరేణి అధికారులు, ఉద్యోగులు మొక్కలను నాటారు. మొక్కలను నేడు మనం సంరక్షిస్తే మనల్ని రాబోయే రోజులలో తరాలకు మొక్కలు చెట్లుగా మారి సంరక్షిస్తాయని అన్నారు. రక్షణ అధికారి చంద్రశేఖర్‌రావు, గని పర్యావరణ అధికారి రమేష్, సంక్షేమ అధికారి సందీప్, యూనియన్ నాయకులు దోర్నాల తిరుపతి, గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ రంగాల ప్రాధాన్యతను గుర్తించి బడ్జెట్‌ను ఖర్చు చేయాలి

*భూపాలపల్లి, జూలై25, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ రంగాలకు ప్రాధాన్యత ఇచ్చి కేటాయించిన బడ్జెట్‌ను పూర్తి స్థాయిలో ఖర్చు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయం, దళిత, గిరిజన, విద్యా, వైద్య రంగాలకు కేటాయింపుల పట్ల స్వాగతిస్తూ గత 10 సంవత్సరాల్లో కేటాయించినా పూర్తిగా ఖర్చు చేయలేదని, దళిత, గిరిజన ఉప ప్రణాళికలో 60 శాతంకు మించి ఖర్చు చేయనందున ఆ వర్గాలు దారిద్ర్యరేఖలో ఉన్నారని , ఈ బడ్జెట్‌లో కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో ఖర్చు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు సాగుతున్నాయని, ప్రస్తుత బడ్జెట్‌లో ఇండ్ల నిర్మాణంకు బీసీలకు రూ. 5లక్షలు, దళితులకు రూ. 6లక్షలు ఇస్తామని, నియోజక వర్గంకు 3500 ఇండ్లు కేటాయిస్తామని ప్రకటించారన్నారు. అర్హత కలిగిన వారందరికి ఇండ్ల స్థలాలను కేటాయించాలని, ఇండ్ల నిర్మాణంకు కనీసం రూ. 10 లక్షలను కేటాయించాలని బందు సాయిలు కోరారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలి

*భూపాలపల్లి, జూలై25, ప్రభాతవార్త*

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతో పాటు సంరక్షణకు కృషి చేయాలని భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ సయ్యద్ హాభీభ్‌హుస్సేన్ అన్నారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వనమహోత్సవం కార్యక్రమం భూపాలపల్లి ఏరియాలోని కేటికే 6వ గని ఆవరణలో గురువారం చేపట్టారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా జీఎం హాజరై మొక్కలను నాటారు. అనంతరం జీఎం మాట్లాడుతూ పచ్చదనంను పెంచి వాతావరణ కాలుష్యంను తగ్గించుటకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, ఇందులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. ఎస్ఓటుజిఎం వెంకట్రామిరెడ్డి, ఏజంట్ రాజశేఖర్, గని మేనేజ్ రామ్ భరోస్ మహతా, డిజిఎం పర్సనల్ అజ్మీర తుకారాం, ఎన్విరాన్‌మెంట్ అధికారి పోషమల్లు, ఫైనాన్స్ మేనేజర్ సీజే సురేఖ, డివైపీఎం క్రాంతి కుమార్, ఫారెస్ట్ అధికారి మాధవరావు, గుర్తింపు, ప్రాతినిద్య సంఘాల నాయకులు మోటపలుకుల రమేష్, జోగ బుచ్చయ్య పాల్గొన్నారు.




## మహాత్మ జ్యోతిరావు పూలే ఆశ్రమ పాఠశాలలో 'నేలపైనే' చదువులు...!

**-పాఠశాలకు నిర్మించని ప్రహారీ గోడ, క్రీడా మైదానం**

**-మట్టిలోనే వంట చేస్తున్న భోజన నిర్వాహకులు**

**-విద్యార్థులకు వసతులు కల్పించాలని ధర్మసమాజ్ పార్టీ డిమాండ్**



*గణపురం, జూలై 25, ప్రభాతవార్త*

మండలంలోని గాంధీ నగర్ మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలకు సమస్యలకు నిలయంగా మారింది. పాఠశాల ఏర్పడి రెండు సంవత్సరాలు అయినప్పటికి కనీసం విద్యార్థులు కూర్చోవడానికి బెంచిల సౌకర్యం కూడా లేకపోయింది. పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని ధర్మసమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొగిలి జితేందర్, ప్రధాన కార్యదర్శి కండే రవి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విద్యార్థులకు నాణ్యమైన విద్య భోజనం అందుతుందా అని విద్యార్థులన ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. భోజనశాల వసతి గదులను పరిశీలించి పిల్లలకు కూర్చోవడానికి కావలసిన బెంచీలు లేక కిందనే కూర్చుంటున్నారని త్వరితగతిన ప్రభుత్వం వెంటనే చేయాలని కోరారు. హస్టల్లో నెలకొన్న సమస్యలపై మాట్లాడుతూ హాస్టల్ భవనం చుట్టూ ప్రహారీ గోడ క్రీడస్థలం లేక విద్యార్థినులు ఇబ్బంది పడుతున్నారన్నారు. అణుగారిన వర్గాలైన బీసి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ విద్యాలయాలు శిధిలావస్థలో కెళ్లిన పట్టింపులేదని అన్నారు. ప్రభుత్వం విద్యను పరోక్షంగా నిర్వీర్యం చేసే కుట్ర ఏండ్లుగా జరుగుతందని అదేవిధంగా విద్యాక, వైద్యం ఉపాధి భూమి ఇల్లు ఉచితంగా పేదలందరికి కల్పించాలని రాజ్యాంగం చెబుతుంది. తెలంగాణలోని 12560 గ్రామాల్లో ప్రభుత్వ బడులను, గురుకులాలను కార్పొరేట్ స్థాయిలో నిర్మించాలని నాణ్యమైన విద్యను,బోదన సిబ్బందిని కార్పొరేట్ స్థాయిలో అన్ని అంగులను డిజిటల్ విజ్ఞానం అందించాలని ఇప్పటికైనా వీలైనంత తొందరగా ప్రభుత్వం స్పందించి తగిన వసతులను ఏర్పాటు చేయాలని ధర్మసమాజ్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మండల ప్రధాన కార్యదర్శి కండె సదయ్య గాంధీనగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఇంజపెల్లి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సు

మహబూబాబాద్,జూలై25,(ప్రభాతవార్త)

వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని మున్సిపాలిటి కార్యాలయంలో 36వార్డుల రిసోర్స్ పర్సన్‌కు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మెప్మా డిఎంసి విజయ, ఆరోగ్య విస్తరణ అధికారి వోబిలిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ వర్షాకాలంలో దోమల వలన, ఈగల వలన వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, మెదడువాపు, బోదకాలు, వాంతులు, విరోచనాలపై పూర్తి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ మీ ప్రాంతాలలో వారానికి



రెండు రోజులు డ్రైడే చేయాలని సూచించారు. ఆశా వర్కర్లు, సిస్టర్లు, వార్డు కౌన్సిలర్‌లతో కోఆర్డినేషన్ చేసుకొని ప్రజలకు కాలానుగుణంగా వచ్చే వ్యాధుల గురించి అవగాహన పరుచాలన్నారు. తమతమ ఇండ్ల పరిసరాల్లో చెత్తచెదారం లేకుండా, నీటి గుంటలు లేకుండా చూసుకోవాలన్నారు. నీటి నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు అధికారులకు నివేదిక ఇస్తూ కోవిడ్ సమయంలో చేసిన విధంగా ఇప్పుడు కూడా అలాగే విధులు నిర్వర్తించా లన్నారు. ఇప్పటి వరకు మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో మూడు డెంగ్యూ కేసులు, ఒక మలేరియా కేసు నమోదైయ్యాయని వారందరు ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ రిసోర్స్ పర్సన్‌లు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా కాచిన వారిపై కఠిన చర్యలు

-డిఎస్పి తిరుపతిరావు

మహబూబాబాద్,జూలై25,(ప్రభాతవార్త)



గుడుంబా కాచినా విక్రయించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పి తిరుపతిరావు అన్నారు. గురువారం జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు మండలంలోని పలు గ్రామాలు, తండాల్లో గుడుంబా స్థావరాలపై విస్తృతంగా దాడులు నిర్వహించారు. 20లీటర్ల సారాయిని సీజ్ చేయడం జరిగిందని, 110కేజిల నల్లబెల్లం స్వాదీనం చేసుకొని 200లీటర్ల బెల్లంపానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు. గుడుంబా విక్రయానికి పాల్పడిన ఇద్దరిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. గుడుంబా రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని అన్నారు. గ్రామాల్లో గుడుంబాను అరికట్టేందుకు ప్రతిఒక్కరు సహకరించాలన్నారు. ఈ దాడుల్లో రూరల్ సిఐ సర్వయ్య, ఎస్సై దీపిక, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడమే పిఆర్టీయు ధ్యేయం



మరిపెడ,జూలై25,(ప్రభాతవార్త)

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడమే పిఆర్టీయు ధ్యేయమని సంఘం మండల అధ్యక్షుడు కీసర రమేష్‌రెడ్డి అన్నారు. పిఆర్టీయు సభ్యత్వ వారోత్సవాలను పురస్కరించుకొని సభ్యత్వ నమోదును గురువారం మండలంలోని మరిపెడ, గుండెపూడి, తానంచర్ల ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పదోన్నతుల కోసం భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల పదోన్నతుల కోసం బదిలీల నిర్వహణ సానుకూలంగా జరుగడానికి పిఆర్టీయు అవిశ్రాంతంగా కృషిచేసిందన్నారు. సంఘం మండల ప్రధాన కార్యదర్శి లింగాల మహేష్‌గౌడ్, యాకయ్య, వెంకన్న, గుర్రం వెంకన్న, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం తహశీల్దారు బదిలీ

బయ్యారం,జూలై25,(ప్రభాతవార్త)

మండల రెవెన్యూ అధికారి తహశీల్దారు సయ్యద్ సాదియా సుల్తానా బదిలీపై ఖమ్మం వెళ్లినట్లు డిటి రవికుమార్ తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం మండల తహశీల్దారుగా డిప్యూటి తహశీల్దార్‌కి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.

## పురుషాధిక్య ఆదిపత్య భావజాలాన్ని వ్యతిరేకిద్దాం

బయ్యారం,జూలై25,(ప్రభాతవార్త)



పురుషాధిక్య ఆదిపత్య భావజాలాన్ని వ్యతిరేకించి స్త్రీ,పురుష సమానత్వంకై పోరాడుదామని పిఓడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మంగా పిలుపునిచ్చారు. గురువారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అర్ధరాత్రి ఆడవాళ్లు స్వేచ్ఛగా నడిరోడ్డుపై నడిచినప్పుడే స్వాతంత్ర్యం వచ్చినట్లు అని మహానుభావులు అన్నారని గుర్తుచేశారు. నేడు పట్టపగలు మహిళలు రోడ్డుపై తిరిగే స్వేచ్ఛ లేదన్నారు. మహిళల కోసం అనేక చట్టాలు తీసుకొచ్చామని చెబుతున్న పాలకులు అట్టి చట్టాలకు తూట్లుపొడుస్తూ హత్యచారాలు చేసిన వారిని జైలు నుండి విడిపించుకొని ఊరేగిస్తున్న స్థితి మనదేశంలో కొనసాగుతుందని ధ్వజమెత్తారు. ప్రశ్నించే వారిని నిర్బంధిస్తున్నారని ఇలాంటి విధానాలకు వ్యతిరేకంగా మహిళలు సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సభలో తిరుపతక్క, సామ రజిత, సోమక్క, దర్గక్క, పద్మ, కవిత, రజిత, కనకమ్మ, ఉపేంద్ర, లక్ష్మి, సుజాత, నీరజ, సుగుణ, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## స్పష్టతలేని అంకెల గారడీ రాష్ట్రబడ్జెట్

గార్ల, జూలై25 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ స్పష్టత లేని అబద్దాల హామీలకు నిదర్శనంగా ఉందని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు గుండెబోయిన నాగమణి అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగ జీతాలు, రాష్ట్రఅప్పులకు చెల్లిస్తున్న వడ్డీలు, తదితర ఖర్చులు రాష్ట్రబడ్జెట్ నుండి రాష్ట్ర రెవిన్యూ వ్యయాన్ని తీసివేస్తే వేలకోట్ల మిగులుబాటు ఉంటుందని ఎస్సీ, ఎస్టి, బిసి నూతన సంక్షేమ పథకాలను, నిరుద్యోగభృతి, తదితర ఎన్నో పథకాలను అమలుకు సాధ్యమవుతాయని సూచించారు. నిధుల కేటాయింపు పేపర్లలో ఉంటాయని అమలుకు మాత్రం నిధులుండవని విమర్శించారు. గతప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దారిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉందని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఇచ్చిన హామీలపైన ఏమాత్రం చిత్తశుద్ది అని సూచిస్తుందని విమర్శించారు.

## లాభసాటి పంటల సాగుపై దృష్టి సారించాలి

గార్ల, జూలై25 (ప్రభాతవార్త)

లాభసాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించి ఆర్థికాభివృద్ధి సాధించాలని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు రైతులకు సూచించారు. మండల పరిధి పెద్దకిష్టాపురంలో రైతు భావ్‌సింగ్ సాగుచేసిన ఆయిల్‌ఫాం పంటను క్షేత్రసాయిలో పరిశీలించి పలుసూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఆయిల్‌ఫాం పంటల సాగుపై ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోని ఆర్థికాభివృద్ది సాధించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో ఆయిల్‌ఫాం పంటల ద్వారా రైతులకు 25నుండి 30సంవత్సరాల వరకు స్థిరమైన ఆదాయం అభిస్తుందని, అంతరపంటల సాగు ద్వారా భూసారం పొంపొందించడంతో పాటు అధిక ఆదాయం అర్జించవచ్చని సూచించారు. ఆయిల్‌ఫాం పంటల సాగుచేయగోరు రైతులు వ్యసాయ, ఉద్యాన అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల విస్తరణ అధికారి రాజశేఖర్, ఆయన వెంట ఉన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై25,(ప్రభాతవార్త)



అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాన విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని అని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వినింగ్ కమిటీ సభ్యులు గుగులోతు సూర్యప్రకాష్, సింహాద్రిలు డిమాండ్ చేశారు. గురువారం వారు మాట్లాడుతూ తెలంగాణ విద్యారంగానికి అటు కేంద్రం మొండిచేయి చూపించిందని అన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లోనైనా విద్యా రంగానికి న్యాయం చేయాలని 30శాతం బడ్జెట్ కేటాయించాలన్నారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న 8వేల కోట్ల స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని, జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్నారు. కురవిలో జరుగుతున్న తరగతులకు వివిధ మండలాల ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. సంఘం జిల్లా నాయకులు భూక్య రాజేష్, అరుణ్, పవన్, విజయ్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి

మరిపెడ,జూలై25,(ప్రభాతవార్త)



కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి బిజెపి ప్రభుత్వం మొండిచేయి చూపించిందని సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ అన్నారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలో ఏర్పాటు చేసిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బిజెపి యేతర రాష్ట్రాలపై వివక్ష చూపిందన్నారు. తక్షణమే రాష్ట్రంలోని బిజెపి ఎంపి, ఎమ్మెల్యే, కేంద్ర మంత్రులు రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. మోడి నియంతృత్వ విధానాలతో భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలతో కేంద్రప్రభుత్వం మెడలు వంచి రాష్ట్రాల హక్కులను కాపాడడంలో సిపిఐ ప్రజా పోరాటాలకు సిద్దమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రషీద్, యాకన్న, అంజి, నారాయణ, లింగన్న, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం మండలంలో మెడికల్ క్యాంపులు

బయ్యారం,జూలై25,(ప్రభాతవార్త)



సీజనల్ వ్యాదులు ప్రబలుతున్న తరుణంలో మండలంలోని బయ్యారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించారు. నారాయణపురం, రామచంద్రాపురం, పెంకుతండా గ్రామాల్లో వైద్యశిభిరం నిర్వహించి 80మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 26మంది జ్వర బాధితుల నుండి రక్తనమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించారు.ఈ శిభిరాల్లో ఏంఎల్‌హెచ్‌పిలు పవన్‌కుమార్, కావేరి, అర్జిత్, ఏఎన్ఎంలు ఉపేంద్ర, బుజ్జి, భాగ్యలక్ష్మి, సుజాత, సూపర్‌వైజర్ భారతి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# రాబోవు ఎన్నికలకు పార్టీని బలోపేతం చెద్దాం : బిజేపి

నెల్లికుదురు,జూలై 25, ప్రభాతవార్త



రాబోవు స్దానిక సంస్దల ఎన్నికల్లో అధిక స్దానాలు గెలుపే లక్ష్యంగా ప్రజాక్షేత్రంలో మందుకు సాగాలని బిజేపి జిల్లా అధికార ప్రతినిధి ఇంది భారతి అన్నారు.గురువారం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు భాను ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రజా సంక్షేమం కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రజలు ఆమోదిస్తున్నారన్నారు.గత ఎంపి ఎన్నికల్లో 8స్దానాలతో బిజెపి పార్టీని ప్రజలు గెలిపించడమే అందుకు నిదర్శనమన్నారు.ఎంపి స్దానాల గెలిపించిన ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు.అనంతరం మండల పార్టీ ఆధ్వర్యంలో మండలానికి విచ్చేసిన బిజేపి జిల్లా అధికార ప్రతినిధి ఇంది భారతి,బిజేవైఎం మండల నూతన అధ్యక్షులు సురేష్, శివసాయిలను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వెల్కొచి నాగయ్యశాస్త్రి,పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## శాంతి భద్రతల్లో మండలాన్ని ముందుంచండి : మాజీ ఎంపిపి

నెల్లికుదురు, జూలై 25, ప్రభాతవార్త



శాంతి భద్రతల్లో మండలాన్ని జిల్లాలో ముందుంచాలని మాజీ ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు ఇటీవల మండలానికి నూతన ఎస్సైగా బాద్యతలు స్వీకరించిన చిర్ర రమేష్‌బాబును కోరినట్లు తెలిపారు.స్దానిక పోలీస్‌స్టేషన్లో రమేష్‌బాబు ఎస్సైగా బాద్యతలు స్వీకరించిన క్రమంలో మర్యాధ పూర్వకంగా మాజీ ఎంపిపి దంపతులు కలిసి పుష్పగుచ్చాన్ని అందచేసి శాలువాతో సన్మానించి,శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మండలంలోని సాధరణ పరిస్దితులు, చట్టపరంగా చేపట్టాల్సిన విషయాలతో పాటు మండలానికి సంబందించిన పలు విషయాలపై వివరిస్తూ,మండలాన్ని శాంతి భద్రతల్లో జిల్లాలో ఆదర్శవంతమైన మండలంగా తీర్చిదిద్దాలని సూచించినట్లు తెలిపారు.

## గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలి

నర్సింహులపేట,జూలై 25, ప్రభాతవార్త



ప్రతి రోజు పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పర్యవేక్షిస్తు సమస్యలను గుర్తించి పరిష్కరించాలని ఈఓపిఆర్‌డి కిన్నెర యాకయ్య అన్నారు.గురువారంమండల కేంద్రంలో మాట్లాడుతూ...ప్రస్తుతం వర్షాకాలం సీజన్ ఐనందున గ్రామాల్లో నీటినిల్వ కుంటలు ఉండకుండా చూడాలని,నీళ్ళద్వార దోమలు వ్యాప్తి చెందకుండా నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

తొర్రూరు,జులై 25,ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేశారని కిసాన్ కాంగ్రెస్ మహబూబాబాద్ జిలా్ల ఉపాధ్యక్షుడు కందాడి అశోక్ రెడ్డి ఆరోపించారు.గురువారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి అపేక హామీలు ఇవ్వడం జరిగిందని,తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ తరపున 8 మంది ఎంపీలు,8 మంది ఎమ్మెల్యేలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ బడ్జెల్లో తెంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసినప్పటికీ బిజెపి నాయకులు బడ్జెట్‌పై మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు.విభజన సమయంలో ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చలేదన్నారు.మొదటి నుండి తెలంగాణ పట్ల ప్రధాని నరేంద్ర మోడీ సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాడని అన్నారు.ప్రధాని మోడీ ఏపీ,బీహార్ సీఎంలకు భయపడి అధిక నిధులు కేటాయించి తెలంగాణకు బడ్జెట్ కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని,రైల్వే కోచ్ ఫ్యాక్టరీ,బయ్యారం ఉక్కు పరిశ్రమకు, ములుగులో గిరిజన యూనివర్సిటీకి నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు .వ్యవసారంగానికి, విద్యారంగానికి,పరిశ్రయమలకు,ఇతర వాటికి అధిక నిధులు కేటాయంచకపోవడం దారుణమన్నారు.తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిన పార్లమెంట్ లో మాట్లాడని బిజెపి పార్టీకి ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపి ప్రభుత్వంపై అన్ని రాజకీయ పార్టీలు పోరాటాలు చేయాలని కోరారు.

## పదోన్నతుల సాధన కోసం టిఎస్‌యుటిఎఫ్ కృషి

తొర్రూరు,జులై 25,ప్రభాతవార్త



వ్యక్తిగతంగా నష్టపోయిన ఉపాధ్యాయుల అప్పీల్స్‌ను సానుకూలంగా పరిష్కరించుకునేందుకు టీఎస్ యుటిఎఫ్ కృషి చేస్తుందని జిల్లా కోశాధికారి నాగ మల్లయ్య అన్నారు.బుధవారం డివిజన్ కేంద్రంలోని జయంతి కాలనీ,మండలంలోని వెలికట్ట అరిపిరాల,మాటేడు హైస్కూలను సందర్శించి సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వీసు నిబంధనల జీవోలను సవరించి బిఈడితో నియా మకమైన ఎస్ జిటిలకు పిఎస్ హెచ్ఎం పదోన్నతులు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సహకారంతో టెట్ వివాదం పరిష్కరించుకొని పదోన్నతులు బదిలీలకు అనుమతి సాధించుకొని ప్రభుత్వ దృఢ సంకల్పంతో న్యాయవివాదాలను అధిగమించి పదోన్నతులు బదిలీలు సాధించుకున్నామన్నారు.జీవో 11 12లను సవరించి పిఎస్‌హెచ్ఎం లకు సదోన్నతులు కల్పించాలని అందుకోసం సంఘం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కే.బిక్షపతి,ప్రధాన కార్యదర్శి డి.యాకు,జి.రంజిత్ కుమార్ లు తదితరులు పాల్గొన్నారు.

## హామీలను వెంటనే అమలు చేయాలి

తొర్రూరు,జులై 25,ప్రభాతవార్త



కల్లుబొల్లి మాటలు చెప్పి 6 గ్యారెంటిల పేరుతో అధికార పీఠమెక్కిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వరరావు అన్నారు.గురువారం పట్టణ కేంద్రంలోని స్థానిక చాంబర్‌ఆఫ్ కామర్స్ భవనంలో అర్బన్ అధ్యక్షుడు అలిసేరి రవిబాబు అధ్యక్షతన తొర్రూరు మండల,అర్బన్ స్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా హాజరైన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.అదే విధంగా ప్రజాసమస్యలపై గళమెత్తి పోరాడాలన్నారు.కాంగ్రెస్ పార్టీ పాలనను గాలికొదిలేసి ముఖ్యమంత్రి తన సీటు కాపాడుకోవడానికి ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని విమర్శించారు.వర్షాకాలం ఆరంభమై 2 నెలలు పూర్తి కావొస్తున్న రైతుబంధు ఇవ్వకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని కావున వెంటనే ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ధరణి పేరుతో చాలా మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని అధికారంలోకి రాగానే ధరణిని ఎత్తివేస్తామని చెప్పిన కాంగ్రెస్ ఇంతవరకు ఆదిశగా అడుగులు వేయ్యలేదన్నారు. మండలంలోని వివిధ గ్రామాలల్లో డివిజన్ కేంద్రంలో ప్రభుత్వం నిర్మించి నిరుపయోగంగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను లబ్ధిదారులను ఎంపిక చేసి ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరారు.మండలంలోని గుర్తూరు గ్రామంలో ఆకేరు వాగు కరకట్ట నిర్మాణానికి గత ప్రభుత్వం మొక్కుబడిగా శంకుస్థాపన చేసి వదిలివేయ్యడం జరిగిందని వెంటనే నిర్మాణ పనులు చేపట్టి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజల పక్షాణ సమస్యలపై పోరాటం చేయడానికి బిజెపి పార్టీ ముందు వరుసలో ఉంటుందని అన్నారు. తొర్రూరు మండల అధ్యక్షుడు కస్తూరి పూలేందర్, కౌన్సిలర్ కొలుపుల శంకర్,ప్రధాన కార్యదర్శి కొండ యాకన్న, నాయకులు వెంకటేశ్వర్లు,కిన్నెర యాదగిరి, సోమశేఖర్, రవితేజ, భాస్కర్, అశోక్,రవి,వెంకటేశ్,బషీర్,ఇసాక్,రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక లోపంతో ఐఓబి బ్యాంక్‌లో రుణమాఫీ కాలేదా..?

ఇనుగుర్తి,జూలై 25, ప్రభాతవార్త



రాష్ట్రమంతటా రైతులకు రుణమాఫీ జరిగి సంబురాలు జరుపుకుంటుంటే ఐఓబి బ్యాంక్‌లో మాత్రం రుణతీసుకున్న రైతులు సంబురాలకు దూరంగా ఉన్నారు.వివరాల్లోకి వెళితే...ఐఓబి బ్యాంక్ మేనేజర్ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం....మండల కేంద్రంలోని ఐఓబి బ్యాంక్‌లో మెత్తం 18వందల మంది రైతులు రుణాలు తీసుకోగా,అందులో 1లక్షలోపు రుణాలు ఉన్న రైతులు 450మందిని ప్రభుత్వం గుర్తించింది.కాగ గుర్తించిన రైతులకు రూ.2కోట్ల 32లక్షలు అవసరం ఉంటాయని,మా బ్యాంక్‌లోని కిసాన్ క్రెడిట్ అకౌంట్లో 15నెంబర్లు ఉంటాయని,మొదటగా 0తో ప్రారంభమౌతాయని,అందులో 0ను వదిలేసి 14నెంబర్లతో కూడిన నెంబర్ డిస్ప్లే అవుతుందన్నారు.సాంకేతిక కారణాలతో అలా ఒక్క నెంబర్ తప్పుతో రాష్ట్రంలోని ఐఓబి బ్యాంక్‌లో రుణమాఫీ కాకుండా ఆగిపోయాయని,ఈ తప్పిదాన్ని గుర్తించి ప్రభుత్వానికి 2,3 రోజుల్లో మరల సమాచారాన్ని అందించి రైతులకు రుణమాఫీ అయ్యేందుకు కృషిచేస్తామని తెలిపారు.

## ఆర్‌ఎంపి వైద్యుల మండల అధ్యక్షులుగా జహూర్‌పాష

నెల్లికుదురు, జూలై 25,ప్రభాతవార్త



అర్‌ఎంపి వైద్యుల సంఘం మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన ఎస్‌కె జహూర్‌పాషను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు అర్‌ఎంపి వైద్యుల సంఘం జిల్లా అద్యక్షులు ఎర్రోజు రవీంద్రచారీ తెలిపారు.గురువారం మండల సంఘం ఎన్నికను జిల్లా అధ్యక్షులు రవీంద్రచారీ,జిల్లా వర్కింగ్ అధ్యక్షులు నజీర్‌హైమద్,జిల్లా సహాయ కార్యదర్శి సత్యం,జిల్లా ఉపాద్యక్షులు యాకన్న,తొర్రూరు డివిజన్ అధ్యక్షులు అంకూస్ ఆధ్వర్యలో మండల కేంద్రంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ మండల సంఘం వివరాలను వెల్లడించారు.మండల అధ్యక్షులుగా జహూర్‌పాష,ప్రధాన కార్యదర్శిగా సిఎచ్ వెంకటేశ్వర్లు,వర్కింగ్ అధ్యక్షులుగా బొల్లు మురళి, ఉపాధ్యక్షులుగా హుస్సేన్,కోశాధికారిగా నగేష్,ప్రచార కమిటీ వెంకట్రాం నర్సయ్యతోపాటు పలువురు కార్యవర్గ సభ్యులను ఎన్నిక చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, మండలంలోని వివిధ గ్రామాల అర్‌ఎంపి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## 8మంది ఎంపిలు ఉన్న తెలంగాణకు గుండుసున్నా

నర్సింహులపేట, జూలై 25, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రం నుండి 8మంది ఎంపిలు ఉన్నప్పటికి కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జేట్‌లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిందని కాంగ్రేస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బ సోమిరెడ్డి అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జేట్‌లో జెడిఏ,టిడిపి పాలిత రాష్ట్రాలకు వారి కుర్చీలను కాపాడుకోవడం నిధులు కేటాయించారు తప్ప,ప్రజల శ్రేయస్సును మరిచారని దీనికి నిదర్శనమే తెలంగాణకు గుండుసున్నా కేటాయింపులని చమత్కరించారు.

## గుడుంబా స్థావరంపై పోలీసుల దాఢి ఇద్దరిపై కేసునమోదు

*గార్ల, జులై25 ప్రభాతవార్త:*

గుడుంబా తయారు చేస్తున్న స్థావరంపై పోలీసులు దాఢి చేసి గుడుంబా కలిగి ఉన్న సంబందిత ఇద్దరిపై కేసు నమోదు చేసిన సంఘటన గురువారం మండలంలో జరిగింది. ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం గుడుంబా రహితజిల్లాగా రూపుదిద్దాలనే లక్ష్యంగా తీసుకున్న జిల్లా ఎస్పి ఆవేశాల మేరకు ప్రభుత్వ నిషేదిత గుడుంబా తయారు చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో మండల పరిధి కోట్యానాయక్ తండా గ్రామంలో దాఢిచేయగా 17లీటర్ల గుడుంబా, 400లీటర్ల బెల్లంపానకం పట్టుకొని బెల్లం పానకంను ద్వంసం చేసి



గుడుంబాను సీజ్‌చేసి సంబందిత అదేగ్రామానికి చెందిన గుగులోత్ కిషన్, ధరావత్ శంకర్,లపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలో ఎక్కడైనా గుడుంబా తయారు చేసినా, కలిగిఉన్నా చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## నల్లబెల్లి సెర్ప్ సీసీ రవి మృతి

### -రవి కుటుంబ సభ్యులను ఓదార్చిన డిఆర్డిఏ పీడీ

*నల్లబెల్లి, జులై 25, ప్రభాతవార్త*

నల్లబెల్లి మండలంలోని మేడపల్లి గ్రామానికి చెందిన వీలసాగరపు రవి అనారోగ్య కారణాలతో గురువారం మృతి చెందారు. రవి మృతి సమాచారం అందుకున్న డిఆర్డీఏ జిల్లా ప్రాజెక్టు అధికారి కౌసల్యదేవి ఏపీడీ రేణుకదేవితో కలిసి మేడపల్లికి చేరుకొని రవి ప్రార్థివ దేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని ప్రగాఢ సంతాపం తెలిపారు. అంతేకాకుండా రవి మృతి సమాచారం అందుకున్న జిల్లా వ్యాప్తంగా ఉన్న సెర్ప్ ఉద్యోగులు, ఉద్యోగ సంగాల నాయకులు, మహిళా బృందాల సభ్యులు భారీగా తరలి రావడంతో మేడపల్లి శోకసముద్రంగా మారింది. రవి అంతిమయాత్రలో జిల్లా సెర్ప్ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాకులు గుండేటి కుమారస్వామి, గోలి కొమురయ్య, గడ్డి అవోక్ సురేష్, సుధాకర్, ఏకాంబరం, శోభ, కిరణ్,



సింగార బాబు, రాజయ్య, శోభ శారద పద్మ, కరుణ, జిల్లాలోని ఏపీఎంలు సీసీలు, యర్రబెల్లి వేణు గోపాల్ రావు, పీవోఏలు, మండలంలోని వివిధ గ్రామాల గ్రామైక్య సంఘాల ప్రతినిధులు, మహిళలు భారీగా తరలివచ్చి కన్నీటి వీడ్కోలు పలికారు.

## గుడుంబా కాచినా, విక్రయించినా జైలుకే

### -మరిపెడ సిఐ హతిరాం

*మరిపెడ,జూలై25,ప్రభాతవార్త*

ప్రజలు గుడుంబా కాచినా, విక్రయించినా జైలుకు పంపుతామని మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాధావత్ హతిరాం అన్నారు. గురువారం మండలంలోని చింతలగడ్డతండా శివారు రేఖ్యతండ, దేశతండాలలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 200లీటర్ల బెల్లం పానకాన్ని ద్వంసం చేసి 15లీటర్ల నాటుసారాయిని స్వాదీనపర్చుకొని అందుకు బాధ్యులైన ఇద్దరిపై కేసులు నమోదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలతో పాటు గిరిజనులు కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. తమ పిల్లల పట్ల తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బాల్య వివాహాలను ప్రొత్సహించొద్దని, సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ ప్రాంతాలలో ఎవరైనా అక్రమ వ్యాపారాలు చేస్తే తమ దృష్టికి తీసుకరావాలన్నారు. ఈ దాడుల్లో ఎస్సై సంతోష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం కుంటలు చెరువులు నింపాలి

*బచ్చన్నపేట, జూలై 25 ప్రభాతవార్త :*

రిజర్వాయర్ ద్వారా జిల్లాలోని అన్ని గ్రామాల చెరువులు, కుంటలను నింపాలని బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు చిమ్ముల నరేందర్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలో సరైన వర్షాలు లేక భూగర్భలాలు తగ్గడంద్వారా పంటలకు నీరు అందక ఎండిపోతున్నాయని, రైతాంగం పెట్టుబడులు పెట్టి దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, పంటలకు చీడపీడలు తగిలి అనేక రూపాల్లో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నటువంటి తరుణంలో నీరుకూడా అందించకపోవడం వల్ల



దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. వేలకోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన ప్రాజెక్టుల నుంచి నీరు అందించకపోతే ఆ ప్రాజెక్టుల వల్ల ఏం లాభమని ప్రశ్నించారు. అనేక సమస్యలతో సతమతమవుతున్న రైతాంగం తీవ్రమైన ఆవేదనలో ఉన్నారని ఆందోళన వ్యక్తంచేశారు. మండలంలోని చెరువులను, కుంటలను వెంటనే నింపి రైతాంగాన్ని ఆదుకోవాలని లేనిపక్షంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున రైతులను సమీకరించి ఆందోళనలు చేస్తామని తెలిపారు.

## ప్రజాసమస్యలు పరిష్కరించేలా కృషిచేయాలి

### -మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి

*లింగాలఘణపురం, జూలై 25 ప్రభాతవార్త :*

గ్రామాల్లోని ప్రజాసమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కార్యకర్తలు పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి అన్నారు. లింగాలఘణపురం మండల గౌడ




కమిటీ హాల్‌లో పార్టీ మండల కార్యదర్శి రావుల సదానంద్ ఆధ్వర్యంలో గురువారం సీపీఐ పార్టీ నిర్మాణ విస్తృత స్థాయిన మావేశం కవిడె వెంకటేశ్ అధ్యక్షతన నిర్వమించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి హాజరై మాట్లాడుతూ కమ్యునిస్టు పార్టీని వివరించాలని కార్యకర్తలకు రాజారెడ్డి పిలుపునిచ్చారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో అన్నిగ్రామాల్లో పార్టీ వార్డుసభ్యులుగా, సర్పంచ్‌లుగా, ఎంపీటీసీలుగా ఎదగాలని, అన్ని గ్రామాల్లో ప్రజాసమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలందరికి అందేలా కృషిచేసి పనిచేయాలని కోరారు. సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి ఆదిసాయన్న, జిల్లా నాయకులు ఎం.జనార్ధన్, సిహెచ్.ఎల్లయ్య, ఎం.కుమార్, బి.అంజయ్య, జి.సిద్దులు, బి.చంద్రశేఖర్, కె.ఉప్పలయ్య, కె.అంజయ్య, జి.వెంకటేష్, జి.సిద్దులు, ఎం.శ్రీను, బి.కనకరాజు పాల్గొన్నారు.

## మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసుకుందాం

*దేవరుప్పుల, జూలై 25 ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసుకుందామని కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి అన్నారు. దేవరుప్పుల మండల కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో గురువారం పార్టీ మండల అధ్యక్షులు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి హాజరై మాట్లాడుతూ దేవరుప్పుల మండలకేంద్రాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసుకుందామని, ఇండ్లులేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, అర్హులైన వారికి పింఛన్లు, గ్రామానికి కావాల్సిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తామని గ్రామ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలకు తెలిపారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ఆటోట్రాలీబోల్తా పలువురికి స్వల్పగాయాలు

*దుగ్గొండి, జులై 25, ప్రభాతవార్త*

ప్రమాదవశాత్తు ఆటో ట్రాలీ బోల్తా పలువురికి స్వల్ప గాయాలైన సంఘటన మండలంలోని గురువారం గిర్నిబావి సమీపంలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని పీజీతండా గ్రామానికి చెందిన 20మంది కూలీలు గిర్నిబావికి కూలి పని చేసుకోవడానికి ఆటో ట్రాలీలో వెళ్తున్న క్రమంలో గిర్నిబావి దగ్గరి సమీపంలో ఎదురుగా వస్తున్న స్కూల్ వ్యాన్‌ను తప్పిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు రోడ్డు పక్కలో ఉన్న గుంతలో ఆటో ట్రాలి ఒరిగిపోయిందన్నారు. నునావత్ సారమ్మ, లావుడ్య రాజమ్మ, రజిత, నునావత్ పద్మకు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం వరంగల్ ఆసుపత్రికి తరలించారన్నారు. మరో 15మందికి స్వల్పంగా గాయాలయ్యాయన్నారు. వెంటనే చుట్టు పక్కల వారు గమనించి ఆటో ట్రాలీని పైకి లేపారన్నారు.

## అనారోగ్యానికి గురయ్యానని యువకుడు ఆత్మహత్య

*దుగ్గొండి, జులై 25, ప్రభాతవార్త*

అనారోగ్యానికి గురయ్యానని సాఫ్ట్‌వేర్ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామ శివారు చంద్రుతండాలో నెలకొంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తండాకి చెందిన మాజీ సర్పంచ్ దివంగత బోడ ఈర్య కుమారుడు బోడ ఉమేష్(27) అను యువకుడు హైదరాబాదులో సాఫ్ట్వేర్ వర్క్ ఫ్రమ్ హోంగా పనిచేస్తున్నాడన్నారు. ఇటీవల అనారోగ్యం బాగు లేదన్నారు. అనారోగ్య సమస్యలు భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడన్నారు. ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడన్నారు. మృతుడి అన్న సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అరుణ్ తెలిపారు.

## గుడుంబా స్థావరాలపై విస్తృత దాడులు

*మహబూబాబాద్,జూలై25,ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లాలో జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు గుడుంబా స్థావరాలపై విస్తృతంగా దాడులు నిర్వహి ంచారు. టౌన్ సిఐ దేవెందర్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో 20లీటర్ల గుడుంబాను సీజ్ చేసి 150లీటర్ల బెల్లంపానకాన్ని ద్వసం చేసినట్లు తెలిపారు. సారాయి కాచిన ఇద్దరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో టౌన్ ఎస్సై విజయ్‌కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రెన్నోవేషన్ కమిటీకి దరఖాస్తు చేసుకోవాలి

*బచ్చన్నపేట, జూలై 25 ప్రభాతవార్త :*

తెలంగాణరాష్ట్రంలోనే ప్రసిద్ధ ప్రముఖ శైవక్షేత్రమైన ఒక్కటైన కొడ్వటూరు గ్రామంలోని శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయం నందు రెన్నోవేషన్ కమిటీ దరఖాస్తులు కోరడమైనదని ఆలయ ఈవో చిందం వంశీ తెలిపారు. మండలంలోని కొడ్వటూరు గ్రామంలోని సిద్దేశ్వర స్వామి దేవాలయంకు సంబంధించిన రెన్నోవేషన్ కమిటీ నోటిఫికేషన్ దేవాదాయ శాఖ విడుదల చేయడం జరిగిందని, అట్టి కమిటీకి దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

## వచ్చేనెల 31లోగా సీఎంఆర్ బియ్యం తరలించాలి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

సీఎంఆర్ బియ్యం తరలింపు ప్రక్రియను వచ్చేనెల ఆగస్టు 31లోగా పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ ఆదేశించారు. గురువారం జిల్లాలోని అదనపు కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ సంబంధిత రైస్‌మిల్లర్ల అధ్యక్ష, కార్యదర్శులతో సీఎంఆర్ బియ్యం ప్రభుత్వానికి తరలించే ప్రక్రియపై అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఖరీఫ్, రబీ 2023-24 సీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ బియ్యాన్ని సకాలంలో రోజువారి లక్ష్యాల వారీగా ఎఫ్‌సీఐకు తరలించాలన్నారు. అలాగే బియ్యం అప్పగించే ప్రక్రియను వేగవంతం చేసి ఆగస్టు 31లోగా పూర్తిచేయాలని ఆదేశించారు. సమీక్ష సమావేశంలో డీసీఎస్ఓ రోజారాణి,ప్రసాద్, డీటీ పౌరసరఫరాల శాఖ ఇ.శ్రీనివాస్, జి.దేవి, జయహరి, వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి, ముత్తయ్య దిలీప్‌రెడ్డి పాల్గొన్నారు.

# శాంతి భద్రత పరిరక్షణలో ఆలసత్వనికి అవకాశం ఇవ్వొద్దు

మొదటి పేజీ తరువాయి

శాంతి భద్రతల పరిరక్షణలో అలసత్వానికి అవకాశం ఇవ్వకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో ఎస్పి నేర సమీక్షా సమావేశం నిర్వహించి, వివిధ పోలీసు స్టేషన్‌లో ఉన్న పెండింగ్ కేసుల చేధనకు మార్గనిర్దేశం చేశారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ...అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు. పోక్సో, ఎస్సి, ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషణ్ పూర్తి చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండడంతోపాటు పూర్తి కేసును పారదర్శకంగా ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. నేర చేధక కంటే, నేర నివారణ చాటా ముఖ్యమని ఎస్పి తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణంలో అలసత్వానికి తావివ్వొద్దని,పోలీస్ స్టేషన్‌లలో భాదితులు ఇచ్చే ఫిర్యాదుల ఆధారంగా ఎంక్వైరీ చేసి చట్ట పరిధిలో వెంటనే కేసులు నమోదు చేసి వేగంగా సమస్య పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రతి నేరస్థునికి శిక్ష పడేలా కేసులను పక్కా ఆధారాలతో నమోదు చేయాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రజల భాగాస్వామ్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి, డ్రగ్స్



నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల విక్రయాలతో పాటు రవాణా, అమ్మకాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఎస్పీ కిరణ్ ఖరే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, నారాయణ నాయక్, సుభాష్ బాబు, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# పరకాలలో అవినీతి అనకొండ

మొదటి పేజీ తరువాయి







ఇలా ఉన్నాయి. పరకాల పురపాలక సంఘం విలీన గ్రామం సీతారాంపురంకు చెందిన లడే సాంబలక్ష్మి తన కుమారులు లడే శ్రీనివాస్, శ్రీకాంత్‌లకు గ్రామంలో గల 9 గుంటల భూమిని గిఫ్ట్ డిడి చేసేందుకుగాను పరకాలలోని డ్యాక్యుమెంట్ రైటర్ బొట్ల నరేష్‌ను సంప్రదించారు. నరేష్ సదరు భూమి డాక్యుమెంట్ తీసుకొని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లగా సబ్ రిజిస్ట్రార్ రూ80వేలు లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ డీఎస్పి సాంబయ్య తెలిపారు. శ్రీనివాస్ శ్రీకాంత్‌లు ఏసీబీ అధికారులను సంప్ర దించగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై దాడి చేసి రైటర్ బొట్ల నరేష్ ద్వారా పరకాల సబ్ రిజిస్ట్రార్ సునీత, రూ.80వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకోవడం జరిగిందని ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపారు. నగదును స్వాధీనం చేసుకొని సబ్ రిజిస్ట్రార్ సునితతో పాటు రైటర్ బొట్ల నరేష్‌లను అదుపులోకి తీసుకొని ప్రత్యేక ఏసీబీ కోర్టులో హారు పర్చినట్లు ఏసీబీ డీఎస్పి సాంబయ్య వివరించారు.

# పలిమల మండల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి





పలిమల మండల ప్రజలకు మెరుగైన సౌకర్యలు కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం ఐ.డి.ఓ.సి కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా అధికారులతో పలిమెల మండల ప్రజలకు సౌకర్యాలు కల్పనపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ఉన్న పలిమెల మండలాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. శాఖల వారిగా కార్యచరణ ప్రణాళికలు తయారు చేయలని సూచించారు. ఇటీవల పలిమల మండలంలో పర్యటించినప్పుడు ప్రజలు సమస్యలను తన దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు. మండలంలోని దమ్మూరులోని వ్యవసాయానికి త్రీఫేస్ విద్యుత్ సరఫరా చేయాలని, మోదేడు, కమాన్‌పల్లి, బోడాయిగూడెం గ్రామాలలో గిరి వికాస్ పథకం కింద బోరు బావులు వేయించి గోదావరి నుండి వ్యవసాయ క్షేత్రాలకు పైప్‌లైన్ ద్వారా నీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. మారుమూల గ్రామాలలో వైద్య సేవలు మెరుగుపరచేందుకు పలిమెల మండల కేంద్రంలో 108 అంబులెన్స్ సేవలు అందుబాటులోకి తేవాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. దమ్మూరు గ్రామం నుండి ఆర్టీసి బస్సు సేవలు కొనసాగుతున్నాయని అన్నారు. మండలంలోని గ్రామాలకు మెరుగైన విద్యుత్ సౌకర్యం అందించాలని అవసరం అయితే సౌర విద్యుత్ సేవలు అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులకు సూచించారు. కలుషిత నీరు త్రాగి రోగాలు బారిన పడకుండా ఆర్ఓ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి శుద్ధమైన త్రాగునీరు అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను అదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య శాఖాదికారి డా. మధుసూదర్, డిఆర్డీఓ నరేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల ఆర్డిఓ మంగీలాల్ ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేవాదుల ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ రోహత్‌సింగ్‌తో కలిసి కలెక్టర్ రిజ్వాన్‌భాషా దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు, చెక్‌డ్యాంలు, జాతీయ రహదారుల నిర్మాణాల కొరకు సేకరిసునతన్న భూసేకరణ ప్రక్రియపై సంబంధిత రెవెన్యూ, నీటిపారుదల, సర్వే, రహదారుల శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు పనులపై కలెక్టర్‌సమీక్షిస్తు ప్రస్తుత పనులు ఏస్థాయిలో ఉన్నాయో పూర్తివివరాలు అందించాలని, కావాల్సి న నిధులపై ప్రతిపాదనలు అందించాలన్నారు. ఇప్పటివరకు చేపట్టిన పనులపై నివేదికలు అంద చేయాలని, అధికారులందరూ సమన్వయంతో పనులు చేపట్టాలన్నారు. గౌరవెల్లి కెనాల్ కింద 322ఎకరాల భూసకరణ ప్రక్రియను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అలాగే పెండింగ్‌లో ఉన్న మిగిలిన రహదారుల నిర్మాణ పనులు, ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియ, పేమెంట్‌లను ఆగస్టు 8లోగా పూర్తిచేయాలని సంబంధిత అధి కారులను ఆదేశించారు. అదేవిధంగా మినీ టెక్స్‌టైల్‌పార్కు, టీఎస్‌ఐసీకి సంబం ధించిన భూసేకరణను వెంటనే పూర్తి చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫైల్స్‌ను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌సుహాసిని, ఆర్డీవో కొమురయ్య, సర్వే ఏడీ కొండ ల్‌రెడ్డి,రెవెన్యూ, నీటిపారుదల, సర్వేశాఖల ఈఈలు, ఎస్ఈలు, డీఈలు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆయిల్‌ఫామ్ పంటసాగు లక్ష్యాలను చేరుకోవాలి

మొదటి పేజీ తరువాయి

జిల్లాలో ఆయిల్‌ఫామ్ పంటలను ప్రోత్స హించడంతోపాట ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆయిల్‌ఫామ్ పంట సాగుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ఆయిల్‌పామ్ పంట సాగులక్ష్యం మూడువేల ఎకరాలు కాగా, ఇప్పటివరకు 726ఎకరాల్లో ఆయిల్ పామ్‌ప ఆనంటేషన్ పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన లక్ష్యాలను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ, ఉద్యానశాఖ అదికారులు సమన్వయంతో లాభాలు వచ్చే పంటలవైపు రైతులు మొగ్గుచూపే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రైతు వేదికల్లో సమావేశాలను ఏర్పాటు చేసి ఆయిల్‌ఫామ్ పంట సాగుపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ బుధవారం ఏఈఓలు ఎరువులు, వితనతనాల దుకాణాలను సందర్శించి స్టాక్‌రిజిస్టర్ వివరాలను విత్తనాలు, ఎరువుల నిల్వలను పర్యవేక్షించాలని సూచించారు. ప్రతీ శుక్రవారం గ్రామ పంచాయతీలను, అంగన్‌వాడీలను పాఠశాలలను న్యూట్రీ గార్డెన్‌లను సందర్శించి పరిశీలించాలని, న్యూట్రీ గార్డెన్‌లలో వివిధ ఆకుకూరలు, కూరగాయలను పెంచాలని, అదేవిధంగా రైతువేదికల ప్రాంగణాల్లో ఈ గార్డెన్ల ఏర్పాటుకు తగిన చర్యలు చేపట్టాలని అందుకు సంబంధించిన యాక్షన్‌ప్లాన్‌ను రూపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అతనయంత ప్రాధాన్యతగా చేపట్టిన రైతు రుణ మాఫీ ప్లాగ్‌సిప్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, అర్హులైన రైతులను రైతు బీమాలో నమోదు చేయాలని, పంట నమోదు వివరాలను యాప్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు. సమీక్ష సమావేశంలో ఉద్యానవనశాఖ అధికారిణి కెఆర్.లత, డీఏవో వినోద్‌కుమార్, అన్నిమండలాల ఏవోలు, ఏఈఓలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మైక్రో ఇరిగేషన్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

**విద్యార్థి నాయకులు హకీమ్ నవీద్ ఆరోపణ**

పోచమ్మ మైదాన్/ కార్పొరేషన్, జులై 25, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 21,292 కోట్లు (7.31 శాతం) మాత్రమే నిధులు కేటాయించడం కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో విద్యారంగానికి తీరని అన్యాయం చేసిందని విద్యార్థి నాయకులు హకీం నవీద్ గురువారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించాలని అనేక సందర్భాల్లో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినప్పటికీ పట్టించుకోకుండా గత ప్రభుత్వాల మాదిరిగానే విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించి తీవ్ర నిర్లక్ష్యం చేసిందని హకీం ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన పేరుకు పోయిన 7000 కోట్ల ఫీజు రీయంబర్సుమెంట్ ఈ ప్రభుత్వ హాయంలో బాకీలు తీరుతాయని ఎన్నో ఆశలు పెట్టుకున్న సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కేటాయింపులో ఫీజు రీయంబర్సుమెంట్ ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్‌ను సవరించి 30 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయంబర్సుమెంట్ కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.



## ఎన్నికల హామీల అమలుకు తగ్గట్టుగా బడ్జెట్ లేదు

**సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి**

*హన్మకొండ ఎడ్యుకేషన్, జులై 25, (ప్రభాతవార్త) :*



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన గ్యారంటీలు వాగ్దానాలు అమలుకు తగ్గట్టుగా బడ్జెట్ కేటాయింపులు లేవని సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్టు పరిశీలిస్తే సంవత్సరంలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని, పెన్షన్, నాలుగు వేలకు పెంచుతామని, మహిళలకు 2500 రూపాయల చొప్పున ఇస్తామని కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తామని చెప్పిన హామీలు బడ్జెట్లో కనీస ప్రస్తావన కూడా లేదని ఆయన అన్నారు. వ్యవసాయ రంగానికి ఎస్సీ ఎస్టీలకు బడ్జెట్ పెంచారు. కానీ ఖర్చు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. గృహ నిర్మాణానికి పెంచినవి సరిపోవు కేటాయింపులు పెంచి ఇల్లు లేని పేదలందరికి గృహ వసతి కల్పించాలని ఆయన కోరారు. ముఖ్యమైన రంగాలైన విద్య, వైద్యంకు పెద్దగా కేటాయింపులోన మార్పులేదని, యూనివర్సిటీలు ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని ఆయన అన్నారు. అలాగే హనుమకొండ జిల్లాకు అండర్ డ్రైనేజీ, రింగ్ రోడ్డు, హైదరాబాద్ వరంగల్ ఇండస్ట్రియల్ కారిడార్ లాంటివి ప్రభుత్వం విస్మరించిందని ఆయన అన్నారు. తెలంగాణలో అతిపెద్ద 2న నగరమైన వరంగల్ నగర అభివృద్ధికి నిధులు సరైన కేటాయింపులు చేయకుండా, హైదరాబాద్ అభివృద్ధికి మాత్రమే నిధులు కేటాయించారన్నారు. ఆర్థిక వనరుల సమీకరణకు కేంద్రంపై అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ప్రభుత్వం పోరాడాలని ఆయన కోరారు.

## సంక్షేమ హాస్టల్స్ సమస్యలను పరిష్కరించాలి

**కెవిపిఎస్ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద సంపత్**

*హనుమకొండ ఎడ్యుకేషన్, జులై 25, (ప్రభాతవార్త) :*



జిల్లాలోని పేద విద్యార్థులు చదువుకునే సంక్షేమ హాస్టల్లో సమస్యలు వెంటనే పరిష్కరించాలని కెవిపిఎస్ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద సంపత్ డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లోని సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్త సర్వేలో భాగంగా గురువారం కెవిపిఎస్ హనుమకొండ జిల్లా బృందం హనుమకొండ బాలసముద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలను సందర్శించి సమస్యలను అధ్యయనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ 300 మంది విద్యార్థులు ఉన్న ఆశ్రమ పాఠశాలలో పడుకోవడానికి సరిపడా హాలు లేదు, విద్యార్థులు భోజనం చేయడానికి డైనింగ్ హాల్ కూడా లేదు పాఠశాల, డార్మెటరీ, డైనింగ్ హాల్ అన్ని ఒకే భవనంలో నిర్వహించడం వల్ల విద్యార్థులువాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్త చేశారు. ఆ బిల్డింగుకు కిటికీలు లేకపోవడం వలన దోమలు రావడం వల్ల విపరీతంగా పిల్లలను కొరుతూ ఇబ్బంది పెడుతున్నాయని బాత్రూములకు డోర్లు కూడా లేవని అపరిశుభ్రంగా ఉండడంతో దుర్వాసన వస్తుందని వాటిలో బ్లీచింగ్, పినాయిల్ వంటి శానిటేషన్ వాడటం లేదని అన్నారు. విద్యార్థులు పడుకోవడానికి స్థలం సరిపోవడం లేదు. వాటర్ ట్యాంకు సరిగా శుభ్రం చేయకపోవడం వలన నీరు పచ్చగా వస్తుంది. నీళ్ల చారు, నీళ్ల మజ్జిగ, సాంబారు, కూర నీళ్ల లాగా ఉంటుంది. కూర సరిపోకపోవడం వలన దానిలో సాంబారు, చారు కలుపుతున్నారు. వారానికి ఒకసారి మాత్రమే పల్లి పట్టి ఇస్తున్నారు. నీళ్లచారు, అపరిశుభ్రత వలన పిల్లలకు ఎలర్జీ వస్తుంది, పండ్లు ఇవ్వడం లేదు. కొత్త బియ్యం వండడం వలన అన్నం ముద్దలాగా, సరిగా ఉడికి ఉడకనట్లుగా ఉంటుంది. నీళ్ల ఫిల్టర్ ఉన్న అది ఫిల్టర్ కావడం లేదు. వర్షం పడినప్పుడు నీళ్ళు నిలిచి దోమలకు ఆవాసంగా మారుతుంది. ప్రభుత్వం విద్యార్థుల మెను చార్జీలు 1500 నుండి 2500 పెంచాలని, పాకెట్ మనీ వెయ్యి రూపాయలు ఇవ్వాలని, ట్యూషన్స్ చెప్పించాలని, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా విద్యార్థులకు అన్ని రకాల మెటీరియల్స్, ట్యూటర్స్ సౌకర్యం కల్పించాలని, సంక్షేమ హాస్టల్లో అన్ని రకాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సర్వే కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, సతీష్, అనిల్, ఉపేందర్ పాల్గొన్నారు.

## బాల్యమిత్రుడి కుటుంబానికి ఆర్థికసాయం అందించిన మిత్రబృందం

*రాయపర్తి, జులై 25 (ప్రభాతవార్త) :*



రాయపర్తి మండలకేంద్రానికి చెందిన మహమ్మద్ మన్సూర్ అకస్మాత్తుగా రోడ్డు ప్రమాదంలో మరణించాడు. అతడు సెంట్రింగ్ మేస్త్రీ పనిచేసుకుంటు నలుగురికి ఉపాధి కల్పిస్తూ అలాగే తన కుటుంబాన్ని పోషించుకుంటూ రాయపర్తి మండలకేంద్రంలో మంచిపేరు సంపాదించుకుని ఇప్పుడిప్పుడే స్థిరపడుతున్న సమయంలో విధి వక్రీకరించి రోడ్డుప్రమాదంలో మరణించాడు. మన్సూర్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈసందర్భంగా అతడి బాల్యస్నేహితులు 1998-99పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన వారు వారికి తోచిన విధంగా రూ.40వేలు ఆర్థికసాయంను మిత్రుడి కుటుంబానికి అందచేశారు. ఈసందర్భంగా వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మచ్చరాజు, మహమ్మద్ ఖలీమ్, హరిశంకర్, మచ్చ శివరాజ్, కుంట ప్రభాకర్, చిన్నాల రాజు, మహమ్మద్ అప్సర్‌పాషా, సోడెపు శ్రీనివాస్, ఎం.మైబు, ఇ.రాజు, మచ్చరమేష్, మహమ్మద్ రఫీ, గూడ రాజు, నెతావత్ మైబుసింగ్, నెతావత్‌రవి, బి.బాబు, ఎం.బాబు, కిషన్, ఎండి.సర్వర్, ఎండి.మోయిన్, సోమేందర్, సాదిక్, బి.రజిత, ఎం.శ్వేత, పి.భవాని, పి.సరిత, నుస్రత్, పర్వీన్, సాధ్వీమణి తదితర మిత్రబృందం పాల్గొన్నారు.

## పంటక్షేత్రాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారులు

*రాయపర్తి, జులై 25 (ప్రభాతవార్త) :*



రాయపర్తి మండలంలోని జగన్నాథపల్లి, దుబ్బతండా గ్రామాలలోని పంటలను జిల్లా వ్యవసాయ అధికారి డి.ఉష తోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లా కన్సల్టెంట్ జాతీయ ఆహారభద్రత మిషన్ అధికారి పి.సారంగం, వ్యవసాయ విస్తరణ అధికారి శిరీష సందర్శించి తనిఖీచేశారు. అనంతరం జగన్నదపల్లి, దుబ్బతండా, మైలారం గ్రామాలలో పంట క్షేత్రాలను సందర్శించి పరిశీలించారు. అనంతరం ఈసంవత్సరం సన్నకారు, చిన్నకారు, మహిళా ఎస్సీ ఎస్టీ రైతులను ప్రాధాన్యత ఆధారంగా రతు భీమా ఎన్‌రోల్‌మెంట్ చేసుకోవాలని సూచించారు. రైతు రుణమాఫీసమస్యలు, సందేహాల పరిష్కారంకోసం వరంగల్ కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌లో ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వాతావరణ ఆధారిత సలహాలు, సూచనలు రైతులకు తెలియచేశారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో పొలం నుంచి మురుగునీటిని తీసివేయాలని తెలిపారు. వరి, పత్తి,మొక్కజొన్న, కంది పంటల సాగుకు తగిన సలహాలు, సూచనలు, పంటలకు వాడే మందు విధాన పద్ధతులను సూచించారు.

## వర్షాకాలంలో వచ్చు వ్యాధుల గురించి గ్రామపంచాయతీ ప్రత్యేక దృష్టి పెట్టాలి

*పర్వతగిరి, జులై 25, (ప్రభాతవార్త)*

మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం మండల ప్రత్యేక అధికారి సంజీవరెడ్డి అధ్యక్షతన గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు సమావేశం తీసుకొని వర్షాకాలంలో వచ్చు వ్యాధుల గురించి గ్రామపంచాయతీ ప్రత్యేక దృష్టి పెట్టాలని మంచినీటి సరఫరా విషయంలో జాగ్రత్తగా ఉండాలని పారిశుధ్యం ఎప్పటికప్పుడు సరిగగా చేసుకోవాలని గ్రామాలలో వీధి దీపాల సమస్య కలెక్టర్ దృష్టికి తీసుకుని పరిష్కరిస్తామని తెలిపారు.పంచాయతీ కార్యదర్శులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఉదయమే విధులకు హాజరై ప్రభుత్వ కార్యక్రమాలు అన్ని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో మాలోత్ శంకర్, ఎంపీ రాపాక శ్రీనివాసులు, మండల నోడల్ అధికారి లింగారెడ్డి, ఏపీవో సుశీల్ కుమార్, ఎస్‌బిఎం కో ఆర్డినేటర్ శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

## కేంద్ర రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి మొండిచెయ్యి

**-నద్దునూరి అశోక్‌స్టాలిన్**

*హన్మకొండజిల్లా బ్యూరో- (ప్రభాతవార్త):*



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన కేంద్ర రాష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించి అరకొర కేటాయింపులు కేటాయించి మొండి చేయ్యి చూపించ చాయని విద్యారంగాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పేందుకు బడ్జెట్లో నిధులు తగ్గింపని కేంద్ర బడ్జెట్ మొత్తం రూ.48,20,512 లక్షల కోట్ల మొత్తం బడ్జెట్లో విద్యారంగం వాటా రూ.1,25,638 లక్షల కోట్లు మాత్రమేనని, గత సంవత్సరం 2,67 శాతం కాగా అది ఈ బడ్జెట్లో 2.6 శాతానికి తగ్గిందని రాష్ట్ర బడ్జెట్ మొత్తం రూ.2,91,159 కోట్ల మొత్తం బడ్జెట్లో విద్యారంగం వాటా రూ.21,292 కోట్లు, 7.3 శాతం మాత్రమేనని ఎఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు నద్దునూరి అశోక్ స్టాలిన్ విమర్శించారు. గురువారం నాడు హనుమకొండ బీమారం జంక్షన్‌లో ఎఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో రహదారిపై గంటకు పైగా భారీ రాస్తారోకో చేసి అనంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నద్దునూరి అశోక్ స్టాలిన్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్‌లో కనీసం పదిశాతం, రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 30 శాతం విద్యారంగానికి కేటాయించాలని అనేక నివేదికలు చెబుతున్నా బడ్జెట్‌లో విద్యారంగం వాటా ఏ ఏటికాయేడు కుచించుకుపోతూ కేంద్ర బడ్జెట్‌లో 2.6 శాతంకు రాష్ట్ర బడ్జెట్‌లో 7.3 శాతానికి తగ్గడం కేంద్రానికి, రాష్ట్రానికి విద్యారంగానికి ఉన్న చిత్తశుద్ధి ఉన్న వివక్షతకు అద్దం పడుతుందని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ప్రధానంగా పాఠశాల విద్యకు రూ.71,508.93 కోట్లు కేటాయించగా, ఉన్నత విద్యారంగానికి రూ.53,196.28 కోట్లు కేటాయించారని అన్నారు. ఈ నిధులు విద్యా వ్యవస్థకు ఏ మాత్రం సమంజసం కాదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విద్యా వ్యవస్థలపై చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఊట్కూరి ప్రణీత్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, కుక్కల కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ, ధర్మసాగర్ మండల కార్యదర్శి సిపతి వినయ్, జిల్లా సమితి సభ్యులు కుంటి పవన్, మోరపాక రాజు, మాలోతు రాజునాయక్, దేవరాజుల శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మడేలయ ఉత్సవాలు

*భూపాలపల్లి రూరల్, జులై 25, (ప్రభాతవార్త)*

భూపాలపల్లి అర్బన్ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మడేలయ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవడం జరగింది దీనికి ముఖ్యఅతిథిగా మున్సిపాల్ చైర్పర్సన్ వెంకట్ రాణి సిద్దు గారు అదేవిధంగా మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి గారు ముఖ్య అతిథులుగా హాజరై ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రజక సంఘానికి సంబంధించిన మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో స్థానిక గణేష్ చౌక్ వద్ద ఉన్న పోచమ్మ గుడి నుండి ర్యాలీగా అంబేద్కర్ సెంటర్ మీదుగా మడేల్ అయ్యా గుడి వద్దకు బోనాలతో, డప్పు సప్పులతో చేరుకోవడం జరిగింది.. ఈ సందర్భంగా సిద్దు, హరీష్ రెడ్డి మాట్లడుతూ రజక సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించడం శుభ పరిణామం అని, రజకుల సంబంధించిన దైవం మడేలేశ్వర్ గారని, ప్రతి ఆషాడ మాసంలో రజకులంతా కలిసి పెద్ద ఎత్తున బోనాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటారని భూపాలపల్లి పట్టణంలో ఉన్న రజకులంతా ఐకమత్యంతో ప్రతి సంవత్సరం ఇలాగే జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు..ముంజంపల్లి మురళి, కరాటే శ్రీను, బద్ది సమ్మయ్య, మేకల మల్లేష్, రాయమల్లు, వారితోపాటు రజక సంఘం నాయకులు వైనాల శోభన్ బాబు, ఖ్యాతరాజు సతీష్, గోపరాజు రాజు, తెలకాన్ రమేష్, ఉప్పల వీరస్వామి, విశ్వ స్వామి, సాంబరాజు మొగిలి, వావిళ్ల రాములు, సారయ్య, చంద్రయ్య, ఒరుగంటి లక్ష్మి, కోమలతో పాటు సుమారు వందమంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మానవ మనుగడ కోసం మొక్కలను పెంచాలి

*దుగ్గొండి, జులై 25, (ప్రభాతవార్త)*

మానవ మనుగడ కోసం మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ఎంపిడివో డా.అరుంధతి అన్నారు. మండలంలోని లక్ష్మీపురం పాఠశాలలో గురువారం మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం వన నర్సరీ మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందేవిధంగా చేయాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమం వేగవంతం చేయాలన్నారు. ఈ వర్షాకాలంలో గ్రామపంచాయతీ సిబ్బంది పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కొండాయిల్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.

# ఇరిగేషన్, విద్య, వైద్య రంగాలకు తగ్గిన కేటాయింపులు

**సీతారామ ప్రాజెక్టుకు అరకొర కేటాయింపులు**

**సంక్షేమానికి కేటాయించిన నిధులు ఖర్చు చేయాలి**



**కార్పొరేషన్, జులై 25, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీలో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్‌లో నీటిపారుదల, విద్య, వైద్య రంగాలకు గత బడ్జెట్ల కంటే బాగా కేటాయింపులు తగ్గించారని సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు గురువారం అన్నారు. సీతారామ ప్రాజెక్టుకు అరకొరగా నిధులు కేటాయించారన్నారు. ఈ కేటాయింపులు చూసినట్లయితే 2030 నాటికి కూడా ఈ ప్రాజెక్టు పూర్తయ్యే అవకాశాలు లేవన్నారు. ప్రాజెక్టుకు, నిర్వహణకు కలిపి 791కోట్లు మాత్రమేనని కేటాయించారని, దీనిలో నిర్వహణకే అధిక మొత్తం ఖర్చు చేయబడతాయని, ప్రాజెక్టు నిర్మాణం నత్తనడకన సాగే అవకాశంఉందన్నారు. అలాగే విద్య, వైద్య రంగాలు సామాన్యుడికి అందకుండా పోయాయన్నారు. ఈ రంగాల్లో కార్పొరేట్ దోపిడి పెరిగిందని, అందరికీ విద్య, వైద్యాన్ని ఉచితంగా అందించే విధంగా కేటాయింపులు చేసి సామాన్యులకు అందుబాటులో తేవాల్సిన ప్రభుత్వం గతానికంటే భారీగా కేటాయింపులు తగ్గించారన్నారు. విద్య, వైద్యం అందరికి అందితేనే నిజమైన అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. సంక్షేమ రంగానికి కేటాయింపులు గతం కంటే పెరిగాయన్నారు. ఈ పద్దు కింద కేటాయించిన నిధులను పూర్తిగా ఖర్చుచేయాలన్నారు. సాధారణంగా సంక్షేమం పేరుతో ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనార్టీ రంగాలకు కేటాయిస్తునే ఆ నిధులు ఖర్చు చేయకుండా దారిమళ్లించే పద్ధతి గతం నుండి అమలు జరుగుతుందన్నారు. అలా కాకుండా పూర్తిగా ఖర్చు చేయాలి. వ్యవసాయ రంగానికి రైతు కూలీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కావాలంటే 80వేల కోట్లు రూపాయలకు పైగా అవసరమవుతాయన్నారు. కానీ 72వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. వీటిని పూర్తిగా ఖర్చుచేసినా సరిపోవన్నారు. పైగా పూర్తిగా ఖర్చు చేయాలి. ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయాలని అందుకనుగుణంగా బడ్జెట్‌లో సవరణలు చేసి నిధులు కేటాయించాలన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి అయితే ఉమ్మడి ఖమ్మం జిల్లా మహబూబాబాద్ జిల్లాలో 9లక్షల ఎకరాలకు పైగా సాగయ్యే అవకాశం ఉందని, అలాంటి ప్రాజెక్టు 2007 నుండి నత్తనడకన సాగుతుందన్నారు. తెలంగాణ వచ్చిన సాకారం కాలేదని. మంత్రులు చెప్పేమాటలకు బడ్జెట్ కేటాయింపులకు ఏ మాత్రం పొంతన లేదన్నారు. కనుక దీనిని సవరించి సీతారామ ప్రాజెక్టుకు ఈ బడ్జెట్‌లో కనీసం 3వేల కోట్లు కేటాయించాలని కోరారు.



## కలెక్టరేట్లో పల్లె చిత్రాలు

**ఖమ్మం, జులై 25, ప్రభాతవార్త:** ఖమ్మం కలెక్టరేట్‌లో కొత్త కళ సంతరించుకునే విధంగా ఆవరణలోని గోడలపై పల్లె వాతావరణం ప్రతిబింబించేలా చిత్రాలు వేయించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ నిర్ణయింతో కళాకారులు పనిలో నిమగ్నమైనారు. కళాకారులు వేస్తున్న చిత్రాలను గురువారం కలెక్టర్ పరిశీలించి, పలు సూచనలు చేశారు.

## న్యూహరిత ఎంటర్‌ప్రైజెస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతి ప్రదానం

**కార్పొరేషన్, జులై 25, ప్రభాతవార్త:**



న్యూహరిత ఎంటర్‌ప్రైజెస్ ఆధ్వర్యంలో గురువారం మెకానిక్ మీటింగ్ జరిగింది. మెకానిక్ పిల్లలకు టెన్త్ క్లాస్‌లో 90పై జిపిఏ వచ్చిన పిల్లలకు నగదు బహుమతి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఆర్ఐ మోటర్స్‌లో జోనల్ మేనేజర్ మధు, మేనేజర్ కార్తిక్ శ్రీనివాస్, మేనేజింగ్ డైరెక్టర్ సి.సంతోష్‌రెడ్డి, మేనేజర్ సిహెచ్ రమేష్ పాల్గొనటం జరిగింది.



## సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

**- మేయర్ నీరజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య**

**కార్పొరేషన్, జులై 25, ప్రభాతవార్త:** నగరంలో 49వ డివిజన్, వెంకటేశ్వరనగర్, 9వ డివిజన్ రోటరినగర్ ప్రాంతాల్లో విషజ్వరాల బారిన పడిన బాధితుల ఇండ్లకు వెళ్లి ఇంటి చుట్టుపక్కల ప్రదేశాలను ఖమ్మంనగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్యలు గురువారం పరిశీలించడం జరిగింది. సీజనల్ వ్యాదుల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని మేయర్ అన్నారు. సాయంత్రం వేళల్లో ఫాగింగ్ తప్పనిసరిగా చేయాలని, నీటి నిల్వలు ఉన్న చోట ఆయిల్‌బాల్స్‌ను వేయాలని సూచించారు. అనంతరం ఒకటోవ డివిజన్‌లో పారిశుద్ధ్య పనులపై జరిగిన గ్యాంగ్ వర్క్ పనులను పరిశీలించారు. ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇప్పించాలని, నీరు నిల్వకుండా కచ్చా కాలువలు కొట్టాలని సూచించారు. సహాయ కమీషనర్ సంపత్‌కుమార్, ఎస్సై షేక్‌బాబు, మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించండి -సీపీఐ

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలోని శివారు కాలనీలో కనీస మౌళిక సదుపాయాలు లేక ప్రజలు దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నారని సీపీఐ పట్టణ నాయకులు సాధనపల్లి సతీష్ అన్నారు. గురువారం సీపీఐ ప్రతినిధి బృందంతో కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ .. కాలనీలలో డ్రైనేజీలు, విద్యుత్ స్థంబాలు లేవని, అపరిశుభ్రత వాతావరణం తాదవిస్తోందని ఏకరు పెట్టారు. సమస్యల పరిష్కారం కొరకు కాలనీ వాసుల సంతకాలు సేకరించి, వినతిపత్రం తయారు చేసి సంబంధిత అధికారులకు విన్నవిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చిట్టిపోతుల కృష్ణయ్య, పితాని మనసే, కంభంమెట్టు శ్రీనివాస్, కవితకు సతీష్, కొక్కిరేణి అశోక్‌కుమార్, రవి, శంకర్, భాస్కరరావు, విజయ, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిజేపి శ్రేణులు



**జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న బడ్జెట్లో సాధించింది సున్నా**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ ఆరోపణ**

**ఖమ్మం, జులై25, ప్రభాతవార్త:** ఖమ్మం జిల్లాకు ముగ్గురు రాష్ట్ర మంత్రులు ఉండి కూడా బడ్జెట్లో నిధులు సాధించలేకపోయారని బిజెపి ఖమ్మంజిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ ఆధ్వర్యంలో ఖమ్మంనగరంలోని జెడ్పి సర్కిల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిజెపి శ్రేణులు. ఈ సందర్భంగా భారతీయ జనతాపార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఖమ్మం జిల్లా నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించి ప్రజలు పట్టం కడితే, ముగ్గురు మంత్రులుగా ఖమ్మం జిల్లా నుండి అవకాశం ఉన్నప్పటికి బడ్జెట్లో ఖమ్మం జిల్లాకు నిధులు కేటాయించకపోవడం దారుణమని వెంటనే ముగ్గురు మంత్రులు రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మంలో ప్రభుత్వ హాస్పిటల్ నుండి ప్రతిరోజు 500 నుండి 1000 మంది వరకు అవుట్ పేషెంట్లు వస్తున్నప్పటికి వారికి సరైన వస్తువులు లేక పాత భవనాలలోనే డాక్టర్లు వైద్య సేవలు అందిస్తూ అనేక ఇబ్బందులకు గురవుతూ ఒక వైపు డాక్టర్లు మరొకవైపు రోగులు ఇబ్బంది పడుతున్నటువంటి పరిస్థితి ఉందని అదే విధంగా మెడికల్ కాలేజ్ సాంక్షన్ అయినప్పటికి దాని భవన నిర్మాణ కోసం నిధులు కేటాయించకపోవడం దారుణమైన విషయమని, అదే విధంగా ఖమ్మం జిల్లాలో ఖమ్మం నుండి సత్తుపల్లి వరకు రహదారులన్నీ అద్వాన్నంగా తయారు రయ్యాయని అదే విధంగా ఖమ్మం నుండి ఎర్రుపాలెం వరకు రహదారులన్నీ అద్వానంగా తయారయ్యాయని ఈ బడ్జెట్‌లో ఖమ్మం జిల్లాలో రహదారులకు నిధులు కేటాయిం చకపోవడం పూర్తిగా రేవంత్‌రెడ్డి యొక్క ప్రభుత్వ వైఫల్యం అని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్‌రాథోడ్, జిల్లా నాయకులు రుద్ర ప్రదీప్, ఉపాధ్యక్షులు మందా సరస్వతి, బోయినపల్లి చంద్ర శేఖర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, ఖమ్మం జిల్లా ప్రతినిధులు, మారుతి వీరభద్ర ప్రసాద్, వెంకట్ నారాయణ యాదవ్, ఖమ్మం ఒకటో పట్టణ అద్యక్షులు పిల్లల మర్రి వెంకట్, టూటౌన్ ప్రెసిడెంట్ తాజ్ నూతభద్రం, త్రిటౌన్ ప్రెసిడెంట్ కొనతం లక్ష్మీనారాయణగుప్తా, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు వెంకటేశ్వర్లు, వన్‌టౌన్ ప్రధాన కార్యదర్శి డి.కొండశ్యామ్, నాయకులు బోయినపల్లి సురేష్, వల్లాల రమేష్, నాగమణి, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

## అభ్యసన సామర్థ్యాల పెంపు లక్ష్యంగా ఉపాధ్యాయ శిక్షణలు

**-నేషనల్ అచీవ్మెంట్ సర్వే-2024పై ప్రత్యేక దృష్టి**

**-గుణాత్మక విద్యలో జిల్లాను ముందు ఉంచడమే లక్ష్యం**

**-హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ మహ్మద్ అబ్దుల్‌హై**

**ప్రభాతవార్త- బాలసముద్రం:**



ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లస్కర్ బజార్, హనుమకొండ నందు రిసోర్స్ టీచర్ల ప్రణాళిక సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ మహ్మద్ అబ్దుల్‌హై పాల్గొని రిసోర్స్ టీచర్లను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలో ఒకటి నుండి 10వ తరగతి విద్యార్థుల వరకు అభ్యాసన సామర్థ్యాలు పెంపే లక్ష్యంగా ఉపాధ్యాయులు లక్ష్యాత్మకంగా పనిచేయాలని దాని కోసం ఈ నెలలో జిల్లా స్థాయి రిసోర్స్ ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 27, 30వ తేదిలలో జిల్లా స్థాయి శిక్షణలు ఉంటాయని, 31 నుండి ఆగస్టు రెండవ తేది వరకు కాంప్లెక్స్ స్థాయిలో శిక్షణలు ఉంటాయని ఆయన తెలిపారు. 2024 సంవత్సరంలో జాతీయ స్థాయి సామర్థ్య సాధన పరీక్ష ఉంటుందని, దాని కోసం జిల్లాలోని ఉపాధ్యాయులు విద్యార్థులు గుణాత్మకత పెంపే లక్ష్యంగా ప్రతి నుండే పని చేయాలని తెలిపారు. జిల్లా స్థాయి శిక్షణల అనంతరం పాఠశాల సముదాయ (స్కూల్ కాంప్లెక్స్) సమావేశాలలో శిక్షణలు ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణల తర్వాత ఉపాధ్యాయుల పని విధానము విద్యార్థుల గుణాత్మకత పెంచే విధంగా ఉండాలని, దాని కోసము మానిటరింగ్ కార్యక్రమం కొనసాగుతుందని 2024-25 విద్యా సంవత్సరంలో విద్యార్థుల ప్రమాణాలు పెంచడానికి హనుమకొండ జిల్లా విద్యాశాఖ కృషి చేస్తుందని ఉపాధ్యాయులకు అవసరమైన సహాయం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుణాత్మక విద్యా సమన్వయకులు ఏ.శ్రీనివాస్, జిల్లా సైన్స్ ఆఫీసర్ శ్రీనివాసస్వామి, స్టేట్ రిసోర్స్ టీచర్లు పాల్గొన్నారు.